www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 28 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ వైశాఖ శుద్ధ ఏకాదశి

01-07 మే 2023

వెల : ₹15/-



## జనాభా పెరుగుదల

# వరమా? శాపమా?

ఈ లెక్కలు, సర్వేల మాట వినగానే సందేహాలు వెల్లువెత్తుతాయి.
అవి వెల్లడించని కొన్ని కీలక అంశాలు కూడా వెనుక ఉంటాయి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# మొదలైన చార్‌ధామ్ యాత్రలు


ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్ర సంరంభం మొదలయింది. ఏప్రిల్ 22, 25 తేదీలలో ప్రారంభమైన ఈ యాత్ర ఆరుమాసాలు సాగుతుంది. బదరీనాథ్, కేదార్‌నాథ్, యమునోత్రి, గంగోత్రి పర్యటనే చార్‌ధామ్ యాత్ర. ఈ సంవత్సరం అక్షయ తృతీయకు ఈ యాత్ర ఆరంభం కావడం విశేషం. యమునోత్రి, గంగోత్రి యాత్రలు కూడా ఏప్రిల్ 22వ తేదీనే ఆరంభమయ్యాయి. కేదార్‌నాథ్ ఆలయం మాత్రం ఏప్రిల్ 25న, బదరీనాథ్ 27న  తెరుచుకున్నాయి. హిమాలయాలలోని ఈ నాలుగు పుణ్యక్షేత్రాలు హిందువులకు ఎంతో పవిత్రమైనవి. వీటిని దర్శిస్తే మోక్షం లభిస్తుందని, అంటే మరుజన్మ ఉండదని నమ్ముతారు.



కేదార్‌నాథ్



బదరీనాథ్





యమునోత్రి




గంగోత్రి


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు














వెల : ₹.200/- | వెల : ₹.200/- | వెల : ₹.390/- | వెల : ₹.300/- | వెల : ₹.200/-

















వెల : ₹.200/- | వెల : ₹.200/- | వెల : ₹.200/- | వెల : ₹.250/- | వెల : ₹.250/-












వెల : ₹.599/- | వెల : ₹.695/- | వెల :₹.799/- | వెల : ₹.799/- | వెల : ₹.549/-


**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ – 2, దూరవాణి : 63035 41244



ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక
మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి.. జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా చేరుదాం! చేర్పిద్దాం!!

## పాఠకుల విన్నపం మేరకు

జాగృతి చందా పెంపు ముందు ప్రకటించినట్లు 2023 ఏప్రిల్ 1 నుండి కాకుండా 2023 జూన్ 1 నుండి అమలులోకి వస్తుంది. కనుక ఏప్రిల్, మే మాసాలలో జాగృతి చందా కట్టేవారికి పాత రేట్లే (1 సం. రూ. 650/-, 5 సం.ల రూ. 3000/-) వర్తిస్తాయి.

ఇట్లు:
కుర్రా దుర్గారెడ్డి,
అసోసియేట్ ఎడిటర్

### జూన్ 1 నుండి..

ఒక సంవత్సర చందా
**రూ.850/-**

విడి ప్రతి
**రూ.20/-**

ఐదు సంవత్సరాల చందా
**రూ.4000/-**

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyd- 27. Ph : 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్ : సిహెచ్. కుమార్

కరుడగట్టిన నేరగాళ్ల కోసం కన్నీరు కార్చడం, రక్తపిపాసుల హక్కుల రక్షణకు, భద్రతకు అంతర్జాతీయ వేదికల మీద గొంతు చించుకోవడం, నేరగాడు మైనారిటీ అయితే మతం కార్డు సంధించడం ఇవాళ సర్వ సాధారణమైంది. అతిక్ అహ్మద్, అష్రాఫ్ అనే ఇద్దరు నేరగాళ్ల హత్య విషయంలో ఇదే జరుగుతోంది. రెండు దశాబ్దాలుగా యథేచ్ఛగా నేరాలు చేస్తున్న ఆ ఇద్దరిని ఏప్రిల్ 15 రాత్రి పోటీ మాఫియా ముఠా సభ్యులు ప్రయాగ్‌రాజ్‌లో కాల్చి చంపారు. ఈ పరిణామానికి చాలా భారత రాజకీయ పార్టీలు తమదైన శైలిలో భాష్యాలు వెలగబెడుతూ, కన్నీరుమున్నీరయ్యాయి. అంతేనా! గల్ఫ్ దేశం బహ్రెయిన్ కూడా అన్ని దౌత్య విలువలను మంట కలిపేసి అతిక్ హత్యకు గుండెలు బాదుకోవడమే జుగుప్సాకరంగా ఉంది. ఒక మాఫియా నాయకుడిని తమ మతస్థుడిగా నిస్సిగ్గుగా ప్రకటించి తమ మత పవిత్రతను ఈద్ ఉపవాసాల వేళ ఆ ముస్లిం దేశమే దారుణంగా దిగజార్చింది. ఆ దేశ పార్లమెంట్ ఒక మాఫియా డాన్ హత్యను ముస్లింల మీద జరుగుతున్న రక్తపాతంగా చిత్రించి మొత్తం మతస్థులను అవమానించింది. అంతర్జాతీయ మీడియా కూడా ఇదే బాటలో ప్రయాణించి, అది అన్ని విలువలను వదిలేసిన సంగతి మరొకసారి ప్రపంచానికి చాటి చెప్పింది. ఒక విధంగా ప్రపంచ ఆలోచనా ధోరణినే, విజ్ఞతనే శంకించక తప్పని పరిణామాలలో ఇదొకటి.

అతిక్ అహ్మద్‌ను చంపడమంటే ముస్లింల మీద పెరిగిన హిందూ ఉగ్రవాదానికి కొండ గుర్తుగా బహ్రెయిన్ పార్లమెంట్ వ్యాఖ్యానించడం అత్యంత హేయం. భారత ముస్లింలకు బహ్రెయిన్ పార్లమెంట్ అతిక్‌ను ప్రతినిధిగా నిలబెట్టే ప్రయత్నం చేయడం ఎంత విపరీతం? కాకపోతే ఇకపై ముస్లింల మీద ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలంటూ, ముస్లిం సమాజం మీద జరిగే రక్తపాతాన్ని ఆపాలంటూ భారత్‌కు సుద్దులు నేర్పే సాహసం ఎందుకు చేస్తుంది? ఒక ఎంపీ అయితే, భారత్‌లో ముస్లింలకు రక్షణ కల్పించాలని అరబ్ దేశాలన్నీ కోరస్‌గా కోరాలని సలహా పడేశాడు. అతిక్

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ వైశాఖ శుద్ధ ఏకాదశి**

**లోపలి పేజీలలో...**



ముఖపత్ర కథనం
**జనాభా పెరుగుదల**
**వరమా? శాపమా?**
6లో



వేదిక
**అప్పన్న చందనోత్సవంలో నిర్లక్ష్య 'గంధం'**
16లో



ధారావాహిక నవల
**వరాహమిహిర**
- పాలంకి సత్య
20లో

# జాగృతి

## సంపాదకీయం

# హంతకుడికి మతమా?

హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని అల్ కాయిదా ఇండియన్ సబ్‌కాంటినెంట్ రంకెలు వేసింది. ఆతిక్, అష్రాఫ్ మృతవీరులు అంటూ ఈద్ నాడే ప్రకటించి తమ మత విలువల మీద మాయని మచ్చను మిగిల్చింది. అంతమంది పోలీసులు పహారా కాస్తుండగా జర్నలిస్టుల పేరుతో వచ్చిన ముగ్గురు ఆతిక్‌ను ఎలా హత్య చేయగలిగారని బీబీసీ అనే అబద్ధాల పుట్ట ప్రశ్నించింది. ఆతిక్‌ను టీవీ కెమేరాల ముందే హత్య చేశారంటే భారత్‌లో కోర్టులతో పనిలేకుండా మరణశిక్షలు అమలు జరుగుతున్నవని చెప్పడానికి నిదర్శనమని వాషింగ్టన్ పోస్ట్ వ్యాఖ్యానించింది. ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ అయితే ఉత్తర ప్రదేశ్ నాథూరామ్ గాడ్సే బాటలో నడుస్తున్నదని తేల్చిపారేశాడు.

ఇంతకీ వీళ్లందరికీ ఆతిక్ అనేవాడు వంద కేసులలో నిందితుడనీ, అతని కుటుంబం మొత్తం రెండు దశాబ్దాలుగా కనీవినీ ఎరుగనంత నేర సామ్రాజ్యాన్ని నిర్మించిందనీ, ఇతడి బారిన పడినవారిలో హిందువులు, ముస్లింలు కూడా ఉన్నారనీ తెలుసా? జీవిత ఖైదు అనుభవిస్తున్న ఆతిక్ ఉత్తరప్రదేశ్ జైల్లలో ఉన్నా వ్యాపారస్థులను వదిలిపెట్టడం లేదు కాబట్టి, గుజరాత్ జైలుకు పంపించమని సాక్షాత్తు సుప్రీంకోర్ట్ ఆదేశించిన సంగతైన తెలుసుకున్నారా వీళ్లు? తన సోదరుడు అష్రాఫ్‌ను ఎన్నికలలో ఓడించిన బీఎస్‌పీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య, ఈ హత్యకు ప్రత్యక్ష సాక్షి ఉమేశ్ పాల్ హత్య కూడా ఆతిక్ కనుసన్నలలో జరిగినవేనని తెలుసా? ఉమేశ్ పాల్ హత్యలో కీలకంగా ఉన్న ఆతిక్ కొడుకు అసద్‌ను ఈ ఇద్దరి హత్యకు రెండు రోజుల ముందు పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అతడి మీద ఉన్న నేరారోపణలు కూడా తక్కువేమీ కాదు. అయితే 19 ఏళ్ల యువకుడి వల్ల దేశ సార్వభౌమాధికారానికి వచ్చే ప్రమాదం ఏమిటో అంటూ సుప్రీంకోర్టు న్యాయవాది, ప్రస్తుతం సమాజ్‌వాదీ పార్టీ వేసిన రాజ్యసభ ఎంపీ భిక్షతో వెలుగుతున్న ఒక నాయకుడు వ్యాఖ్యానించాడు. అదే పార్టీ ఎంపీ షఫీక్ ఉర్ రహ్మాన్ బుర్క్ అనేవాడు ఆ ఇద్దరు అపూర్వ సహోదరులకు చట్టబద్ధమైన న్యాయం అందలేదని ప్రకటించాడు. ఇక ఆ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్, ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ వీళ్లంతా కూడా దేశంలో రాజ్యాంగబద్ధ పాలన మృగ్యమైపోయిందంటూ బరువైన మాటలు మళ్లీ ప్రయోగించారు.

ఇంతకీ ఎందుకీ ఆక్రోశం? అని అడిగితే, ఇలా నడిరోడ్డు మీద హత్యలు జరిగితే ప్రజాస్వామ్యం బలహీనమైపోవడం లేదా? అని వీరంతా ఆవేశపడిపోతున్నారు. శాసనసభకు ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిని హత్య చేస్తే అది ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడం కాదా!? ఆతిక్ అహ్మద్ చేసింది అదికాదా? ఆతిక్, అష్రాఫ్, అసద్ చనిపోయిన తరువాత వాళ్ల ఫోన్లలోనే దొరికిన వీడియోలు చూస్తే అసలు ప్రజాస్వామ్యం అన్న మాటను ఆ కుటుంబం ఎప్పుడైనా విన్నదా? అన్న అనుమానం కలుగుతుంది. వ్యక్తులను వంటి మీద గుడ్డలు లేకుండా చేసి చావగొడుతున్న దృశ్యాలు, సొంత సైన్యంతో కబ్జాల కోసం ఉరుకుతున్న దృశ్యాలతో ఉన్న వీడియోలు ఒక్కొక్కటే బయటపడుతున్నాయి. ఇదంతా ప్రజాస్వామ్యమేనా? ఒక ఎమ్మెల్యే హత్య కేసులో కీలక సాక్షి (ఉమేశ్‌పాల్)ని సమాజ్‌వాదీ పార్టీ పెంచి పోషించిన వ్యక్తి (ఆతిక్) పట్టపగలే చంపించాడు. ఎంత చిత్రమంటే, ఆ పార్టీ నాయకుడు అఖిలేశ్ ఈ ఉదంతాన్ని శాసనసభలో ప్రస్తావించి రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా అంటూ గొంతు చించుకున్నారు. ఇలాంటి ధోరణి ప్రజాస్వామ్యాన్ని ఎంత పరిహాసం చేయడమో వీరెవరికీ అర్థం కావడం లేదా? పోలీసులకీ, ప్రభుత్వాలకీ, కోర్టులకీ సుద్దుల మీద సుద్దులు చెప్పేవారు, ప్రశ్నించేవారు నేర మనస్తత్వం గురించి ఒక్కసారైనా నిలదీయరేమి? ★

01 మే 2023, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**వృద్ధుడి చరమాంకం**

– వారణాసి భానుమూర్తిరావు





| | | |
|---|---|---|
| గ్రూమింగ్ గ్యాంగ్స్ (అంతర్జాతీయం) | – | 23 |
| సంచలనాల లలన నైనా జైస్వాల్ (మహిళ) | – | 28 |
| అడివి నడిమి స్వామి గుడి – పాలపర్తి జ్యోతిష్మతి (కథ) | – | 30 |
| ఆయనొక నిండుకుండ (నివాళి) | – | 33 |
| అల్లూరి ఆశయాన్ని ఆవిష్కరించిన ముఖాముఖీ (ప్రత్యేక వ్యాసం) | – | 36 |
| బడాబాబుల ‘ఘరానా’ వ్యాపారం ఐపీఎల్! (క్రీడ) | – | 43 |
| పాఠ్యాంశాల మార్పు పాప కార్యమా? (విద్య) | – | 44 |
| భయపెట్టడమే ధ్యేయంగా ‘విరూపాక్ష’ (సినిమా) | – | 50 |



**ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం భారత్. ఈ లెక్కలు, సర్వేల మాట వినగానే సందేహాలు వెల్లువెత్తుతాయి. ఈ లెక్కలూ, సర్వేలూ చెప్పని కొన్ని అంశాలు ఉంటాయి. అవి జనాభా పెరుగుదలలోని అసమతౌల్య ధోరణులు. దానితో వచ్చే ప్రమాదాలు. మతం పేరుతో దేశాలు ఏర్పడిన చరిత్ర ప్రపంచంలో ఉంది. జనాభా పెరుగుదల వరమా? శాపమా? జనాభాతో మనం అతి పెద్ద మార్కెట్‌గా అవతరించామా? కొత్త సమస్యలు ఏమిటి? ఆహార భద్రత ఎలా? వంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికే క్రమంలో అసమతౌల్యంతో వచ్చే ప్రమాదాల గురించి కూడా చర్చించాలి. కచ్చితంగా జనాభా మీద స్పష్టమైన విధానం రావాలి. అది అందరూ ఆమోదించేదై ఉండాలి.**

# జనాభా పెరు
# వరమా

యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ తాజా సమాచారం ప్రకారం జనాభా పరంగా మనదేశం మొట్టమొదటిసారి చైనాను వెనక్కి నెట్టేసింది. దీని ప్రకారం ప్రస్తుత మనదేశ జనాభా 142.86కోట్లు. చైనా జనాభా ప్రస్తుతం 142.57 కోట్లు! ఇప్పుడు ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం ఏదని ప్రశ్నిస్తే... ఇప్పటి వరకు చెబుతూ వచ్చిన చైనాకు బదులు ఇక ఇండియా అని చెప్పాలి. 1950లో మొట్టమొదటిసారి ఐక్యరాజ్య సమితి (యు.ఎన్.) ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాను తయారుచేసింది. అప్పటి నుంచి యు.ఎన్. ఎప్పుడు ఈ జాబితా విడుదల చేసినా, ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలలో ప్రథమ స్థానం చైనాదే. ఇప్పుడు మనదేశం చైనాను తోసిరాజని ముందుకు దూసుకెళ్లింది. భారత్‌లో జననాల రేటు ఇటీవలి సంవత్సరాల్లో బాగా తగ్గినప్పటికీ, 'పనిచేసే వయసున్న వారు' మొత్తం జనాభాలో 75% ఉండటం సానుకూలాంశం. భారత్‌లోని ఈ శ్రామిక సంభావ్య శక్తి ద్వారా రానున్న కాలంలో, ఇప్పటికే చైనా పడుతున్న ఇబ్బందులను తనకు అనుకూలంగా మార్చుకునే అవకాశాలే ఎక్కువ. అయితే ఇక్కడ శ్రామిక జనాభా అధికంగా ఉండటం అనేది రెండువైపులా పదునున్న కత్తిలాంటిది. పెరుగుతున్న వీరి జనాభాకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే అది ప్రతికూలాంశంగా మారడం తథ్యం.

### ఫలితమిచ్చిన కుటుంబ నియంత్రణ

1901లో భారత జనాభా 23 కోట్లు. 1951 వరకు ఈ జనాభా పెరుగుదల చాలా నిదానంగా సాగింది. తర్వాతి ఐదు దశాబ్దాల కాలంలో మూడు రెట్లు పెరిగి 2001 నాటికి మనదేశ జనాభా 102 కోట్లకు ప్రస్తుతం 1.4 బిలియన్లకు చేరుకుంది. యు.ఎన్. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ అఫైర్స్ అంచనా ప్రకారం 2030 నాటికి 1.5 బిలియన్, 2050 నాటికి 1.64 బిలియన్లకు మనదేశ జనాభా చేరుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో భారత జనాభా దాదాపు 350 మిలియన్లు. పెరుగుతున్న జనాభాను అరికట్టేందుకు ప్రభుత్వం 1952లో మొట్టమొదటిసారి కుటుంబ నియంత్రణను ప్రవేశపెట్టింది. అప్పట్లో సగటున ఒక స్త్రీ ఆరుగురు సంతానాన్ని కలిగి ఉండేది. అప్పటి నుంచి వరుసగా వచ్చిన ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఇప్పటికి "ఇద్దరి"కి పరిమితం చేయగలిగింది. దేశంలో కుటుంబనియంత్రణ అమలుకు ప్రపంచ బ్యాంకు అప్పట్లో 66 మిలియన్ డాలర్లు రుణ సహాయం చేసింది. 1950 నుంచి 1990 వరకు దేశ ఆర్థిక ప్రగతి సగటున 4%గా కొనసాగింది. 1990ల్లో పి.వి. నరసింహారావు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సరళీకృత ఆర్థిక విధానాల పుణ్యమాని దేశ ప్రగతి 5.5% తర్వాత 2000 సంవత్సరం నుంచి సగటున దేశ వృద్ధిరేటు 7.7శాతం నమోదు చేస్తూ వచ్చింది. అప్పటినుంచి జనాభాపై విధానకర్తల అభిప్రాయంలో మార్పు రావడం మొదలైంది. 15-64 సంవత్సరాల మధ్య వయస్కులను 'పనిచేసే' వారిగా పరిగణిస్తూ,



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్



# ...ంగుదల
# ...ం? శాపమా?

వీరిని ఆర్థికాభివృద్ధికి చోదకశక్తులుగా పేర్కొంటూ వచ్చారు. దీన్నే 'డెమోగ్రాఫిక్ డివిడెండ్'గా వ్యవహరిస్తున్నారు. ఇటీవలి చరిత్రను పరిశీలిస్తే ప్రపంచంలోని వివిధ దేశాలు అభివృద్ధి చెందింది కేవలం ఈ 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' వల్లనేనన్న సత్యం వెల్లడవుతుంది. 1990 నుంచి భారత్ కూడా దీనివల్ల సానుకూల ఫలితాలు పొందింది.

### భయపెడుతున్న నిరుద్యోగం

అధికారిక గణాంకాల ప్రకారం 2011-12 ఆర్థిక సంవత్సరంలో 2.7శాతంగా ఉన్న నిరుద్యోగం, 2017-18 నాటికి 6.1శాతానికి చేరుకోవడం ఆందోళన కలిగించినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన వార్షిక సమాచారం ప్రకారం 2021-22లో ఇది 4.1శాతానికి తగ్గడం కొద్దిగా ఉపశమనం కలిగించినా, సెంటర్ ఫర్ మానిటర్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) ప్రకారం గత మార్చిలో దేశంలో నిరుద్యోగరేటు 7.8శాతంగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. అధికారిక అంచనాల ప్రకారం ఏటా దేశంలో ఐదు మిలియన్ల మంది శ్రామిక మార్కెట్‌లోకి కొత్తగా చేరుతున్నారు. ప్రస్తుతం భారత్‌లో 18-35 మధ్య వయస్కులు 600 మిలియన్ల మంది ఉన్నారు. మొత్తం జనాభాలో వీరు 65%. వీరిలో వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచడంలోనే ఆర్థిక ప్రగతితో పాటు నిరుద్యోగ సమస్యకు పరిష్కారం ముడిపడివుంది.

### స్థిరీకరణ దశకు జనాభా

జనాభా శాస్త్రవేత్తల ప్రకారం సగటున స్త్రీల 'మొత్తం గర్భధారణ రేటు' (టోటల్ ఫెర్టిలిటీ రేట్-టీఎఫ్ఆర్) 2.1గా నమోదైనప్పుడు ఒక దేశ జనాభా స్థిరంగా ఉంటుంది. అంటే ఇందులో ఇద్దరు పిల్లలు తల్లిదండ్రుల సంఖ్యను స్థిరంగా ఉంచడాన్ని, 0.1 పిల్లల్లో సంభావ్య మరణాలను సూచిస్తుంది. దీన్నే యు.ఎన్. పాపులేషన్ డివిజన్ 'రీప్లేస్‌మెంట్- లెవెల్ ఫెర్టిలిటీ' అని వ్యవహరిస్తుంది. ఇంతకూ చెప్పొచ్చేదేమంటే భారత్ ఈ టీఎఫ్ఆర్‌కు అత్యంత సమీపానికి చేరుకుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరుకున్నదని అర్థం. మనదేశంలోని చాలా రాష్ట్రాల్లో ఈ టీఎఫ్ఆర్ రేటు 2.1 కంటే తక్కువగా నమోదు కావడం గమనార్హం. ప్రముఖ డెమోగ్రాఫర్, సామాజిక శాస్త్రవేత్త షిరీన్ జెజీభోయ్ ప్రకారం భారత్‌లో మొత్తం 28 రాష్ట్రాల్లో 17, 9 కేంద్రపాలిత ప్రాంతాల్లో 8 'రీప్లేస్‌మెంట్ దశ'కు చేరుకున్నాయి. ఈ గణాంకాలను పరిశీలిస్తే ఒకవేళ మనదేశం జనాభా స్థిరీకరణ దశకు చేరుకోకపోతే జనాభా ఎంతలా పెరిగిపోయేదో ఊహిస్తేనే ఒళ్లు జలదరిస్తుంది. దేశంలో జనాభా పెరుగుదలరేటు క్రమంగా తగ్గడమే ఈ స్థిరీకరణకు కారణం. ఉదాహరణకు 1972 నుంచి 1983 మధ్యకాలంలో వార్షిక జనాభా పెరుగుదల రేటు 2.3%గా ఉండేది. 2011 నాటికి ఇది 1.37 శాతానికి, 2017లో 0.98%కి 2023లో 0.81%కు పడిపోయింది. ఇదిలావుండగా సి.ఐ.ఎ. వరల్డ్ ఫ్యాక్ట్‌బుక్ జనాభా గణాంకాల అంచనా ప్రకారం 2022లో మనదేశ జనాభా వృద్ధి రేటు 0.67% మాత్రమే. ఇక మనకున్న మరో సానుకూలాంశం డిపెండెన్సీ రేటు కేవలం 0.4శాతం. దశాబ్దకాలం క్రితం మనదేశంలో చిన్నపిల్లల జనాభా అత్యధికంగా నమోదుకాగా ఇప్పుడది పడిపోతుండటం గమనార్హం. 1951లో దేశ జనాభాలో హిందువుల జనాభా 84.1% కాగా ముస్లింలు 2.3% మాత్రమే. అదే 2011 నాటికి హిందువుల జనాభా 79.80%కు తగ్గి, ముస్లింల జనాభా 14.23%కు పెరగడం గమనార్హం. అంటే హిందూ జనాభా వృద్ధిరేటు 16.8% (2001-2011 మధ్యకాలంలో) కాగా ఇదే కాలంలో ముస్లింల వృద్ధిరేటు 24.6%. మిగిలిన మతాల జనాభావృద్ధి గమనించదగ్గ స్థాయిలో లేదు. 1991-2001 మధ్యకాలంలో ముస్లిం జనాభా వృద్ధిరేటు 29.52%గా ఉండగా 24.6%కు పడిపోయింది. అదేవిధంగా హిందువుల జనాభా వృద్ధిరేటు 19.92% నుంచి 16.8%కు పడిపోవడం గమనార్హం.

### తయారీరంగమే కీలకం

ప్రస్తుతం భారత్‌లో 800 మిలియన్ల శ్రామిక శక్తి ఉండగా, రాబోయే మూడు దశాబ్దాల కాలంలో ఈసంఖ్య మరో 200 మిలియన్లకు పెరగనుంది. ప్రస్తుతం తయారీరంగంలో పనిచేస్తున్న వారి సంఖ్య 50 నుంచి 60 మిలియన్ల వరకు ఉంటుంది. 2047 నాటికి 3.5 ట్రిలియన్ డాలర్లకు తయారీరంగ ఉత్పత్తులు చేరుకుంటాయన్నది అంచనా. అప్పటికి

85 మిలియన్లమంది ఈ రంగంలో ఉపాధి పొందుతారు. అదే 4.5 ట్రిలియన్ స్థాయికి ఉత్పత్తులు చేరుకుంటే, 90 మిలియన్ల మందికి ఉపాధి లభిస్తుంది. ఏ విధంగా చూసినా తయారీ రంగమే ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తుందనేది తిరుగులేని సత్యం. అయితే గడచిన రెండుదశాబ్దాల కాలాన్ని పరిశీలిస్తే, తయారీరంగం పెద్దగా పుంజుకో లేదు కానీ సేవారంగం విపరీతమైన అభివృద్ధి నమోదు చేసింది. మొత్తం దేశ స్థూల జాతీయో త్పత్తిలో సేవారంగం వాటా 45 నుంచి 55 శాతానికి చేరుకోగా తయారీరంగం వాటా 2017లో 15 శాతానికి, 2022లో కేవలం 17శాతానికే పరిమితం కావడం గమనార్హం. 2047 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థను 26 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకొని వెళ్లాలన్న లక్ష్యం నెరవేరాలంటే తయారీరంగం 4.5ట్రిలియన్ డాలర్ల స్థాయికి ఎదగాలి. అప్పుడు జీడీపీలో దీని వాటా 22 శాతంగా ఉంటుంది. తయారీరంగ ప్రాధాన్యం గుర్తించిన కేంద్రం వస్తుసేవల పన్ను (జీఎస్టీ), ఈజ్ డూయింగ్ బిజినెస్, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల వంటి సంస్కరణలను ముందుకు తెచ్చింది.

**ప్రభుత్వ చర్యలు**

పెరుగుతున్న నిరుద్యోగాన్ని అరికట్టే చర్యల్లో భాగంగా "మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్"ను ఏర్పాటుచేసింది. వ్యక్తులు, సంస్థల్లో నైపుణ్యాభివృద్ధితో పాటు అవసరమైన నిధులను ఇది మంజూరు చేస్తుంది. ఇదే సమయంలో ప్రధానమంత్రి ముద్రాయోజన (పీఎంఎంవై) కింద చిన్న వ్యాపారులు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు రుణాలు మంజూరు చేయడం ద్వారా వారి వ్యాపార విస్తరణకు సహాయపడుతోంది. ఇదే సమయంలో ఎస్సీ/ఎస్టీ మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక



# మతాంతరీకరణలు, చొరబాట్లు జనా



డాక్టర్ మోహన్ భాగవత్

దేశ జనాభా ఎంత? పురుషులు ఎందరు? మహిళలు ఎందరు? ఏ వయసు వారు ఎందరు? ఉత్పాదక సామర్థ్యం కలిగిన వారు ఎంతమంది? వృద్ధులు ఎంతమంది? విద్యావంతులు ఎందరు? వృత్తి నిపుణులు ఎందరు? గ్రామాలలో, పట్టణాలలో, నగరాలలో జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు ఉన్నాయా? ఇవన్నీ జనగణనలో సర్వ సాధారణమైన అంశాలు. అలాగే పెరిగిన జనాభా వరమా? శాపమా? అని చర్చించడం కూడా కీలకమే. కానీ అంతకు మించి జనాభా విషయంలో గుర్తించి తీరవలసిన అంశాలు చాలా ఉన్నాయని కొన్ని సంస్థలు, వ్యక్తులు కూడా గట్టిగా భావిస్తారన్న విషయాన్ని విస్మరించలేం. అది విస్మరిస్తే వచ్చే సమస్య అతి ప్రమాదకరమైనది కూడా. జనాభా అంశం మీద ప్రధానంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లేవనెత్తే అంశాలను ఎప్పటికీ దృష్టి పెట్టవలసినవే. ప్రపంచ రాజకీయాలు, కొన్ని మత విశ్వాసాల వారి విస్తరణ కాంక్ష, చాపకింద నీరులా సాగే కుట్రలు భారతీయ సమాజం గుర్తించవలసి ఉంటుందనేది ఆర్ఎస్ఎస్ నిశ్చితాభిప్రాయం. హిందూ జనాభా ఉనికి గుర్తించి సంస్థ లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు కావాలి.

దేశాలు, నాగరికతల వృద్ధిక్షయాలు జనాభాలో వచ్చే అసమతౌల్యంతో తారుమారవుతాయన్నది నిజం. ఇదే ప్రపంచదేశాల చరిత్రలో కనిపించే వాస్తవం. అందుకే ఆధునిక కాలంలో జనాభా పెరుగుదల తీరుతెన్నులను నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకోవలసి ఉంటుందని ఎక్కువ మంది అభిప్రాయ పడుతున్నారు. ఇందుకు తగ్గట్టే సమాజం కూడా స్పందించవలసి ఉంటుంది. ఈ విషయంలో ముస్లిం అభిప్రాయాలు వేరుగా ఉన్నాయి. జనాభా పెరుగుదలను హిందూ-ముస్లిం సమస్యగా చూడ వద్దని ఎన్నికల సంఘం మాజీ ప్రధాన కమిషనర్ ఖురేషీ తన పుస్తకంలో స్పష్టంగానే చెప్పారు. ముస్లింలు కూడా కుటుంబ నియంత్రణ పాటించాలని కోరారు. కానీ ఇందుకు ఆ వర్గం సిద్ధంగా ఉందని చెప్పడానికి నిర్దిష్టమైన ఆధారాలు ఉండవు. ఇక్కడ ముస్లింల జనాభా పెరుగుదలను మాత్రమే కాకుండా, బెంగాల్, అస్సాం, నేపాల్‌తో మన సరిహద్దులలో పెరిగిన ముస్లిం జనాభాను కూడా గమనంలోకి తీసుకోవాలని ఆయన అంటారు. అలాగే పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో హిందూ జనాభాలో రెండు శాతం తగ్గుదల కనిపించింది. ఆ మేరకు ముస్లిం జనాభా పెరిగింది.

భారత్ వంటి దేశంలో జనాభా పెరుగుదలలో అసమతౌల్యం సుస్పష్టం. ఇక్కడి మెజారిటీ ప్రజల ఉనికి, అస్తిత్వాలకు సంబంధించిన ప్రశ్న అందులో ఉంది. జనభా పెరుగుదలలో అసమతౌల్యం పెద్ద సమస్యేననీ, జనాభా విషయంలో ఒక సుస్థిర విధానం ఉండాలని ఆర్ఎస్ఎస్ ఆది నుంచి కోరుతున్నది. అందరికీ ఆమోదయోగ్యమైన విధానం ద్వారా జనాభాలో అసమతౌల్యానికి చోటు లేని విధంగా చట్టాలు చేయాలని అక్టోబర్ 6, 2022న నాగపూర్‌లో జరిగిన సమావేశంలో సర్‌సంఘ్ చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ సుస్పష్టంగా కోరారు. భారతదేశం తన సహజత్వాన్ని, ఉనికిని కోల్పో కుండా ఉండాలంటే హిందువుల జనాభా తగ్గి, ఇతర మతాల వారి జనాభా పెరిగితే సాధ్యం కాదని నిర్మొహమాటంగానే చెప్పారు. అక్టోబర్ 20, 2022న ప్రయాగరాజ్‌లో జరిగిన అఖిల భారతీయ కార్యకారి మండలి బైఠక్‌ల సందర్భంగా సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబళె ఇదే విధంగా అభిప్రాయపడిన సంగతి గుర్తుచేసు కోవాలి. ఆర్ఎస్ఎస్ ఆందోళన



పరమైన మద్దతు కల్పనకు 'స్టార్టప్ ఇండియా'ను ప్రారంభించింది. మౌలికసదుపాయాల కల్పనకు కేంద్రం ప్రాధాన్యతనిస్తూ మొత్తం 1423 ప్రాజెక్టులను చేపట్టగా వీటి అంచనా వ్యయం రూ.20.38 లక్షల కోట్లు. అయితే పెరుగుతున్న ధరల నేపథ్యంలో ఈ అంచనా రూ.24.85లక్షల కోట్లకు చేరుకుంది. మౌలిక సదుపాయాలు ఏర్పడుతుండటంతో దేశంలో చిన్న వ్యాపారాలు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌ల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటం ఆశాజనక పరిణామం. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఎస్‌ఓ) సర్వే ప్రకారం దేశంలో 59.5% శాతం మంది చిన్నపిల్లలు మాత్రమే అక్షరాస్యులని తేలింది. నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించేం దుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ గణాంకాలు దేశ ఆర్థిక ప్రగతికి పెద్ద అడ్డంకి. దీన్ని అధిగ మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2015-18 మధ్యకాలంలో దేశంలో 150 కొత్త విశ్వవిద్యాలయాలు, 1570 కళాశాలల నిర్మాణం జరిగింది. అంతేకాకుండా మరో ఏడు ఐ.ఐ.టి.లు, ఏడు ఐ.ఐ.ఎం లకు ఆమోదం లభించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వం మూడు దశాబ్దాల తర్వాత 2020లో నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఉన్న స్కూళ్లు, కళాశాలలు, యూనివర్సిటీల విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వడమే కాదు, తగిన రీతిలో ఉపాధ్యాయ శిక్షణపై దృష్టిపెట్టింది.

మేకిన్ ఇండియా కార్యక్రమం కింద, ఉత్పత్తి-అనుసంధాన ప్రోత్సాహకాల తోపాటు ఇతర పథకాలు దేశంలో ప్రస్తుతం పెద్దఎత్తున ఎలక్ట్రానిక్స్, ఆటో విడిభాగాలు, టెక్స్‌టైల్ పరిశ్రమల ఏర్పాటును

# ...భా సమతౌల్యాన్ని చెడగొడుతున్నాయి!

వెనుక ఉన్న హేతువును పరిగణనలోనికి తీసుకోవాలి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ఏడున్నర దశాబ్దాలలో హిందువుల జనాభా తగ్గింది. ముస్లింల జనాభా గణనీయంగా పెరిగింది. దేశంలో మతాంతరీకరణలు, చొరబాట్లు ప్రమాదకర స్థాయిలో సాగుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చి తిష్ట వేసిన వారి సంఖ్య తక్కువేమీ కాదు. అలాగే రోహింగ్యాలు. వీరికి ఆధార్‌కార్డులు, ఓటర్ ఐడీలు, రేషన్ కార్డులు ఇచ్చి ఓటు బ్యాంకును బలపరుచుకునే రాజకీయ పార్టీలు కూడా మనకు ఎక్కువే. హిందూ సమాజంలోని లోటుపాట్లే ఆయుధంగా మతాంతరీకరణలు జరుగుతున్నాయి. దానికి ఏకైక కారణం హిందూ జనాభాను తగ్గించడమే. అంతేతప్ప ఇక్కడి పేదలను ఉద్ధరించడానికి కాదు. గడచిన నాలుగైదు దశాబ్దాలుగా అనుసరిస్తున్న జనాభా విధానం వల్ల కొన్ని కుటుంబాలలో సభ్యుల సంఖ్య 3.4 నుంచి 1.9కి తగ్గిపోయింది. ఇలాంటి తగ్గుదల అన్ని వర్గాలలోను కనిపించదన్నది వాస్తవం. దీనితో అసమతౌల్యం సమస్యే కాదు, కొన్ని దశాబ్దాలలో వృద్ధుల సంఖ్య హెచ్చుగాను, యువతరం సంఖ్య తక్కువగాను నమోదవుతుందని హొసబళె చెప్పారు. నిజానికి ఇవాళ చైనాలో కనిపిస్తున్న వాస్తవం ఇదే. అందుకే తమ సంస్థ 2004 నుంచి 2015 వరకు కూడా అనేక సమావేశాలలోను ఇందుకు సంబంధించిన తీర్మానాలను ఆమోదిస్తూనే ఉన్నదని ఆయన గుర్తు చేశారు.

ముస్లిం జనాభా పెరుగుదల దేశంలో ఒక వాస్తవం. అంటే జనాభా పెరుగుదలలో అసమతౌల్యం తిరుగులేని నిజం. 1951లో దేశంలో ముస్లిం జనాభా 9.8 శాతం. 2011 నాటికి అది 14.2 శాతానికి ఎగబాకింది. అలాగే క్రైస్తవ జనాభా కూడా పెరిగింది. ఈ జనాభాకు మూలం మతాంతరీకరణలు. అరుణాచల్ ప్రదేశ్‌లో 2001లో 18.72 శాతం ఉన్న క్రైస్తవులు 2011 నాటికి 30.26 శాతానికి చేరుకున్నారు. మేఘాలయలో వారి జనాభా 2001లో 70.25 శాతం. 2011 నాటికి 74.59 శాతం. ఈశాన్యంలో ఎక్కడ చూసినా 2001-2011 మధ్య క్రైస్తవ జనాభా పెరుగుదల మూడు నుంచి నాలుగు శాతం పెరిగింది. ఆఖరికి పంజాబ్‌లో కూడా వారి జనాభా పెరిగింది. అయితే వీరిని క్రిప్టో క్రిస్టియన్లు అంటున్నారు. అంటే బయటికి సిక్కు మతాను అనుసరించేవారిగానే ఉంటారు. కానీ ఆచరణ మాత్రం క్రైస్తవం. నిజానికి భారతదేశంలో, మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ఇలాంటి క్రైస్తవులే అధికం. పంజాబ్‌లో పెరిగిన క్రైస్తవ జనాభా మీద స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోవడానికి కారణం కూడా ఇదే.

ముస్లిం మతోన్మాదం, కొన్ని క్రైస్తవ వర్గాలు, కొందరు దారి తప్పిన సిక్కులు ప్రత్యేక దేశం నినాదాలు వినిపిస్తున్న తరుణంలో జనాభా సమతౌల్యం మీద చట్టాలు తేవడం అత్యవసరం. 1947లో ఈ దేశాన్ని మత ప్రాతిపదికగానే విభజించారు. దానికి ఇప్పటికీ భారతదేశం మూల్యం



దత్తాత్రేయ హొసబళె

చెల్లించుకుంటున్నది. అలాంటి కుట్రలకు మళ్లీ మళ్లీ అవకాశం ఇవ్వవలసిన అవసరం లేదు. తమ మతస్థుల సంఖ్యను పెంచుకుని ప్రత్యేక దేశం కోరే కుట్రలు ఇప్పటికీ సాగుతూనే ఉన్నాయి. అందుకు భారతదేశం కేంద్రబిందువుగా మారిపోయింది. దీనిని ఎదుర్కొనవలసి అవసరం ఉందనేదే ఆర్ఎస్ఎస్ విధానం.

– జాగృతి డెస్క్


**ఆసియా, యూరప్ దేశాల్లో వృద్ధుల జనాభా బాగా పెరిగిపోవడం ఆయా దేశాలను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య. ఈవిషయంలో భారత్ మెరుగైన స్థితిలోనే ఉంది. 28% వృద్ధుల జనాభాతో జపాన్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండగా, 23%తో ఇటలీ రెండోస్థానంలో ఉంది. ఫిన్లాండ్, పోర్చుగల్, గ్రీస్‌లు 22% కంటే తక్కువ వృద్ధుల జనాభాతో వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దక్షిణ యూరప్ దేశాలైన క్రొయేషియా, గ్రీస్, ఇటలీ, పోర్చుగల్, సెర్బియా, స్లొవేనియా, స్పెయిన్ దేశాల్లో 65 సంవత్సరాలు దాటినవారి జనాభా 21%గా నమోదైంది.**



ఆకర్షిస్తున్నాయి. కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం కూడా 'స్కిల్ ఇండియా' కింద ప్రభుత్వం చేపడుతున్న మరో కార్యక్రమం. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రకారం దేశంలో పెద్దసంఖ్యలో యువత ఉన్నప్పటికీ వీరిలో కేవలం 5% మందికి మాత్రమే అవసరమైన నైపుణ్యాలున్నాయి. ఇందుకు ప్రధాన కారణం మనదేశంలోని కళాశాలల్లో విద్య కేవలం థియరీ ఆధారంగా ఉండటమే. ఇదికూడా యువతలో నైపుణ్యాలు కొరవడటానికి మరో కారణం. ప్రపంచ అసమానతల గణాంకాల ప్రకారం దేశంలో కేవలం 10శాతం మంది చేతిలో 60 శాతం సంపద కేంద్రీకృతమై ఉండగా, 50 శాతం మందిలో ఉన్నది 6 శాతం మాత్రమే. మరి ఇందుకు ప్రధాన కారణం నైపుణ్యాలు కొరవడటం. మొత్తం జనాభాలో గ్రామీణ యువత 65%. మరి వీరికి వర్తమాన అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందిస్తేనే ఆర్థిక ప్రగతి సాధ్యం. అప్పుడు మాత్రమే 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' వల్ల ప్రయోజనం.

### ఆసియా-యూరప్‌ల్లో పెరుగుతున్న వృద్ధులు

ఆసియా, యూరప్ దేశాల్లో వృద్ధుల జనాభా బాగా పెరిగిపోవడం ఆయా దేశాలను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య. ఈవిషయంలో భారత్ మెరుగైన స్థితిలోనే ఉంది. 28% వృద్ధుల జనాభాతో జపాన్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండగా, 23%తో ఇటలీ రెండోస్థానంలో ఉంది. ఫిన్లాండ్, పోర్చుగల్, గ్రీస్‌లు 22% కంటే తక్కువ వృద్ధుల జనాభాతో వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దక్షిణ యూరప్ దేశాలైన క్రొయేషియా, గ్రీస్, ఇటలీ, పోర్చుగల్, సెర్బియా, స్లొవేనియా, స్పెయిన్ దేశాల్లో 65 సంవత్సరాలు దాటినవారి జనాభా 21%గా నమోదైంది. అదే చైనాలో 65 ఏళ్లు దాటినవారి జనాభా 12% కాగా, యుఎస్‌లో 16%, ఇండియాలో 6%, నైజీరియాలో 3%. క్రీ.శ.1800 నాటికి ప్రపంచ జనాభా ఒక బిలియన్‌కు చేరడానికి కొన్ని మిలియన్ల సంవత్సరాలు పడితే, కేవలం వంద సంవత్సరాల కాలంలోనే అది రెట్టింపయింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభా వృద్ధి క్షీణిస్తుండటంతో క్రమంగా ఆయా దేశాల్లోని శ్రామికశక్తి, వృద్ధాప్య దశకు చేరుకుంటోంది. భారత్‌లో ప్రస్తుతం మధ్యస్థ వయసు (మీడియమ్ ఏజ్) 28.4 ఉండగా, యు.ఎస్.లో 38.3, చైనాలో 38.4, యు.కెలో 40.5గా నమోదైంది. అదే ప్రపంచ మధ్యస్థ వయస్సు 30.4. మధ్యస్థ వయస్సు తక్కువగా ఉండటమే భారత్‌కు అనుకూలాంశం. అయితే ఒక అంచనా ప్రకారం భారత్‌లోని యువత ఎప్పటి కప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమను తాము మార్పు చేసుకునే సామర్థ్యం ఎక్కువ. ఇది మనదేశానికి ఒక వరం లాంటిదనే చెప్పాలి. ఇదిలావుండగా ప్రపంచ జనాభాలో మనదేశ జనాభా 16శాతం. ఇంత జనాభా కేవలం ప్రపంచ భౌగోళిక స్వరూపంలో కేవలం 2.45 శాతం భౌగోళిక విస్తీర్ణంలో ఉండటం గమనార్హం. ప్రపంచ నీటి వనరుల్లో 4% మాత్రమే మనదేశంలో ఉన్నాయి. అయినప్పటికీ అభివృద్ధిలో భారత్ ముందుకు దూసుకెళుతుండటం విశేషం.





### చైనా దుర్గ్ధ

ప్రస్తుతం జనాభాపరంగా చైనా రెండోస్థానంలో ఉన్నప్పటికీ, 'శ్రామికశక్తి' తగ్గిపోవడం పెనుశాపంగా మారింది. మరోమాటలో చెప్పాలంటే అక్కడ వృద్ధుల సంఖ్య బాగా పెరిగిపోయింది. దేశంలో 60ఏళ్లు దాటిన వారి సంఖ్య 20శాతం ఉండగా ఇది 2035 నాటికి 30 శాతానికి చేరుతుందని అంచనా. అయితే భారత్‌లో 'శ్రామికశక్తి' గణనీయంగా ఉండటం ఆ దేశానికి కొరుకుడు పడటం లేదు. తన ఈర్ష్యను

దాచుకోలేదు కూడా. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ మాట్లాడుతూ "కేవలం జనాభా పరంగా ముందుంటే సరిపోదు. 'రాసి' కంటే 'వాసి' ముఖ్యం" అంటూ అక్కసు వెళ్లగక్కారు. 'చైనా మొత్తం 1.4బిలియన్ జనాభాలో 900 మిలియన్ల మంది "పనిచేసే వయసు"లో ఉన్నారు. వీరిలో సగటున 10.9 సంవత్సరాలు విద్యను అభ్యసించిన వారని చెప్పడం ద్వారా తమదేశంలో 'నాణ్యత' ఎక్కువ అని స్వోత్కర్షకు పోయారు.

నిజం చెప్పాలంటే గత దశాబ్దాల్లో చైనా ఆర్థిక వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చెందడానికి కారణం 'వాసి' లేదా నిపుణులైన పనివారు కాదు, తక్కువ ఖర్చుకే శ్రామికులు లభ్యం కావడం అంటూ అంతర్జాతీయ పరిశీలక గ్రూపు "రెడ్ లాంటెన్ అనెలిటికా" స్పష్టం చేసింది. నిజం చెప్పాలంటే చైనా చేసిన ప్రకటనలో 'అభద్రతాభావం' కనిపిస్తోంది. ఇక్కడ గుర్తించాల్సిన మరో ముఖ్య విషయం ఒకటుంది. ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలకు అధినేతలుగా భారతీయులే ఉండటం! మరి దీన్ని 'రాసి' అనాలా? లేక 'వాసి' అనాలా? మరో విషయం ఏంటంటే, చౌకగా లభించే చైనా ఉత్పత్తులు ఎంత నాసిరకంగా ఉంటాయో ప్రపంచ దేశాలన్నింటికీ అనుభవమే! మరి 'నిపుణులైన' పనివారుంటే ఇది జరుగుతుందా... అంటూ రెడ్ లాంటెన్ అనెలిటికా ప్రశ్నించింది. అంతేకాదు అవినీతి, వ్యాపారంలో అనైతికత, ఉన్నత స్థాయిలోని వారి నిరంకుశత్వం వంటివి కూడా చైనా ఉత్పత్తుల్లో నాణ్యత కొరవడటానికి మరో కారణం. 'న్యూయార్క్ టైమ్స్' సరిగ్గా దీన్నే ఎత్తిచూపింది. ఈ నేపథ్యంలో భారత్‌లో జనాభా పెరుగుదలపై 'నాణ్యత' అంశాన్ని లేవనెత్తడం కేవలం చైనా కమ్యూనిస్టు పార్టీ గురివిందతనాన్నే వెల్లడిస్తున్నదని రెండ్ లాంటెన్ అనెలిటికా దెప్పిపొడిచింది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఏడవ జనగణన ప్రకారం వచ్చే దశాబ్దకాలంలో వార్షిక 'శ్రామికశక్తి' లోటు 11.8మిలియన్లుగా అంచనా వేసింది. చైనాలో ప్రస్తుతం 'అత్యున్నత నైపుణ్య' రంగాల్లో నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం చైనాలో 170 మిలియన్ల నిపుణులైన పనివారున్నప్పటికీ, మొత్తం ఉపాధి పొందుతున్న వారిలో అత్యున్నత నైపుణ్యం కలిగి సంక్లిష్టమైన టాస్క్‌లను పరిష్కరించ గలిగే సామర్థ్యమున్నవారు కేవలం 7% మాత్రమే. అందువల్ల చైనా ఎంతగా గొప్పలు చెప్పుకున్నా అక్కడి శ్రామికశక్తి నాణ్యత అంతంత మాత్రమే అన్నది సుస్పష్టం.



**పోటీని అధిగమించాలి**

వేగంగా మార్పు చెందే ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెరగడం ఒక్కరోజులో సాధ్యమయ్యేది కాదు. ఇందుకు సుదీర్ఘ ప్రణాళిక, ప్రభుత్వ ముందుచూపు అవసరం. దురదృష్టవశాత్తు గత 75 ఏళ్లుగా మన దేశం ఎదుర్కొన్న ప్రధాన సమస్య ఇదే. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నైపుణ్యాభి వృద్ధిపై దృష్టిపెట్టి, ఆ దిశగా పథకాలను అమలు చేస్తోంది. దేశంలో యువత సంఖ్య అధికంగా వుండటం మనకు కలిసొచ్చిన అదృష్టం.

ఇటీవలి కాలంలో తయారీరంగ హబ్‌గా వేగంగా వృద్ధి చెందుతూ మనకు గట్టి పోటీ ఇస్తున్న వియత్నాంలో కూడా వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. మరోదేశం ఫిలిప్పీన్స్‌తో పోలిస్తే భారత్‌లో 15-64 సంవత్సరాల మధ్య వయస్కుల సంఖ్య కొద్దిగా అధికం. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో చైనాకు గట్టిపోటీ ఇవ్వగల మరో దేశంగా ఫిలిప్పీన్స్ ఎదుగుతోంది. విస్తారమైన మార్కెట్ కలిగిన భారత్‌లో పెరుగుతున్న విదేశీపెట్టుబడులకు అనుగుణమైన 'నైపుణ్య శ్రామికశక్తి' ఇప్పుడు తక్షణావసరం. పెట్టుబడులను ఆకర్షించడంలో వియత్నాం, ఫిలిప్పీన్స్ వంటి దేశాలు ముందుండటాన్ని భారత ప్రభుత్వం ముఖ్యంగా గమనించాలి. పెట్టుబడులు రావాలంటే సత్వర నిర్ణయాలు తీసుకోవడం అత్యంత కీలకం. ఈ విషయంలో మనదేశం మరింత మెరుగు పడితేనే నేటి పోటీ ప్రపంచంలో నిలబడటం సాధ్యం. ★

# నాలుగు సమస్యలు

జనం కూడా జలం వంటిదే అంటాడు ఆధునిక కవి. జన విస్ఫోటనం విపత్తు వరకు పోకుండా జాగ్రత్తపడితే అది వరమే అవుతుంది. లేకుంటే కొన్ని సమస్యల గురించి ముందుగానే ఆలోచించాలి.

1. గతంలో వలె ఇప్పుడు జననాల రేటు, మరణాల రేటు అత్యధికంగా లేవు. పైగా ఆధునిక పరిజ్ఞానం, సదుపాయాల కారణంగా మరణాల రేటు తగ్గింది. చాలా వర్గాలు కుటుంబ నియంత్రణను నిజాయితీగా పాటించడం లేదు. జనాభా పెంచుతున్నారు. దీనితో గ్రామీణ ప్రాంతాలలో యువతరం ఎక్కువ సంఖ్యలో తయారువుతుంది. వీరి జీవనానికి అవకాశాలు కల్పించడం పెద్ద సమస్య. ఇప్పటికే జనాభాలో 25 మిలియన్లు ఇళ్లు లేనివారు. 171 మిలియన్లు మంచినీటి వసతి లేనివారు.

2. దేశంలో జనాభా పెరుగుదల సమస్యలో నిగూఢంగా ఉండిపోతున్న అంశం స్త్రీపురుష నిష్పత్తిలో తేడా. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వేయి మంది పురుషులకు 940 మంది మహిళలే ఉంటున్నారు. నిజానికి చాలా దేశాలలో పురుష జనాభా తక్కువ. స్త్రీ జనాభా ఎక్కువ. ఇక్కడ అందుకు భిన్నంగా పురుష జనాభా పెరుగుతోంది. ఇది పెద్ద సాంఘిక సమస్య.

3. జనాభా పెరుగుదలతో పాటు, వారి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకోకపోతే వచ్చే ప్రమాదం- జీవన ప్రమాణాలు పడిపోతాయి. ఇంకా చెప్పాలంటే జనం పౌష్టికాహార లోపం బారిన పడతారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇప్పటికే భారత్‌లో పౌష్టికాహార లోపం సమస్య కొంచెం గట్టిగానే ఉంది. కాగా, రోజులు మారేకొద్దీ మూఢ నమ్మకాలు పోతాయనీ, ఆదాయాన్ని పద్ధతి ప్రకారం వ్యయం చేసుకునే అలవాటు వస్తుందని నమ్మకం పెట్టుకోవడం దురాశేనని తేలిపోయింది. కాబట్టి కొన్నేళ్ల తరువాత కూడా అవే సమస్యలు ఉంటాయి. అంటే అదే పౌష్టికాహార లోపం, అదే తక్కువ రకం జీవన ప్రమాణాలు దేశంలో చాలామంది ఎదుర్కొవలసిన స్థితిలో ఉంటారు.

4. ఇది ఇంకాస్త ప్రమాదకరమైన పరిణామం. జనాభా పెరుగుదల మీద అదుపు లేకపోతే మొదట ఎదురయ్యేది నిరుద్యోగ సమస్య. వయస మీద పడినా ఉద్యోగం దొరకనివారి సంఖ్య పెరిగిపోతుంది. ఇలాంటి యువతరం సమాజానికి బరువుగానే కాదు, ప్రమాదకరంగా కూడా పరిణమిస్తుంది. అవాంఛనీయ పోటీకి దారి తీస్తుంది. దీనితో చాలామంది అసాంఘిక శక్తులుగా తయారయ్యే ప్రమాదం పొంచి ఉంటుంది. ఈ పరిస్థితిని ఉపయోగించుకొనే శక్తులు ఎప్పుడూ ఉంటాయి. దేశంలో రోజు రోజుకూ వ్యవసాయానికి దూరమైపోతున్న తరాలు పెరుగు తున్నాయి. కానీ ఇప్పటికీ సేద్యమే భారత జీవనాధారం. ప్రభుత్వ ఉద్యోగావకాశాలు మరీ తక్కువ. అలాగే ప్రైవేటు, సేవా రంగాలు కూడా పూర్తి స్థాయిలో ఆదుకునే సామర్థ్యం కలిగి ఉండవు. పట్టణాలు, నగరాలు మరింత రద్దీగా తయారవుతాయి. ★

# కశ్మీర్‌లో మరొకదాడి



కశ్మీర్ లోయలో మరొకసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పుల్వామా (ఫిబ్రవరి 14, 2019. ఆ దాడిలో 40 మంది జవాన్లు అమరులయ్యారు) తరువాత అంతటి ఘాతుకానికి పాల్పడ్డారు. రాజౌరి సెక్టార్‌లోని బింభేర్ గాలి నుంచి సంగియోత్ వెళుతుండగా ఏప్రిల్ 20వ తేదీన ఉగ్రవాదులు గ్రెనేడ్లు విసిరారు. ఇందులో రాష్ట్రీయ రైఫిల్స్ దళ సభ్యులు ఐదుగురు చనిపోయారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మంచి వర్షంలో, మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఉగ్రవాదులు మాటు వేసి ఈ దాడి చేశారు. వర్షమే ఉగ్రవాదులకు ఇలాంటి అవకాశం ఇచ్చింది. భద్రతా బలగాలతో ఒకే వాహనం వస్తున్నప్పుడు మాటు వేసి దాడి చేసే వ్యూహం ఎక్కువగా ఈశాన్య భారతంలోని ఉగ్రవాదులు చేస్తూ ఉంటారు. వాహనం మీద దాడి, అదే సమయంలో డీజిల్ ట్యాంక్‌ను పేల్చివేయడం కూడా అక్కడి ఉగ్రవాదులే చేస్తారు. కశ్మీర్‌లో జి 20 సదస్సు నేపథ్యంలో పాకిస్తాన్ సైన్యమే ఇలాంటి కుట్రను అమలు చేసిందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దాడి జరిగిన మరునాడే జమ్ము, కశ్మీర్ అంతటా పాకిస్తాన్ వ్యతిరేక నినాదాలతో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. ఇది పెద్ద మార్పు. దాడిలో మరణించిన భద్రతాదళాల సభ్యులు హవల్దార్ మన్దీప్‌సింగ్, లాన్స్ నాయక్ కుల్వంత్ సింగ్, సిపాయీ హరికిషన్ సింగ్ (పంజాబీలు), లాన్స్ నాయక్ దేబ్‌శిశు బిస్వాల్ (ఒడిశా)లకు సైన్యం నివాళులు ఘటించింది. ★

# ఆ ఇద్దరు విజేతలు



ధాన్వి అగర్వాల్


బోర్కాకొటి

అస్సాంలోని టిన్సుకియా అనే ప్రాంతం ఇద్దరు సాధించిన విజయాలను చూసి మురిసిపోతున్నది. ఆ విజేతలలో ఒకరు ధాన్వి అగర్వాల్ కాదా, రెండో విజేత అంగరాగ్ బోర్కాకొటి. టిన్సుకియాలో ఉన్న బడ్డింగ్ బడ్స్ సీనియర్ సెకెండరీ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ధాన్వి ఒక ప్రపంచ రికార్డును నమోదు చేసింది. దుర్గాదేవి స్తోత్రాన్ని 5 నిమిషాల 39 సెకనులలో పఠించి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్) చోటు సంపాదించింది. మార్చి 9వ తేదీన జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె అరుదైన ఈ రికార్డును తన సొంతం చేసుకుంది. ఈమె సాధించిన విజయానికి టిన్సుకియా జిల్లా వాసులంతా సంబరాలు చేసుకున్నారు. బడ్డింగ్ బడ్స్ పాఠశాల కూడా ఆమెను సత్కరించింది. ఈ సంవత్సరం జనవరిలోనే అంగరాగ్ ఇస్రో నిర్వహించే యువకి

# ఆతిక్... కాంగ్రెస్ అను



కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు ధోరణి లోక విదితం. కొన్ని ప్రతిపక్షాల నేతలు కూడా మైనారిటీల బుజ్జగింపును పవిత్ర కర్తవ్యంగా భావిస్తూ ఉంటాయి. ఈ బుజ్జగింపు ధోరణికి టాప్ గేర్ పడినట్టే కనిపిస్తున్నది. పది రూపాయలకి హత్య చేసే చిల్లర రౌడీ స్థాయి నుంచి ఉత్తరప్రదేశ్‌ను కబళించే స్థాయికి చేరుకున్న ఆతిక్ అహ్మద్‌ను ప్రత్యర్థి మాఫియా మనుషులు కాల్చి వేయడం ఇలాంటి వాళ్లందరిని కన్నీరు పెట్టించింది. కొందరు ఆతిక్‌కు అమరవీరుడు గౌరవాన్ని ఇచ్చి తమని తాము బురద గుంటలో పందులుగా నిరూపించుకున్నారు. ఆర్జేడీ ప్రముఖుడు, బిహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వి అయితే ఆతిక్ 'గారు' (ఆతిక్ జీ) అంటూ హద్దు లెరుగని స్థాయిలో మర్యాద ప్రదర్శించారు. బుజ్జగింపులో ఈ పార్టీలన్నింటికీ మూలస్తంభం వంటిదీ, మార్గదర్శక మైనదీ కాంగ్రెస్ కాబట్టి, అది ఇంకొక అడుగు ముందుకు వేసింది.

అలాంటి ఇలాంటి పురస్కారం కాదు, ఆతిక్‌కు సాక్షాత్తు భారతరత్న పురస్కారం ఇవ్వవలసిందేనని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజ్‌కుమార్ సింగ్ రజ్జు భారత ప్రభుత్వాన్ని ఆదేశించాడు. అంతేనా! ఆతిక్ శవాన్ని పూడ్చిపెట్టిన చోట (కసారీమసారీ శ్మశానవాటిక), మట్టిదిబ్బ మీద త్రివర్ణ పతాకం కప్పాడు. సెక్యులరిస్టులు, ప్రగతి వాదులు, ఉదారవాదులు ప్రజాస్వామ్యం కోసం, రాజ్యాంగ రక్షణ కోసం ఏదో చేయడమే కాదు, చేసినట్టు రుజువులు జాతి ముందు ఆరబోస్తున్నారు కూడా. ప్రయాగరాజ్ వాడే అయినా రజ్జు ప్రయాగ రాజ్ ఇప్పుడు చేసినది అక్షరాలా అదే. అన్నట్టు ఆతిక్ కూడా అక్కడివాడే. చాలా హత్యలు, అరాచ కాలు చేసింది కూడా అక్కడే. ఇప్పుడు అతడిని పూడ్చి పెట్టిన శ్మశానం కూడా అక్కడిదే. పైగా తాను త్రివర్ణ పతాకాన్ని కప్పుతున్న దృశ్యాన్ని రజ్జు వీడియో తీసి దేశం మీదకి వదిలిపెట్టాడు కూడా. అందులో ఇతడు కూడా ఆతిక్‌ను మృతవీరుడు అంటూ నోరారా కీర్తించాడు. 'ఆతిక్‌ను రాష్ట్ర ప్రభుత్వమే చంపేసింది. ఆయనకి భారతరత్న ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. పనిలో పనిగా మృతవీరుడి హోదా కూడా కల్పించాలి. కీర్తిశేషులు ములాయం సింగ్ యాదవ్‌కే



కార్యక్రమానికి (యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్) ఎంపికైనాడు. ఇతడు టిన్సుకియా కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థి. అంతరిక్ష శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానాలలో యువతను భాగస్వాములను చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమమిది. దేశం మొత్తం నుంచి 350 మంది బాలబాలికలను ఈ కార్యక్రమం కోసం ఎంపిక చేశారు. అందులో అంగరాగ్ ఒకరు. ఇతడి విజయం కూడా ఈ ప్రాంతవాసులను ఆనందింపచేసింది. ★

# సిద్ధాంతాలను రుద్దకూడదు




'నేటి ప్రపంచం అశాంతి, యుద్ధ భయాలతో బాధపడుతోంది. కొన్ని శతాబ్దాల క్రితమే బుద్ధ భగవానుడు ఇలాంటి దారుణ సమస్యలకు తనదైన పరిష్కారాన్ని సూచించాడు. విజయం శత్రుత్వానికి బీజాలు వేస్తుంది. పరాజితుడు దుఃఖంలో మునిగి పోతాడు. కాబట్టి విజయం, దుఃఖం అనేవాటికి మనం అతీతంగా ఉండాలి' అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఏప్రిల్ 20, 21 తేదీలలో ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ బౌద్ధ సమావేశం జరిగింది. అంతర్జాతీయ బుద్ధిస్ట్ సమాఖ్య, కేంద్ర సాంస్కృతిక మండలి ఈ సమావేశాన్ని నిర్వహించాయి. ఇందులో 20వ తేదీన సాక్షాత్తు ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆయన చాలా అంశాలను సమావేశంలో పాల్గొన్న బౌద్ధ భిక్షువుల ముందు ఉంచారు. ఇవాళ యుద్ధం, ఆర్థిక అస్థిరత్వం, ఉగ్రవాదం, మతోన్మాదం, వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాళ్లు విసురుతున్నాయి. ఇలాంటి సమస్యలకు బుద్ధుడు కొన్ని పరిష్కారాలు చూపాడు. పర్యావరణ సమస్య అయితే యావత్ భూగోళానికి సవాలు విసురుతోంది. ఎందుకంటే హిమానీ నదాలు కరిగిపోతున్నాయి. పర్యావరణం క్రమం తప్పింది. కొన్ని ప్రాణులు అంతరించిపోతున్నాయి. ప్రతి ప్రాణిని గౌరవించాలన్న తత్త్వం కలిగిన బౌద్ధం మీద గౌరవం ఉన్న మనమంతా ఇక్కడ ఇలాంటి సవాళ్ల మధ్య సమావేశ మయ్యామని ప్రధాని గుర్తు చేశారు. నిజానికి ఈ సదస్సును చైనాకు మేలుకొలుపుగా మోదీ నిర్వహించారు. ఒక సిద్ధాంతాన్ని మొత్తం ప్రపంచం నమ్మితీరాలన్న వైఖరిని మనం ఖండించవలసి ఉంటుందని ఆయన పొరుగు చైనాను దృష్టిలో పెట్టుకునే వ్యాఖ్యానించారు. ఇతర సమాజాల, సంస్కృతుల విశ్వాసాలను తుడిచిపెట్టే ప్రయత్నం సరికాదని కూడా ప్రధాని హెచ్చరించారు. కాల పరీక్షకు నిలిచినవి కాబట్టే గాంధీజీ వంటివారు బుద్ధుని సూత్రాలను అనుసరించారని కూడా మోదీ గుర్తు చేశారు. ★

## ...రాగం.. భారతరత్న..

పద్మవిభూషణ్ ఇచ్చినప్పుడు, ఏం తక్కువని ఆతిక్‌కు భారతరత్న ఇవ్వరు? అసలు అంత్యక్రియల సమయంలో అధికార లాంఛనాలు ఎందుకు ఏర్పాటు చేయలేదు?' అంటూ ఆవేశంతో రగిలిపోయాడు.

ఈ అత్యుత్సాహాన్ని భరించలేని పోలీసులు జాతీయ పతాకాన్ని ఆతిక్‌ను పాతిపెట్టిన చోట కప్పినందుకు అరెస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా ధైర్యం చేసి ఇతడిని ఇక తప్పేటట్టు లేదని ఆరేళ్ల పాటు బహిష్కరించింది.

ఏప్రిల్ 15న ఆతిక్‌ను, అతడి సోదరుడు అష్రాఫ్‌ను పోటీ మాఫియాకు చెందిన ముగ్గురు కాల్చివేసిన సంగతి తెలిసిందే. మరునాడే ఆ ఇద్దరిని ఆ శ్మశానంలో పూడ్చిపెట్టారు.

అసలే వేసవి తాపం. దానికి తోడు ప్రయాగరాజ్ మున్సిపల్ ఎన్నికలు. అందులో రాజ్‌కుమార్ సింగ్ 43వ వార్డు నుంచి పోటీ చేస్తున్నాడు కూడా. ఇవన్నీ కలసి అతడిని సాక్షాత్తు కల్లు తాగిన కోతిలా మార్చేశాయి. ఆతిక్‌తో పాటు యాకూబ్ మెమన్, అఫ్జల్, బుర్హాన్ వనీ వంటి వాళ్లందరికీ వరసపెట్టి ఆ ఉన్నత పురస్కారం ఇప్పించాలని వీళ్లందరి కోరిక అయి ఉంటుంది. అయినా ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త గుండెలలో ఆతిక్ ఉండే ఉంటాడు. ఇతడికి ఆయుధాలు అందచేస్తున్నది ఐఎస్ఐ అయితే అయి ఉండవచ్చు. అయితేనేం? అలనాడు అమెరికాతో అణు ఒప్పందం కారణంగా కమ్యూనిస్టులు మన్‌మోహన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. ఆ ప్రభుత్వాన్ని నిలబెట్టడానికి 12 మందిని కూడగట్టవలసి వచ్చింది. జైళ్లలో ఉన్న ఆరుగురు కరుడుగట్టిన రౌడీ ఎంపీలను కూడా బెయిళ్లు ఇప్పించి తీసుకువచ్చి ఓటు వేయించారు. అందులో ఒకడు ఆతిక్. అప్పుడు ఇతడు సమాజ్‌వాదీ పార్టీలోనే ఉన్నాడు. కాబట్టి కాస్త కృతజ్ఞత ఉందంటే ఆశ్చర్యపడక్కరలేదు. అయినా కాంగ్రెస్ పార్టీకీ, పీఎఫ్ఐకీ, ఇతర మతోన్మాద సంస్థలకి సంబంధాలు బహిరంగ రహస్యమే కదా! కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కూడా దానిని నిస్సిగ్గుగా బయటపెట్టుకున్నారు. ఆ ఎన్నికల ప్రచారానికి స్టార్ కేంపెయినర్‌గా ఇమ్రాన్ ప్రతాప్‌గఢి ఆతిక్‌కి ఆప్తమిత్రుడు. ఆతిక్ తమ్ముడికి కూడా ఇతడు సన్నిహిత మిత్రుడే. ఆ ఇద్దరికి ఇమ్రాన్ సోదరులారా అని సగౌరవంగా పిలిచే వాడట. ఇందుకు సంబంధించిన వీడియోలను రాష్ట్ర బీజేపీ నేత, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే బయటపెట్టారు. కాబట్టి ఆతిక్ రాజకీయ సంబంధాలు సమాజ్‌వాదీకి మాత్రమే పరిమితం కాదు. ఇంకొకటి కూడా గమనించాలి. బిహార్ రాజధాని పట్నాలో ఒక మసీదు నుంచి ప్రార్థనల తరువాత బయటకు వస్తున్నవారు కూడా ఆతిక్ అమర్ రహే అంటూ నినాదాలు ఇచ్చి దేశ ప్రజలను నివ్వెరపరిచారు. ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నాయని, ఆయుధాలు ఆ సంస్థే డ్రోన్లతో పంపుతుందని స్వయంగా ఆతిక్ అంగీకరించినా అతడి మీద ప్రేమ ఒలకబోస్తుంటే దానిని ఏమనాలి? ★

# కొవిడ్ మరణాలు ఎందుకు తక్కువ అంటే...

భారతీయులు స్వీకరించే ఆహారంలో సహజంగా ఐరెన్, జింక్, ఫైబర్ ఉంటాయి. ఇవి ఏవో కొన్ని పదార్థాలలోనే కాదు, నిత్యం తీసుకునే ఆహారంలో సాధారణంగా ఉంటాయి. అలాగే ఆహారంలో క్రమం తప్పకుండా పసుపును చేరుస్తారు. ఇక భారతీయులలో అత్యధికులు తేనీరు సేవిస్తారు. ఇంకా చెప్పాలంటే మనవారు తేనీటిప్రియులే. మొత్తానికి ఇవన్నీ కరోనా వేళ దేశంలో దాని తీవ్రత తక్కువగా ఉండడానికి, చావులు కూడా కొంచెం తక్కువ సంఖ్యలోనే ఉండడానికి కారణం అవే అంటున్నారు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) వారు. ఈ వివరాలను సంస్థ నిర్వహించే పత్రిక 'ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్' ఏప్రిల్ సంచికలో ప్రచురించారు. ఇందుకు సంబంధించిన అధ్యయనంలో భారత్, బ్రెజిల్, జోర్డాన్, స్విట్జర్లాండ్, సౌదీ అరేబియా దేశాల శాస్త్రవేత్తలు భాగస్వాములయ్యారు. పాశ్చాత్య దేశాలలో ఎక్కువ సంఖ్యలో సంభవించిన మరణాలకీ, అదే భారత్‌లో మాత్రం తక్కువ



సంఖ్యలో నమోదు కావడానికీ ఆహార సంబంధమైన అలవాట్లు ఎంతవరకు పాత్ర వహించాయి అన్న అంశం మీద ఆ శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు. కరోనా మహమ్మారి చుట్టుముటిన సమయంలో పాశ్చాత్య దేశాలలో మరణాలు విపరీతంగా సంభవించాయి. వాటితో పోలిస్తే మన దేశంలో 5 నుంచి 8 రెట్లు తక్కువగా సంభవించాయి. అయితే భారత్ జనాభా పాశ్చాత్య దేశాల జనాభా కంటే ఎంతో ఎక్కువ. అయినా మరణాలు తక్కువ సంఖ్యలో నమోదైనాయి. కొవిడ్ 19 తీవ్రతను తగ్గించే గుణం భారతీయ ఆహారంలో ఉన్నాయి. కొవిడ్ తీవ్రతను పెంచే సైటోకెన్ స్టార్మ్ వంటి వాటిని మన ఆహారంలోని ద్రవ్యాలు అదుపు చేస్తాయని ట్రాన్సిషనల్ హెల్త్ సైన్సెస్‌లోని బయోమెడికల్ విధాన పరిశోధన కేంద్రం (పశ్చిమ బెంగాల్) వెల్లడించింది. పాశ్చాత్య దేశాలలో మరణాల కంటే మన దేశంలో తక్కువగా ఉండడానికి కూడా అదే కారణం కావచ్చునని కూడా ఆ సంస్థ తన అధ్యయనంలో వెల్లడించింది. ఇక తేనీరు కూడా తనవంతు మంచి పాత్ర నిర్వహించడానికి కారణం– అది సేవించేవారిలో హై డెన్సిటీ లిపోప్రోటీన్స్‌ను స్థిరంగా ఉంచడమే. అంటే మంచి కొలెస్ట్రాల్‌ను క్రమబద్ధం చేస్తుంది. టీలోని కేట్‌చిన్స్ రక్తంలోని ట్రైగ్లిజరాయిడ్స్‌ను తగ్గిస్తాయి. ఇవన్నీ కొవిడ్ నుంచి మనని మనం కాపాడుకోవడానికి ఉపకరించాయి. అల్లం గురించి కూడా శాస్త్రవేత్తలు ఇలాంటి అభిప్రాయాలనే నాడు వ్యక్తీకరించారు. కషాయం తాగడం వల్ల చాలామందికి కరోనా సోకలేదు. సోకినవారు కూడా ఈ కషాయాన్ని తీసుకున్నారు. ★

# అమృత్‌పాల్ కథ అడ్డం తిరిగింది




కేవలం కొన్ని నెలల క్రితమే తుపాకులూ, కత్తులూ, కర్రలూ ధరించిన వందలాది మందితో అజనాలా పోలీస్ స్టేషన్ మీద దాడి చేసి తన అనుచరు డిని విడిపించుకు వెళ్లిన అమృత్‌పాల్ సింగ్ ఇవాళ అస్సాంలోని దిబ్రూగఢ్ జైలులో ఒంటరిగా మిగిలాడు. ఇతడి కంటే ముందే అరెస్టయిన తొమ్మిది మంది అనుచరులను కూడా ఇక్కడికే తీసుకువచ్చారు. ఎంతలో ఎంత మార్పు! వారందరికీ దూరంగా ఒక సెల్‌లో అమృత్‌పాల్ సింగ్‌ను ఉంచారు. జైలు సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉన్నారంటే, ఆఖరికి భోజనం కోసం కూడా అతడిని బయటకు రానీయడం లేదు. అన్నీ సెల్‌లోకే వెళుతున్నాయి.

ఆపరేషన్ బ్లూస్టార్ చర్యలో చనిపోయిన జర్నయిల్ సింగ్ భింద్రెన్‌వాలాను అమృత్‌పాల్ సింగ్ ఆదర్శంగా తీసుకున్నాడు. ఈ నిమిషం వరకు ఆ మౌఢ్యంతోనే ఉన్నాడు కూడా. మార్చి 18 నుంచి పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న అమృత్‌పాల్ మొత్తానికి పంజాబ్‌లోనే, మోగా అనే చోట దొరికాడు. అతడు లొంగిపోయాడని కొందరు, కాదు అరెస్టు చేశామని పోలీసులు చెబుతున్నారు. మోగా జిల్లాలో రోడే అనే చోట ఒక గురుద్వారాలోనే తుది సందేశం ఇచ్చిన అమృత్‌పాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ సందేశంలో తాను దొరికిపోతున్న సంగతిని ధ్వనింపచేశాడని అంతా భావిస్తున్నారు. ఎందుకంటే, 'చేయని నేరానికి అరెస్టవుతున్నాను. ఇది ముగింపు ఏ మాత్రం కాదు' అని అన్నాడని తెలుస్తున్నది. అరెస్టు చేస్తున్న సమయంలోను అతడు పంజాబీలను ఉద్దేశించి ఏదో చెప్పడానికి ప్రయత్నించాడు. ఈ లొంగిపోయే ఘట్టాన్ని కూడా బాగా ప్రచారంలోకి తేవాలని అతడు వ్యూహం పన్నినట్టు చెబుతున్నారు. తద్వారా తన అనుచరులను మళ్లీ కూడగట్టడమే అతని ఉద్దేశం కావచ్చు. తల్వాండిలోని దమ్‌దమ్ సాహెబ్ వద్ద లొంగిపోవాలని ఒకసారి, తరువాత అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంలో లొంగిపోవాలని ఒకసారి ఆయన ఆలోచించాడని కథనాలు వెలువడుతున్నాయి. పరిస్థితులు అనుకూలించక అంతిమంగా రోడెను ఎంచుకోవలసి వచ్చినా, దానిని కూడా తనదే పైచేయి అనిపించుకోవాలని చూశాడు.

రోడెలో అరెస్టు కావడం, వీడియో సందేశంలో చెప్పిన పై మాటలు గమనిస్తే అమృత్‌పాల్‌లో ఇంకా ప్రత్యేక పంజాబ్ మీద ఆశలు పోలేదన్న భావన కల్పించాడనిపిస్తుంది. ఎందుకంటే రోడె భింద్రెన్‌వాలె స్వగ్రామం కావడం విశేషం. ఇంతేనా! వారిస్ పంజాబ్ దె ఉద్యమానికి నాయకత్వం తీసుకున్నది కూడా ఈ గ్రామంలోనే. తాను ఖలిస్తానీ ఉద్యమ సానుభూతి పరుడినని అమృత్‌పాల్ చెప్పుకుంటూ, వారిస్ పంజాబ్ దె ఉద్యమాన్ని సాగించాలని ఆశ పడ్డాడు. దుబాయ్‌లో టాక్సీ డ్రైవర్‌గా పనిచేసుకుంటున్న అమృత్‌పాల్‌ను వేషం మార్చి ఇక్కడకు పంపించారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 23న పంజాబ్‌లోనే అజనాలా పోలీస్ స్టేషన్ మీద దాడి చేసి తన అనుచరుడు లవ్‌ప్రీత్‌సింగ్‌ను విడిపించుకు వెళ్లడంతోనే ఇతని మీద ప్రభుత్వాల కన్ను పడింది. ఇప్పుడు దిబ్రూగఢ్ జైలులో ఇతడి నుంచి చాలా సమాచారం లాగే పని మొదలయింది. ఐఎస్ఐతో సంబంధాలు కలిగి ఉన్నాడన్న ఆరోపణ అందులో ఒకటి. వారిస్ పంజాబ్ దె ఉద్యమం కోసం ఆయుధాలు తేవడానికి యత్నించాడన్న ఆరోపణ కూడా ఉంది. ప్రస్తుతానికి అమృత్‌పాల్ కథ అడ్డం తిరిగిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ★

# జీవనరేఖను మార్చిన లేఖ

**గ్రూప్ 23 లేదా జి 23– రెండేళ్ల క్రితం కాంగ్రెస్ అధిష్టానాన్నీ, దేశ రాజకీయాలనూ ఒక కుదుపు కుదిపిన బృందం. అంతా స్వపక్షీయులే. అపారమైన అనుభవం ఉన్నవారే. పార్టీతో అనుబంధం కలిగినవారే. అందులో ప్రముఖులు గులాం నబి ఆజాద్. పార్టీకి జవసత్వాలు చేకూరడానికి ప్రక్షాళన అవసరమని ఆయన రాసిన లేఖ ఆయన జీవనరేఖను మార్చేసింది. కాంగ్రెస్ పార్టీతో నాలుగు దశాబ్దాలు సాగిన అనుబంధం హఠాత్తుగా తెగిపోయింది. కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తేవాలన్న లక్ష్యంతో లేఖ రాస్తే, బీజేపీ అనుకూలుడిగా ముద్ర పడింది.**




కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో పనిచేస్తున్న పార్టీకి అనుకూలుడినే అయితే, కాంగ్రెస్ పునర్ వైభవం కోసం ఎందుకు పాకులాడతానని ఆజాద్ ప్రశ్నిస్తున్నారు. పార్టీలో, ప్రభుత్వాలలో ఎన్నో పదవులు అలరించిన అనుభవం ఆజాద్‌ది. జమ్ముకశ్మీర్‌కు ముఖ్యమంత్రిగా పనిచేశారు కూడా. ఇవన్నీ మరచిపోయిన అధిష్ఠానం, అంటే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆజాద్‌కు పొగపెట్టారు. కానీ గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవాలని ఆయన అనుకోవడం లేదు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి తనకంటూ ఒక రాజకీయ వేదికను నిర్మించు కున్నారు. కొత్త బాధ్యతను సృష్టించుకున్నారు. గాంధీజీ సిద్ధాంతాన్ని పూర్తిగా ఒంట పట్టించుకున్న ఆజాద్, ఆయన వలెనే ఈ సమయంలో తన స్వరాష్ట్రంలో ఒకనాడు వెల్లివిరిసిన హిందూ ముస్లిం ఐక్యతను తిరిగి సాధించాలని తపన పడుతున్నారు. ఇవన్నీ ఇటీవల ఆయన రాసిన 'ఆజాద్' పుస్తకంలో నమోదు చేశారు.

రాజ్యసభ సభ్యుడిగా పదవీకాలం పూర్తయిన దంటే దానర్థం నేను చిరకాలంగా నమ్ముతున్న గాంధీజీ సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి సమయం దక్కిందని అనుకోవాలి. లేదా ఇక రాజకీయంగా విశ్రాంతి మొదలయిందని అని కూడా అనుకోవచ్చు. కానీ ఇలా అసలు ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేకుండా గడపడం అనేది నా జీవితంలో ఇదే మొదటి సారి అవుతుంది. నేను అఖిల భారత యువజన కాంగ్రెస్‌లో పనిచేస్తున్న కాలం నుంచి ఎంపీగా, ఎమ్మెల్యేగా ఎన్నో బాధ్యతలు నిర్వహించాను. నేను జేకే యూత్ కాంగ్రెస్‌లో పనిచేస్తూనే మాతృసంస్థ పనులతోను తీరిక లేకుండా ఉండేవాడిని. తరువాత నేను యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిని అయ్యాను. అదే సమయంలో అఖిల భారత ముస్లిం యూత్ కాన్ఫరెన్స్‌కు అధ్యక్షుడిగాను పనిచేశాను. ఇది కాంగ్రెస్ అనుబంధ సంస్థ. అలాగే దోడా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాను. అప్పటికి జేకే రాష్ట్రంలో అదే పెద్ద జిల్లా. నేను మంత్రిని అయిన తరువాత కూడా చాలా రాష్ట్రాలకు కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా పనిచేశాను. ఇటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉండగానే అటు ప్రతిపక్ష నేతగా వ్యవహరించాను.

ఈ నేపథ్యమంతా జీ 23 రాసిన లేఖతో మారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆగస్ట్, 2020లో ఆ లేఖను జీ 23 సభ్యులమంతా సోనియా గాంధీకి రాశాం. అదే కాంగ్రెస్‌లో నా తిరోగమనానికి ఆరంభం. పార్టీని పటిష్టం చేయడానికి వ్యవస్థాగత ఎన్నికలు జరపాలని మేం కోరాం. దురదృష్టవశాత్తు ఈ లేఖను ఒక మేలుకొలుపుగా నాయకత్వం స్వీకరించలేదు. మేం కోరినట్టు వ్యవస్థాగతంగా ఎన్నికలు జరపడానికి నాయకత్వం సిద్ధపడలేదు. పైగా రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఆ లేఖ తమ ఆధిపత్యానికి సవాలుగా భావించారు. మా సలహాలను స్వీకరించకపోగా, మమ్మల్ని బీజేపీ అనుకూల శక్తులుగా ముద్ర వేశారు. ఇప్పటికీ నాకు అంతుపట్టని సంగతి అదే. మేం బీజేపీ అను కూలురమే అయితే పార్టీని పటిష్టం చేయాలంటూ సూచనలు ఎందుకు చేస్తాం? జరిగేదేదో జరగనిద్దాం. కాంగ్రెస్ ముక్త భారత్ అన్న నినాదం వీళ్ల హయాంలోనే పూర్తి కానిద్దాం అన్న యోచనతో మిన్నకుండిపోయేవారం కాదా!

ఆ లేఖ రాసిన తరువాత తక్షణమే జరిగిన పరిణామం ఏమిటి అంటే, పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి నాకు ఉద్వాసన పలకడమే. నాలుగు దశాబ్దాల నుంచి నాకు ఉన్న స్టార్ కెంపెయినర్ హోదా నుంచీ తప్పించారు. 1980 నుంచి నాకు ఆ హోదా ఉంది. దానితో నేను పంచాయతీ ఎన్నికల నుంచి, రాష్ట్రస్థాయి ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, ఆఖరికి రాష్ట్రపతి ఎన్నికల వరకు కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారంలో పాల్గొన్నాను. నిజానికి నేను ఎప్పుడూ అధికార పదవులలో ఉండడం కంటే, పార్టీ పనిచేయడానికే ఎక్కువ ఇష్టపడ్డానన్నది నిజం. కానీ అదే పార్టీ పటిష్టం కావాలని ఆకాంక్షించి నందుకు నేను భారీ మూల్యమే చెల్లించవలసి వచ్చింది.

నా రాజ్యసభ పదవీకాలం ఫిబ్రవరి 2021తో ముగిసిపోయింది. మరొకసారి అవకాశం ఇవ్వవల సిందని నేను అధిష్టానాన్ని కోరవచ్చు. కానీ నేను ఆ పని చేయలేదు. నన్ను మళ్లీ నామినేట్ చేయమని సోనియాను కానీ, రాహుల్‌ను కానీ కోరలేదు. ఆ పదవి మళ్లీ వస్తుందని ఆశించనే లేదు. ఎందుకంటే నా స్వరాష్ట్రంలో అసెంబ్లీ రద్దయింది. పైగా అప్పటికే అన్ని పార్టీ పదవుల నుంచి నన్ను తొలగించారు. ఇంకెలా అడుగుతాను! కొందరు జీ 23 సభ్యుల వలెనే ఇతర రాష్ట్రాల నుంచి రాజ్యసభకు వెళ్లవచ్చు నని కూడా నేను అనుకోలేదు. కాబట్టి రాజ్యసభ పదవీకాలం పూర్తయిన తరువాత నేను పూర్తిగా ఇంటికి పరిమితం కావాలి. లేదా ప్రయోజనం ఉన్న కార్యక్రమాన్ని ఆరంభించాలి. ఒక సైన్స్ విద్యార్థిగా నేను లామార్క్ సిద్ధాంతాన్ని విశ్వసిస్తాను. ఏదైనా ఒక పరికరాన్ని నిరుపయోగంగా ఉంచేస్తే అది పనిచేసే సామర్థ్యం కోల్పోతుంది. కాబట్టి పని చేయిస్తూ ఉండాలి. అందుకే గాంధీగారి ఆశయాల మేరకు డెమాక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ పెట్టాను. ఇది పూర్తిగా శాంతి స్థాపనకు, స్వాతంత్ర్యం కోసం, ప్రజాస్వామ్యం కోసం పనిచేస్తుంది. నా విద్యార్థి జీవితమంతా నేను నమ్మినది, ప్రచారం చేసినది ఒకటే, సోదరభావం. నా పార్టీకి ప్రజల నుంచి ఆశించినదాని కంటే ఎక్కువ స్పందనే వచ్చింది. ఈ స్పందన అన్ని మతాల నుంచి రావడం నన్ను సంతోషపరుస్తున్నది. వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా ఈ పార్టీని స్వాగతిస్తున్నారు. జేకే ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా నేను ఎప్పుడూ ఒక విషయం చెబుతూ వచ్చాను. మతం నుంచి, ప్రాంతీయ, కుల భావనల నుంచి మనం స్వేచ్ఛ పొందాలి.

'ఆర్గనైజర్' నుంచి



# అప్పన్న చందనోత్స

**వైసీపీ ప్రభుత్వం హిందు ధర్మం పట్ల చూపుతున్న నిర్లక్ష్యధోరణి హిందువులకు ఆగ్రహం తెప్పిస్తోంది. నాలుగేళ్లుగా హిందువుల పట్ల వ్యతిరేక వైఖరి చూపుతున్న ఈ ప్రభుత్వం అదే నిర్లక్ష ధోరణిని ప్రదర్శిస్తూ, హిందువులను రెచ్చగొడుతోంది. పరమ పవిత్రంగా భావించే సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి చందనోత్సవానికి (స్వామి నిజరూప సందర్శనం) వచ్చిన భక్తులకు తీవ్ర ఆటంకం కలిగించి చోద్యం చూసింది. స్వామి వారి దర్శనాన్ని సైతం ఆదాయవనరుగా పరిగణించి రూ.1,500, రూ.1000 టిక్కెట్లు ధర పెంచి పిండేసింది. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా సరైన ముందస్తు ఏర్పాట్లు చేయలేదు. కిలోమీటర్ల పొడవాటి క్యూలైన్లు, కొండమీద బారుల తీరిన బస్సులు, వాహనాలు, ఎక్కడికక్కడ ఆగిపోయిన ట్రాఫిక్‌తో సింహాచలంలో భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.**

పోలీసులు, రెవిన్యూ, ఇతర ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, వారి వెంట పదుల సంఖ్యలో అనుచర గణం దర్శనానికి ముందువైపు నుంచి వెళ్లడంతో క్యూలైన్‌లు ముందుకు సాగలేదు. కనీసం 4 గంటల సేపు ఆగిపోయిన క్యూలైన్‌లో నిలుచున్న వృద్ధులు, మహిళలు, పిల్లలతో కూడిన భక్తులు తీవ్రంగా అసౌకర్యానికి గురయ్యారు. వారికి కనీసం మంచినీరు కూడా లభించలేదు. తోపులాటలో కొందరు సొమ్మసిల్లి పడిపోయారు. మంచినీరు తాగుతారా? అని అడిగినవారే లేరు. కనీసం వాలంటీర్లు కూడా కనిపించలేదు. తమకు కనీసం తాగునీరు ఇచ్చేవారు లేరని, గంటల తరబడి క్యూలైన్‌లో వేచి ఉన్నామని, స్వామివారి దర్శనం ఎప్పుడు కల్పిస్తారంటూ దర్శనం చేసుకుని వస్తున్న మంత్రులను భక్తులు నిలదీశారు. వారెవరూ భక్తులను పట్టించుకోలేదు. మంత్రి బొత్స సత్యనారాయణ మాటలు భక్తులకు 'పుండు మీద కారం చల్లిన'ట్లు ఉన్నాయి. ఇబ్బందులు పడిన భక్తులకు సాంత్వన కలిగించాల్సింది పోయి 'దేవుడి దర్శనానికి వచ్చినవారు ఎంతసేపైనా నిలుచుని ఉండాల్సిందే' నని అని కసురుకోవడం భక్తులకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లలో ఇదే పరిస్థితి నెలకొంది.


**నిర్వహణ వైఫల్యం**

చందనోత్సవం నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ మాట అనేకన్నా నిర్లక్ష్యం వహించింది అనడం సరైనదని భక్తులు విమర్శిస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో ఇలా జరగలేదని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఇలా జరుగుతుండటం వెనుక తమ పట్ల ప్రదర్శించే నిర్లక్ష్య భావనగా హిందువులు ఆరోపిస్తున్నారు. క్రైస్తవ, ముస్లిం మతాచార్యులకు జీతాలివ్వడం, ప్రార్థనా మందిరాల నిర్మాణాలకు వందల కోట్లు నిధులివ్వడం, హిందువేతర ప్రార్థనామందిరాల అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం, హిందు దేవాలయాలు, విగ్రహాలు, రథాలను అన్యమతస్తులు ధ్వంసం కొనసాగిస్తున్నా ఆపలేకపోవడం, పైగా నిందితులు మతిస్థిమితం లేని వారుగా పేర్కొనడం, నేరస్తులను తప్పించడం, క్రైస్తవ మతంలో మారిన దళితులకు ఎస్సీ హోదా ఇస్తామని తీర్మానించి మతమార్పిడులను ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని హిందువులు, హిందూధర్మ సంస్థలు, భారతీయ జనతా పార్టీ ఆరోపిస్తున్నాయి.

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామికి దేహంపై ఏడాది మొత్తం పూసిన చందనాన్ని వైశాఖ శుక్ల పక్ష తదియ నాడు తొలగించి కల్పించే స్వామివారి నిజరూప దర్శనం (చందనోత్సవం) గొప్ప ఉత్సవం. ఈ నిజరూపదర్శనం కోసం ఉత్తరాంధ్ర నుంచే కాక రెండు తెలుగు రాష్ట్రాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ నుంచి భక్తులు విశేషంగా తరలివస్తారు.

ఈ ఏడాది కూడా లక్షలాది మంది వేకువజాము నుంచే దర్శనానికి వరుస కట్టారు. దర్శనానికి దేవస్థానం ఉచిత, రూ.300, రూ.1,000, రూ.1,500 టిక్కెట్లు జారీ చేసింది. ఈసారి అంతరాలయ దర్శనం పేరుతో రూ.1,500 టిక్కెట్లు ప్రవేశపెట్టారు. క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయి కిలోమీటర్ల దూరానికి విస్తరించాయి. అయితే క్యూలైన్లు ఏమాత్రం కదలలేదు. భక్తులు గంటల తరబడి ఎలా ఉన్నవారు అలాగే నిలుచుండిపోయారు. ఉచిత, రూ.300 టికెట్లు తీసుకున్న భక్తులు సుమారు పది కి.మీ. పొడవున క్యూలైన్లలో నడవాల్సి వచ్చింది. రూ.1,500 టిక్కెట్‌లు కలిగిన వీవీఐపీలు కూడా కనీసం 5 గంటలు వేచి ఉండాల్సి వచ్చింది. ఇన్చార్జి ఈవో త్రినాథరావు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఆజాద్, ప్రొటోకాల్ దర్శనాలకే ప్రాధాన్యం ఇవ్వడంతో సామాన్య భక్తులు నరకం చూశారు.

ఇదిలా ఉంటే కలెక్టర్, పోలీస్ కమిషనర్ వీవీఐపీల ప్రొటోకాల్ పేరుతో పదేపదే అంతరాలయంలోకి వెళ్లడం, వైసీపీ ప్రజాప్రతినిధులు, పోలీసు, రెవిన్యూ అధికారులు, మరోపక్క ప్రభుత్వ సిబ్బంది వారి కుటుంబాలు, వేలాది మంది అడ్డగోలుగా స్వామివారి దర్శనం చేసుకోవడం జరిగిపోతోంది. కళ్లముందు నుంచే వారు లోపలికి వెళ్లడం, దర్శనం చేసుకుని తాపీగా రావడం ఇవన్నీ భక్తులు గమనించారు. ఇవికాక పోలీసులు వారి బంధుమిత్రులను తీసుకొచ్చి లైన్లలో కలుపుతున్నారు. ఉదయం నుంచి అయిదారు గంటలు క్యూలైన్లో వేచి ఉన్న తమకు కనీసం మంచి నీరు కూడా ఇవ్వకపోవడంతో భక్తులు అలసిపోయారు. మధ్యలో దూరిపోయిన వారితో క్యూలైన్లు బిగుసుకుపోయి లోపలున్నవారికి ఊపిరాడలేదు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో చాలామందికి గాయాలయ్యాయి. కొందరు స్పృహ తప్పి పడిపోయారు. క్యూలైన్లో ఉండలేని వారంతా బయటికి వెళ్లిపోయారు.



**వెల్లూరు జయప్రకాష్ నారాయణ**
చైర్మన్, సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు,
కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ




# ...వంలో నిర్లక్ష్య 'గంధం'

**మంత్రులకు నిరసన సెగ**

ఇలా గంటల తరబడి క్యూలైన్లలో ఇబ్బంది పడుతున్న భక్తులు, తమకు కనిపించిన మంత్రుల ముందు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. సకాలంలో దర్శనం కాకపోవడం, వీవీఐపీలకు పెద్దపీట వేయడం, సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో మంత్రులపై, అధికారులపై భక్తులు విరుచుకుపడ్డారు. మంత్రులు బొత్స సత్యనారాయణ, కొట్టు సత్య నారాయణ, కలెక్టర్ మల్లికార్జున, సీపీ త్రివిక్రమవర్మ క్యూలైన్ల వద్దకు వచ్చినప్పుడు భక్తులు, 'మంత్రులు డౌన్... డౌన్', 'కలెక్టర్ డౌన్.... డౌన్', 'సీపీ డౌన్. డౌన్, 'ఈవో డౌన్... డౌన్' అని నినాదాలు చేశారు. గంటల కొద్దీ క్యూలో నిల్చొంటే కనీసం మంచినీరు కూడా ఇవ్వ లేరా?అని బొత్సను నిలదీశారు. దర్శనం అనంతరం మళ్లీ ఆయన అటు వైపు రాగా మరోసారి నిరసన వ్యక్తం చేశారు. శాపనార్థాలు పెట్టారు. మంత్రి కొట్టుతో వాగ్వాదానికి దిగారు. ఉదయం పదిన్నర గంటల సమయంలో గాలి గోపురం వద్ద భక్తులను అనుమతించేందుకు పోలీసులు గేటు తీయడంతో ఒక్కసారిగా భక్తులు తోసుకుంటూ ముందుకు కదిలే ప్రయత్నం చేశారు. పోలీసులు భక్తులను తోసేసి, కొట్టి దురుసుగా ప్రవర్తించారు. భక్తులు ఎదురుతిరిగ్గానే పరిస్థితి విషమించిందని తెలుసుకున్న అధికారులు అంతరాలయ దర్శనం తీసేసి నీలాద్రి మండపం నుంచే దర్శనం చేయించి వెనక్కి పంపేశారు. దీనిపై భక్తులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసి శాపనార్థాలు పెట్టారు.

**అన్ని టిక్కెట్లు ఎలా వచ్చాయ్?**

వైసీపీ ప్రభుత్వం హిందూ ఆలయాలను ఆదాయ వనరులుగా చూస్తోంది. అన్ని ఆలయాల్లో దైవదర్శనానికి టిక్కెట్లు పెంచేసిన ప్రభుత్వం ఇప్పుడు సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనానికి సైతం డబ్బు వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ సారి అంతరాలయ దర్శనం చేసుకునేలా రూ. 1,500 ధర గల వీవీఐపీ టికెట్లు ఐదు వేలు ముద్రించామని కలెక్టర్ ప్రకటించారు. అయితే విచిత్రంగా ఈ వీవీఐపీ లైన్లో 20 వేల మందికి పైగా టికెట్లు తీసు కొచ్చారు. ఇన్ని ఎలా వచ్చాయో అధికారులు పెదవి విప్పడంలేదు. పైగా ఈ టికెట్లకు ఆన్‌లైన్‌లో కాకుండా నేరుగా నగదు వసూలు చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ద్వారకా తిరుమల దేవస్థానం ఈవో త్రినాథరావు ప్రస్తుతం సింహాచలం దేవస్థానం ఇన్చార్జి ఈవోగా ఉన్నారు. ఆయనకు ఇక్కడ పనిచేయడం ఇష్టం లేదంటున్నారు. ఆ విషయం ప్రభుత్వానికి చెప్పినా ఇంత పెద్ద దేవా లయానికి రెగ్యులర్ ఈవోను నియమించ కుండా కాలక్షేపం చేస్తోంది. చంద నోత్సవానికి చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా ఆజాద్‌ను నియమించారు. రెవెన్యూ, పోలీసు అధికారులు వీరిద్దరినీ డమ్మీగాచేసి అంతా తమ చెప్పు చేతుల్లోకి తీసుకున్నారు.



స్వరూపానందేంద్ర సరస్వతి

భక్తులకు ఉచిత రవా ణా సదుపాయం కల్పిం చినా బస్సులు సక్రమంగా నడపలేదు. కొండమీదకు వేల సంఖ్యలో వ్యక్తిగత వాహనాలకు పాస్‌లు ఇచ్చేశారు. అలా ఒకేసారి పెద్ద సంఖ్యలో వాహనాలు రావడంతో ఘాట్‌రోడ్డులో ఉదయం 9 గంటలకే ట్రాఫిక్ స్తంభించిపోయింది.

అప్పటి నుంచి ఈ సమస్యను రాత్రి తొమ్మిది గంటల వరకు పోలీసులు పరిష్కరించ లేదు. బస్సులు ముందుకు కదలకపోవడంతో భక్తులు దిగి కాలినడకన దర్శనాలకు వెళ్లారు. ఈ మార్గంలో ఇసుకేస్తే రాలనంతగా జనం చేరారు. చంద నోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు మండిపడ్డారు. ఆరు నెలలుగా ఈవోను ఎందుకు నియమించలేదు? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హిందూ ఆలయాల పట్ల ద్వేషభావం, చిన్నచూపు కారణంగా ఈ ఉత్సవాన్ని జరపడంలో ఉత్సాహం చూపించలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

**దేవుడిని దూరం చేసే కుట్ర: 'స్వరూపానంద'**

చందనోత్సవం నిర్వహణ తీరుపట్ల శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు దేవుడిని దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. స్వామివారి నిజరూప దర్శనం కోసం వచ్చిన ఆయన, భక్తుల ఇబ్బందులు, ఉత్సవ లోపభూయిష్ట ఏర్పాట్లను స్వయంగా చూసి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'అప్పన్న పేదల దేవుడు. ఆయనని వివిఐపీలకే పరిమితం చేసి సామాన్య భక్తులను ఇబ్బంది పెట్టారు. గర్భాలయం, క్యూలైన్లలో పోలీసుల జులుం పెరిగి పోయిందన్నారు. ఇది వరస్ట్ చందనోత్సవం. భక్తులకు దేవుడిని దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

భక్తుల కళ్ల వెంబడి నీళ్లు వస్తున్నాయి. దర్శనానికి ఎందుకు వచ్చానా? అని బాధపడు తున్నారు. ఇంత పెద్ద దేవస్థానానికి ఆరు నెలలుగా ఈవో లేకపోవడం అత్యంత దారుణమన్నారు. అంతరాలయాన్ని చూస్తే భయమేసిందని. ఆచారం, సంప్రదాయం లేకుండా పోయింది. సింహాచలం క్షేత్ర చరిత్రలోనే ఇది దుర్దినం' అని మండిపడ్డారు.

**దృష్టి మళ్లింపు నాటకం**

కాగా, 'రాష్ట్రంలో హిందూ వ్యతిరేక కార్యకలా పాలతో వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. దీని నుంచి ప్రజల దృష్టిని మరల్చేం దుకే శారదాపీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహ నాటకం ఆడుతున్నారు" అని సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద ఓ ప్రకటనలో విమర్శించారు. మతమార్పిడులు ప్రోత్సహించే విధంగా వైసీపీ ప్రభుత్వం ప్రవర్తించినా పట్టించుకోని ఆయన.. ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ★

# హితబోధకుడు కుంభకర్ణుడు

ఆరు మాసాలకు ఒకసారి మాత్రమే కుంభకర్ణుడు మేల్కొంటాడనే విషయం మాత్రమే మనకు తెలుసు. కానీ ఆయనలోనూ మంచిచెడుల విచక్షణ ఉందని రామాయణగాథ చెబుతోంది. రావణుడు సీతమ్మను చెరపట్టడం తప్పని చెప్పిన వారిలో విభీషణుడితో పాటు అతని అన్న కుంభకర్ణుడూ ఉన్నాడు. అన్న రావణుడికి హితబోధ చేయాలని పరిపరి విధాల ప్రయత్నించాడు. బ్రహ్మ శాపం కారణంగా ఆరు నెలలు నిద్రించవలసిన కుంభకర్ణుడు యుద్ధరంగంలో రామలక్ష్మణులను ఎదుర్కొనేందుకు రావణుడు ముందే మేలుకొల్పు పాడించాడు. అంతఃపురానికి చేరుకున్న తమ్ముడికి రావణుడు యుద్ధ పరిస్థితిని వివరించి కదనానికి కదలమని కోరగా, 'అన్నయ్యా! ఏదన్నా ఒక పని చేసేముందు ఆలోచించాలి. సీతని అపహరించే ముందు ఎవరితోనైనా ఆలోచన చేశావా? ఒక్కడివే ఎవరితో చెప్పకుండా వెళ్లి తీసుకొచ్చావు. ఇప్పుడది ఉపద్రవం అయ్యి కూర్చుంది. నీకు చెప్పగలిగేంత వాడిని కాదు కానీ, నీకన్నా అవతలివాడి పౌరుష పరాక్రమాలు ఎక్కువ అనుకున్నప్పుడు సంధి చేసుకోవాలి. సమానుడు లేదా తక్కువ శక్తి కలిగిన వాడైతేనే యుద్ధం చెయ్యాలి' అని విభీషణుడు చెబితే ఆయనని రాజ్యం నుండి బయటకి పంపించేశావు. ఇప్పుడు అందరూ మరణించిన తరువాత నన్ను నిద్రలేపి యుద్ధానికి వెళ్ళమంటున్నావు. నీ మంత్రులలో ఎవరూ నీకు మంచి చెప్పరా? నీ ముఖప్రీతి కోసం మాట్లాడుతూ ఉంటారా? వచ్చే ఉపద్రవాన్ని కనిపెట్టి సలహా ఇవ్వగలిగిన మంత్రులు లేరా? ఏమి రాజ్యపాలన చేస్తున్నావన్నయ్యా నువ్వు' అని కుంభకర్ణుడు నిలదీశాడు.

ఆ మాటలకి కోపగించిన రావణుడు 'నేను తప్పే చేశాను అనుకో. దానిని దిద్దుబాటు చేసేందుకే నిన్ను నిద్రలేపించాను తప్ప, నా లోపాలను ఎత్తి చూపమని కాదు. ఉపకారం చెయ్యగలిగితే రామ లక్ష్మణులని సంహరించు, లేదా వెళ్లి పడుకో. కానీ ఇవ్వాల్టితో నీకు నాకు ఉన్న అనుబంధం తెగి పోతుంది' అని రావణుడు నిష్ఠురమాడాడు. దానికి కుంభకర్ణుడు 'ఎందుకన్నయ్యా అంత బెంగ పెట్టుకుంటావు? నీకు ఉపకారం చేయకపోతే నేనుండి ఏం ప్రయోజనం? యుద్ధరంగానికి వెళ్లి ఆ రాముడిని సంహరిస్తాను' అని చెప్పాడు.

కుంభకర్ణుడు ఆరు మాసాలకు ఒకసారి నిద్ర మేల్కొని, ఆ రోజంతా సుష్టుగా తిని మళ్లీ నిద్రపోతాడు. అందుకు కారణాలు ఉన్నాయి. వరం కోరుకునే సమయంలో సరస్వతీదేవి అతడి నాలుక మీద చేరి 'నిద్ర' అని అనిపించిందని ఒక కథనం కాగా, విభీషణుడు స్వయంగా రామలక్ష్మణులకు చెప్పిన కారణం మరోటి ఉంది. కుంభకర్ణుడు పుట్టినప్పటి నుంచి 'ఆకలి' అంటూ దేశం మీద పడి మనుషులను, జంతువులను తినేవాడట. అతని తీరును చూసి తల్లడిల్లిన ఇంద్రాదులు అతనిని బ్రహ్మ దగ్గరికి తీసుకొచ్చారు. కుంభకర్ణుడిని చూడగానే ఉలిక్కిపడిన బ్రహ్మ 'నువ్వు వెంటనే భూమి మీద పడి చచ్చినట్టు నిద్రపో' శపించాడట. అందుకు లోకమంతా సంతోషించినా, రావణుడికి బాధ కలిగింది. అప్పుడాయన బ్రహ్మతో 'అదేమిటి తాతా! అలా శపించావు? వాడు నీకు మునిమనవడు. అలా నిద్రపోమంటే ఎలా? కొన్నాళ్లయినా లేచేటట్టు ఏర్పాటు చెయ్యి' అని అడిగాడు. అప్పుడు బ్రహ్మ... 'ఆరు నెలలు నిద్రించిన తరువాత ఒక్క రోజే మేల్కొంటాడు. ఆనాడే ఆరు నెలల తిండిని ఆరగించి మళ్లీ నిద్రపోతాడు' అన్నాడు. 'రామా! ఈరోజు మా అన్న రావణుడు వాడిని యుద్ధం కోసం నిద్రలేపాడు. వాడితో యుద్ధం అంటే సామాన్యమైన విషయం కాదు' అని విభీషణుడు వివరించాడు.

అటు 'కుంభకర్ణా! నీకు తోడుగా అసంఖ్యాకమైన రాక్షస సైన్యాన్ని తీసుకొని వెళ్లు' అంటూ రావణుడు తమ్ముడి మెడలో మాల వేశాడు. కొన్ని లక్షల సైన్యం అనుసరించగా, కుంభకర్ణుడు శూలాన్ని పట్టుకుని యుద్ధానికి బయలు దేరాడు. దారి మధ్యలో అనేక అపశకునాలు ఎదురయ్యాయి. అయినా బెదరలేదు. నిప్పు కణికలవంటి కళ్లతో, భయంకరమైన

ఆధ్యాత్మికం

❄ 'మొక్క'బడి ❄

# పేను కొరుకుడుకు దివ్యౌషధం నేపాళం గింజలు



అడవి ఆముదాన్ని కొండ ఆముదం, నేపాళం అని కూడా అంటారు. ఇది జముదు కుటుంబానికి చెందినది. ఈ మొక్క ఎక్కువగా అమెరికన్ ఉష్ణ మండలంలో ఎక్కువగా మెక్సికో, మధ్య అమెరికాలో పెరుగుతుంది. ఇది కొన్ని ప్రాంతాల్లో సహజ సిద్ధంగా నిలిచి ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉష్ణ మండల, ఉప ఉష్ణమండల ప్రాంతాలలో దీనిని అత్యధికంగా సాగు చేస్తారు.

లక్షణాలు

ఈ అడవి ఆముదం చెట్టు సంవత్సరాల తరబడి జీవిస్తుంది. ఇది సుమారు 5 మీటర్ల ఎత్తు పెరుగుతుంది. తినడానికి పనికిరాని ఈ చెట్లను తోటలలో, పొలాలలో జంతువుల నుంచి రక్షణకు కంచెగా పెంచుతారు. లేత ఆకుపచ్చ రంగులో ఉండే వీటి ఆకులు 8 నుంచి 15 సెంటీమీటర్ల పొడవు ఉంటాయి. ఈ చెట్టు ఆకు కాడ వద్ద హృదయాకృతిలో ఉండి 3 గదులుగా హస్తాకారంలో ముందుకు పొడుచుకొని వచ్చి ఉంటుంది. ఈ చెట్టు పుష్ప గుచ్ఛాలు ప్రత్యేకంగా గుబురుగా ఆకుపచ్చ, పసుపు కలసిన రంగులో ఉంటాయి.

వీటి విత్తనాలలో 27-40% వరకు నూనె గుణం కలిగి వుంటుంది. సాధారణంగా, ఆకులు ఆకుపచ్చ, లేత ఆకుపచ్చ రంగులో కనిపిస్తాయి. మగ పుష్పాలు, ఆడపుష్పాలు ఒకే పుష్ప గుచ్ఛంపై



కంఠధ్వనితో పిడుగులు వంటి అడుగు దెబ్బలతో కుంభకర్ణుడు యుద్ధభూమిలో ప్రవేశించాడు. ఘోర స్వరూపుడైన అతడిని చూచి కపిసేన చెల్లాచెదరైంది.

అంగదుడు నీల, కుముద, గవాక్షాదులను చూచి, 'మీరందరు మహావీరులే? ప్రాణాలొడ్డి పోరాడడానికి వచ్చారే? శత్రువు రూపాన్ని చూడగానే పారిపోతున్నారా? ఎంత అవమానం?' అంటూ వానర వీరులందరినీ ఉత్సాహ పరచాడు కుంభకర్ణుడు. వారందరూ ధైర్యం తెచ్చుకొని మహావృక్షాలతో, పర్వతాలతో కుంభకర్ణునిపైబడ్డారు. అవి ఆయన శరీరానికి తాకి, ఆ దేహబలానికి చూర్ణమైపోయాయి. ఆ దానవుడు ఆగ్రహంతో గరుత్మంతుడు పాములను భక్షించునట్లు వేలాది కపులను నమిలి మింగసాగాడు. దాంతో ప్రాణాలను దక్కించుకోదలచి వానరసేనలు చెల్లాచెదరయ్యే సమయంలో మహావీరుడు ఆంజనేయుడు అనేక వృక్షాలను, పర్వత శిఖరాలను కుంభకర్ణునిపై ఎడతెరపి లేకుండా ప్రయోగించాడు. కుంభకర్ణుడు వాటిని తన శూలంతో తునాతునకలు చేశాడు. నీలుడు మరొక పర్వత శిఖరాన్ని కుంభకర్ణునిపై ప్రయోగించగా, రాక్షసుడు తన పిడికిలి దెబ్బతో దానిని చూర్ణం చేశాడు. నీలునితోపాటు శరభ,గవాక్ష,గంధమాదన, రుషభులు చెట్లు, కొండలు, రాళ్లు, పిడికిలి దెబ్బలతో రాక్షసునిపై ప్రయోగించగా, అవన్నీ రాక్షసునికి ఈగ వాలినట్లు అనిపించాయి. అతడు వానర వీరులను రెండు చేతుల నడుమ ఒత్తి, ముష్టి దెబ్బలతో పొడిచి, మోకాలుతో అదిమి, చేతితో కొట్టగా వారు నెత్తురు కక్కుతూ నేలబడ్డారు. మూర్ఛిల్లిన సుగ్రీవుడిని కుంభకర్ణుడు తన భుజం మీద వేసుకొని లంకదారి పట్టగా స్పృహ వచ్చిన సుగ్రీవుడు ఆతని ముక్కు చెవులు కొరికి, తప్పించుకొని శ్రీరాముని సమీపంలో వాలాడు.

లక్ష్మణుడు కుంభకర్ణుని ఎదుర్కొని, ఏడు భయంకరమైన బాణాలతో కొట్టాడు. వాటి దెబ్బలను లెక్కపెట్టని కుంభకర్ణుడు రామునివైపు ఒక కొండశిఖరాన్ని విసరగా, రాముడు దానిని ఏడు బాణాలతో పొడి చేశాడు. శ్రీరాముడు తన వింటి నారిని భయంకరంగా ధ్వనింపజేస్తూ, 'రాక్షసవీరా! నేను రాముడిని, ధనుర్బాణహస్తుడినై నీకెదురుగా వచ్చాను. నిన్ను యమపురికి పంపడానికి సిద్ధంగా ఉన్నాను' అన్నాడు. ఆ మాటలకు కుంభకర్ణుడు నవ్వి, 'రామా! నేను నీ చేతిలో హతులైన వాలి, ఖర, విరాధ, కబంధాది సామాన్య వీరుల వంటి వాడిని కాను. దేవగంధర్వాదులకే భయంకరుడనైన కుంభకర్ణుడిని. ప్రాణాంతకమైన ముద్గరాన్ని చేతబట్టి నిలుచున్నాను. ముందు నీ పరాక్రమాన్ని కొంత పరీక్షించి తరువాత నిన్ను మింగివేస్తాను' అని గర్జించాడు.

రాముడు వేస్తున్న బాణాలను తన ముద్గరంతో ఎదుర్కొంటూ, వానరులను భయ కంపితులను చేశాడు. అతను సామాన్య శస్త్రాలకు లొంగడని గ్రహించిన శ్రీరాముడు వాయువ్యాస్త్రాన్ని ప్రయోగించి ఒక చేతిని నరికివేశాడు. రాక్షసుడు మరొక చేతితో వృక్షాన్ని ధరించి ముందుకు రాగా, రాముడు ఐంద్రాన్ని ప్రయోగించి, ఆ చేతిని కూడా నరికి వేశాడు. అయినా కుంభకర్ణుడు రాముని పైబడటానికి దూసుకు రాసాగాడు.

రాముడు రెండు అర్ధ చంద్రాకార బాణాలతో ఆ అసురుని రెండు కాళ్లను విరగ్గొట్టాడు. వజ్రాయుధంలా కఠినం, వాయువులా వేగవంతం, అగ్నిజ్వాలలా మండుతున్న ఐంద్రాస్త్రాన్ని శ్రీరాముడు ప్రయోగించగా, అది ఆ రాక్షసుని శిరస్సును నేలరాల్చింది. మహాబలశాలి కుంభకర్ణుడు మరణ వార్త విని రావణుడు చలించిపోయాడు.

కుంభకర్ణుడు ఆరునెలల నిద్ర మధ్యలో లేస్తే చనిపోతాడని తెలిసి కూడా తన స్వార్థం కోసం సోదరుడిని ముందుగా నిద్రలేపి అతడిని చేజేతులా బలి చేసినందుకు కుమిలిపోతాడు. రామాయణంలో కుంభకర్ణుని పాత్ర కొద్దిగానే అయినా రసవత్తరం, ఆసక్తిదాయకం. ★

ఏర్పడి ఉంటాయి. వీటి ఆకులు 6.1–23.1 మి.మీ వరకు పెరుగుతాయి. పండ్లు శీతాకాలంలో ఉత్పత్తి అవుతాయి. మట్టి తేమ, ఉష్ణోగ్రతలు రెండూ గణనీయంగా ఉంటే సంవత్సరంలో అనేక పంటలు ఉండవచ్చు.

అడవి ఆముదం చెట్టు ఆకులను గింజలు, నూనెను పలు రోగాల నివారణ కొరకు (పుండ్లు, గాయాలు, చర్మ వ్యాధులు) ఆయుర్వేద వైద్యంలో ఉపయోగిస్తారు. తలమీద, గడ్డంలోనూ పేను కొరుకుడు వచ్చి పాయలు పాయలుగా.. గుండ్రటి బిళ్లలుగా జుట్టు ఊడిపోయి వికారమైన మచ్చలు పడినపుడు నేపాళం గింజలను అరగదీసి నిమ్మ రసంలో కలిపి ఆ గంధాన్ని పెడితే ముందు కొంచెం పొక్కినట్లుగా అవుతుంది కానీ ఆ తర్వాత నెమ్మదిగా అక్కడ వెంట్రుకలు పెరుగుతాయి. అంతేకాదు, వీటి పుల్లలతో పళ్లు తోముకుంటే నోటి దుర్వాసన, పళ్ల చిగుళ్లనుంచి రక్తం కారటం ఆగి, పళ్లు దృఢంగా ఉంటాయి. వీటి నూనెను జీవన ఇంధనంగా, జెట్ ఇంధనంగా వాడుతున్నారు. ★

❄ తాత్వి'కత' ❄

# ఎవరు గొప్ప...!!



ఒకానొకప్పుడు గొప్ప అనే విషయమై అయిదు వేళ్ల మధ్య వాదోపవాదాలు జరిగాయి.

ముందుగా బొటనవేలు గొప్పలు పోయింది. నేను లేకుంటే ఒక్క పనీ జరగదని అహంకారంతో మాట్లాడింది. అప్పుడు చూపుడు వేలు 'ఎవరినైనా చూపాలంటే మనిషి నన్నే ఉపయోగిస్తాడు... కనుక నేనే గొప్ప' అని చెప్పింది.

ఈ ఇద్దరి మాటలూ విన్న మధ్యవేలు ఊరుకుంటుందా....! 'అబ్బే మీ నలుగురికన్నా నేనే పొడుగు. మీరెవరూ నన్నందుకోలేరు. నేనే గొప్ప' అని విర్రవీగింది.

ఉంగరం వేలు ఎందుకు ఊరుకుంటుంది? 'నా పేరే ఉంగరం వేలు. బంగారమైనా వెండిదైనా ఉంగరం నాకే తొడుగుతారు తప్ప మీకెవరికీ కాదు. దీనినిబట్టే నా వేలు గొప్పతనం తెలుసుకోండి' అని పెద్దగా నవ్వింది?

ఇలా నాలుగు వేళ్లు తమ తమ గొప్పలు చెప్పుకున్న తర్వాత చిటికెన వేలుకి ఏం చెప్పాలో తెలీక మనసులోనే కుమిలిపోయింది. 'దేవా! నేనెందుకు పనికిరానా?' అని అనుకుంది.

దేవుడు చిటికెన వేలుతో 'ఇదిగో చూడు. నువ్వేమీ బాధపడకు. వాళ్లందరికీ లభించని అదృష్టం నీకుంది. దేవుడికో పెద్దలకో నమస్కారం పెడుతున్నప్పుడు ముందుగా కనిపించేది చిటికెన వేలే. అది చాలదా నీకు కలిగిన అదృష్టం?' అని అనడంతో చిటికెన వేలు సంతోషపడింది. ★




# వరాహమిహిర

19

"విద్య పట్ల నీకున్న శ్రద్ధ నన్ను ఆనంద పరుస్తున్నది. ప్రయాణంలోనే చదువుకొనవచ్చును. ప్రయాణం కూడా నదిలో పడవ మీదనే కాబట్టి నీకు పాఠం చెప్పడం కూడా సులభమే" అన్నారు గ్రీకు గురువుగారు.

మిహిరుడు తాము వెళ్లబోయే ప్రాంతపు వివరాలు తెలుసుకున్నాడు. ఇంటికి వెళ్లి హెలీనాకు చెప్పి, మరునాటి నుంచి కొన్ని రోజుల పాటు తానుండనని చెప్పాడు.


"మీరు వెళుతున్న చోటుకి దగ్గరలోనే ఈజిప్టు పాలకుల సమాధులున్నాయి. మీ గురువులు వారి పని చూసుకుంటున్న సమయంలో మీరు వాటిని దర్శించవచ్చును. ఈజిప్టువాసులు వాటి గురించి రాయవలసి వస్తే మేర్ అని రాస్తారు."

ఈజిప్టు వారి భాష వేరు, గ్రీకు భాష వేరు. మిహిరుడు మేర్ అని పలకడం నేర్చుకున్నాడు.

"మీకు కష్టం కాదు. గ్రీకు భాషలో పిరమిడ్లు అనే పిలిచే ఆ కట్టడాల దగ్గర నిత్యపూజల కోసం పురోహితులు కూడా ఉంటారు. వారిలో కొందరికి గ్రీకు భాషతో పరిచయముండవచ్చును. కొంత ధనమిచ్చినట్టయితే వారు మీకు అక్కడి విశేషాలన్నీ చూపించి, వివరించి చెప్పగలరు" అంది.

* * *

ఉత్తర వాహిని అయిన నైలు నదిలో ఎగువకు ప్రయాణించడం మిహిరుడికి ఆహ్లాదకరంగా ఉంది. పడవ దిగిన తర్వాత గురువు నగరములోనికి దారి తీయగా, పడవ సరంగు మిహిరుని పిరమిడ్ల వద్దకు



పాలంకి సత్య

తీసికొని వెళ్లాడు.ఆ కట్టడాల ఎత్తూ, వైశాల్యమూ చూసిన మిహిరునికి కళ్లు తిరిగినట్లనిపించింది. మరణించిన వారి కోసం ఇంతటి మహోన్నత భవన సముదాయమా? అనిపించింది.

అనేక రసాయనాలతో, నూనెలతో మరణించిన పాలకుని శరీరం నశించిపోకుండా చేసి, ఒకరాతి పెట్టెలో ఉంచారు. మరణించిన తరువాత కూడా అతని ఉపయోగం కోసం వస్త్రాలు, నగలు, ఆహార పదార్థాలు ఆ పెట్టెలలోనే ఉంచుతారు. ఒకవైపు చిన్న దేవాలయం వంటిది ఉన్నది. తానక్కడ ఆరాధన చేస్తాననీ, తనను 'క' పురోహితుడంటారనీ పూజారి తెలిపాడు.

'క' అన్నమాటకు అర్థమేమిటి?"

"మానవుడు మరణించినా ఆత్మ మరణించదు. ఆత్మను మేము 'క' అని అంటాము. శరీరం అనిత్యమైనా ఆత్మ నిత్యం. అందుకే మానవుడు మరణించినా 'క' జీవించి ఉంటుంది. ఆ 'క' కోసం ఏర్పాటు చేయాలి కదా! అందుకే 'క' కోసం మృతుల శరీరాలను జాగ్రత్త పరచి, నివసించడానికి భవనం, ఆహార, వస్త్ర, ఆభరణాలూ సమకూర్చడం సంప్రదాయం. కానీ ఇది రాజ్యాధినేతలకూ, సంపన్నులకూ మాత్రమే సాధ్యమైన పని."

"మిగిలిన 'క'ల మాటేమిటి?" అని మిహిరుడడిగే లోగానే పూజారి "ఆహార, వస్త్రాభరణాలే కాదు. వారికి సేవకులు కూడా అవసరమే కదా! దేవతలను పూజించి, నియమబద్ధంగా పరిచారికులను బలి ఇచ్చినట్టయితే, రాజులు మరణానంతరం కూడా సుఖంగా జీవించగలరు. మహారాజు జీవించి ఉన్నప్పుడే తన మరణానంతర జీవితానికి కావలసిన ఏర్పాటు చేసి కొనేవారు. వంశపారంపర్యంగా ఆరాధన చేసేందుకు మా వంటి వారిని నియమించేవారు".

పూజారి ఇంకా వివరంగా చెప్పసాగాడు. కానీ వరాహమిహిరుని బుర్రకు అవేమీ ఎక్కలేదు. ఆత్మ నిత్యమనే వారు, ఆత్మ లేదనేవారు, ఆత్మ మార్పు చెందుతుందనేవారు ఉన్నారు. ఆత్మ శరీరాన్నే అంటి పెట్టుకుని ఉంటుందనే ధర్మం కూడా ఉన్నదా? ఉండవచ్చును! ఎవరి నమ్మకం వారిది. కానీ ఆత్మకు సౌకర్యాలు కల్పించడానికి నరబలులా? భరత ఖండంలో నరబలి అక్కడక్కడ, అప్పుడప్పుడు జరుగుతుందని వినికిడి. కానీ అది తామస పూజా భాగమే కానీ సర్వులకూ సమ్మతమైనది కాదు. అందునా మహారాజు తన ప్రయోజనం కోసం సేవకులను బలి చేయడమా? భారతీయ పాలకులెన్నటికీ ఈ అకార్యానికి పాల్పడరు. అందునా తన మిత్రుడు, విక్రమాదిత్యుడు... మిహిరుని ఆలోచనలు తన స్నేహితునిపైకి, తన జననీ, జనకులపైకి, ఆపైన తన ప్రియసతి ఖనా పైకి, చివరగా కుమారుడు పృథుయశస్సు పైకి పోయి, పుత్ర గాత్ర పరిష్వంగ సుఖం దగ్గర నిలిచి పోయినాయి.

* * *

విక్రమాదిత్యుడు రాచకార్యాలు ముగించి, ఆపైన కవిత్వ శ్రవణం చేసి, మందిరానికి తిరిగి వచ్చాడు. పట్టమహిషి ఎదురొచ్చి, అర్ఘ్యపాద్యములిచ్చి లోనికి తీసికొని వెళ్లింది.

"మహాప్రభువులు మహదానందంగా ఉన్నారు!"

"రాజు తన మనసులోని భావాలను ముఖం మీద కనిపించనివ్వ రాదన్నది రాజనీతి. నీ దగ్గర మాత్రం ఆ రాజనీతిని పాటించడంలో అశక్తుణ్ణి వీరా!"

"ఆ మాటకేమి కానీ, ప్రభువుల సంతోషానికి కారణమేమిటి?"

"నీవే!"

"నేనా? అయితే కృతార్థురాలిని. ఏ విధంగా మీకు ఆనందమీయగలిగినాను"?

"ఘటకర్పరుడనే కవిని నా ఆస్థానానికి సంపాదించినావు!"

"మీరు ఉత్తమ రత్నపరీక్షకులు. అతడు రచించిన సందేశ కావ్యం మీకు పంపిన తర్వాత అతనిని ఆస్థాన కవిగా నియమించమని మీరు వార్త పంపినారు. ఉజ్జయినికి తిరిగివచ్చిన తర్వాత కవి కులగురువు

చేత ప్రియుడు ప్రేయసికి పంపిన సందేశమే ఇతివృత్తంగా కావ్యం రచింపజేసినారు. నేను పంపినది చిన్న గ్రంథం. మీరు రాయించినది మహాగ్రంథం.


"నీ కోసం నేను అనుభవించిన విరహం అంత ఎక్కువ కదా మరి!"

వీర పరిహాస సూచకంగా నవ్వి, ఒక్కక్షణ మాగి, "ప్రభువుల ఆస్థానం రత్నాలతో కూర్చిన హారం వంటిది" అన్నది.

"మహావజ్రం దగ్గర లేదు కదా!"

"అదేమిమాట?"

''వరహామిహిరుడు గుర్తుకు వచ్చినాడు. కవిత్వమేమి! ఖగోళ శాస్త్రమేమి! రత్నపరీక్ష ఏమి! వాతావరణ సూచన ఏమి! అతనికి



రాని విద్య లేదు."

* * *

అలెక్సాంండ్రియాలో జూలియస్ సీజర్ తన ప్రేయసి క్లియోపాత్రా ఒడిలో తలపెట్టుకుని పడుకుని ఉన్నాడు. ఒకవైపున మధువు నిండిన పాత్రలున్నాయి.

"ఇక్కడ రాచకార్యం పూర్తయినప్పటికీ మీరు రోమ్‌కు తిరుగు ప్రయాణం కట్టకపోవడం ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నదట" అన్నది క్లియోపాత్రా. నిజానికి ఆశ్చర్యం కన్నా అసంతృప్తి ఎక్కువగా ఉన్నదని ఆమెకు గూఢచారులు నివేదించారు. ఆ మాటను ఆమె బహిరంగంగా చెప్పదల్చుకోలేదు.

"నిన్ను వదలిపోలేను".

"అదేమిమాట? రోమ్‌లో నన్ను మించిన వారు మీకు లేరా ఏమి?"

జూలియస్ సీజర్ మనసులో భార్య కల్పూర్నియా, చిరకాల ప్రేయసి సెర్విలియా, మరెందరో మగువలు మెదిలారు. కానీ కొత్తగా లభించిన పుష్పాన్ని మరికొంత కాలం ఆఘ్రాణించకుండా అతడు అలెక్సాండ్రియాను వదల దల్చుకోలేదు.

జూలియస్ సీజర్ అలెక్సాండ్రియాలోనే తిష్ట వేయడం పౌరులకు కొంత అసంతృప్తిని కలిగించిన మాట వాస్తవమే. మరొక పక్క క్లియోపాత్రా సోదరుడు టోలమీ ఆగ్రహం తారస్థాయికి చేరింది. తమ ఇద్దరికీ సమాన రాజ్యాధికారం ఉండాలని ఒప్పందం. మాటే అన్ని వ్యవహారాలలోనూ కానీ క్లియోపాత్రా చెల్లుబాటు అవుతోంది. పరిస్థితి చేజారిపోకమునపే తాను రాజ్యం, సంసార విషయంలో పట్టు సంపాదించుకోవాలి. ఇదివరలో ఒకసారి చేసిన ప్రయత్నం విఫలమైంది. తాను బందీగా చిక్కినాడు. ఇప్పుడు నావికాదళంతో దండెత్తడమే మార్గం.

టోలమీ అలెక్సాండ్రియాను వదలి సైన్య సమీకరణ పని ప్రారంభించాడు.

* * *

పిరమిడ్లను చూసి తిరిగివచ్చిన మిహిరుని ఎదుర్కొని లోపలకు తీసికొని వెళ్లిన హెలీనా "ప్రయాణం సుఖంగా జరిగిందా?" అని కుశల మడిగింది. నైలు నదిలో పడవ ప్రయాణం ఆనంద దాయకంగా ఉన్నదని మిహిరుడన్నాడు.

"పిరమిడ్లు ఎలా ఉన్నాయి?"

"బాగున్నాయి!" ముక్తసరిగా సమాధానమిచ్చాడు. తన మనసులో మెదిలిన భావాలు ఆమెతో అతడు పంచుకొనదల్చుకొనలేదు. ఆమె అభిప్రాయాలు ఏమిటో! అనవసర వాదములేల?

"మీ ముఖకవళికలను బట్టి ఆ యాత్ర మీకు తృప్తినివ్వలేదని అనిపిస్తున్నది".

తన ముఖం మీద భావాలు అంత స్పష్టంగా వ్యక్తమవుతున్నాయా? కావచ్చు! తానేమి భూపాల కుడా ఏమి, హృదయం తెలియనివ్వకుండా దాచగలిగేందుకు?!

"యాత్ర నచ్చిందో లేదో చెప్పలేను కానీ కట్టడాలు ఆశ్చర్యపరిచాయి. అంత ఎత్తైన, విశాలమైన నిర్మాణలెలా చేశారో!".

"వింత ఏముంది? యంత్ర సహాయంతో చేసి

నారట. మానవ మేధకు లొంగనిదేమున్నది? గనులలో రాళ్లను తవ్వి తీసి, నదిలో పడవలలో తీసికొని వచ్చేవారట. ఒడ్డున చేర్చిన రాళ్లను ఒక్కొక్క దానిని చిన్న ఉయ్యాల వంటి యంత్రంలో ఉంచే వారట. ఒకొక్క ఉయ్యాలనూ ఇరువది మంది లాగేవారట. ఇసుక మీద యంత్రం కదలడం కష్టం. నేలమీద బంకమన్ను పరచి, నీటితో తడిపి, నునుపుగా, గట్టిగా చేసి, లాగుతూ కావలసిన చోటుకు చేర్చేవారట".

మిహిరునిలో కుతూహలం పెరిగింది.

"మరి రాళ్లను అంత ఎత్తుకు చేర్చడమెలా"?

"పిరమిడ్లపైన ఉన్న చిత్రాలను పరిశీలిస్తే మీకు సులువుగా అర్థమయ్యేది. నేను బొమ్మ గీసి తెలియచెప్పే ప్రయత్నం చేస్తాను" అంటూ హెలీనా లోపలకు వెళ్లి పేపిరస్ కాగితం, కుంచెలు తెచ్చి చిత్రం గీసింది.

"ఇదిగో చూడండి! ఇది వరుసగా కట్టిన మెట్లు. జలయంత్ర సహాయంతో మెట్లను వరుసగా పైకి పోయేటట్టు చేయవచ్చును. ఒక్కొక్క మెట్టు క్రింద నిలబడ్డ బానిసలు ఒక్కొక్క రాతిని ఉంచుతారు. మెట్లు వరసగా ఒకదానిపైన ఒకటి అమరిపోతాయి. అన్నిటికన్నా పై మెట్టు మీద ఉన్న రాయి మీద నిలిచిన శ్రామికులు లాగుతారు. శీఘ్రంగా రాళ్లన్నీ పైకి చేరగలవు. ఈజిప్టులో శాస్త్ర విజ్ఞానం రెండు, మూడు వేల సంవత్సరాల క్రితమే ఉన్నత శిఖరాలను అందుకుంది. ఆ తర్వాత కాలంలో వారు వెనుక బడ్డారు. గ్రీకులు ముందుకు నడిచారు."

వరాహమిహిరుని కోరికపై హెలీనా జలయంత్ర సహాయంతో మెట్ల కదలికను మరొకసారి వివరించింది.

(పిరమిడ్ల నిర్మాణంలో రాళ్లను పైకి తీసికొని వెళ్లడానికి హైడ్రో పవర్‌తో కదిలే ఎస్కలేటర్లు ఉపయోగించారని నేటి శాస్త్రజ్ఞులు నమ్ముతున్నారు)

హెలీనా జ్ఞానానికీ, ఆమె బోధనాశక్తికీ ముగ్ధుడైన మిహిరుడు "నీకింత పరిజ్ఞానం ఎలా వచ్చింది?" అన్నాడు.

"ఇలా అడగడం ఇది రెండవసారి. నేను పరిచారికను కనుకనే ఈ ప్రశ్న అడుగుతున్నారా?"

"నా మనసులో ఆ ఊహలేనేలేదు. నీకు బోధించిన గురువులను గురించి తెలుసుకోవాలని అనిపించింది."

"ప్రస్తుత ఈజిప్టు మహారాణి క్లియోపాత్రాకు నేను సహాధ్యాయిని".

"నిజమా?" ఆశ్చర్యంగా అడిగాడు మిహిరుడు.

"విషయమంతా తెలిస్తే మీరు ఆశ్చర్యపడరు. నేను క్లియోపాత్రా బాల్యసఖిని. చెలికత్తెను, పరిచారికను. ఆమె తండ్రి ఆమె కోసం గురువులను నియమించినప్పుడు నన్ను ఆమెతో పాటు ఉండ వలసినదిగా ఆజ్ఞాపించారు. శిక్షణ ఆమెకు, శిక్ష నాకు".

"అనగా?"

"రాకుమారి పాఠం సరిగా నేర్చుకొనకపోయినా, తప్పుగా నేర్చుకొన్నా గురువులు నన్ను శిక్షించేవారు. అదృష్టవశాత్తు రాకుమారి తెలివైనది. నాకు శిక్ష పడే సందర్భాలు ఎక్కువగా లేవు. కానీ ఆమెతో పాటు చదువుకునే అవకాశం వచ్చింది. అది నా అదృష్టం.

మిహిరుడికి కళ్లు తిరిగినంత పనయింది.

**వరహామిహిరుని యవన ఖగోళ శాస్త్ర అధ్యయనం పూర్తయింది. గురువుకు మరికొంత ధనం సమర్పించి, బాబిలాను నగరం వరకు వెళ్లడానికి ఒక వాహనం ఏర్పాటు చేసికొని, ఇంటికి వచ్చినాడు. దారిలో ఏనాడూ లేనంతగా సైనికులు పహారా కాస్తున్నారు. లోపలికి ప్రవేశించి న్నటికీ పాంపేయా కన్పించలేదు. హెలీనాతో తాను భరత భూమికి తిరిగిపోతున్నానని చెబుతూ ఉంటే కంఠం గద్గదితమైంది. హెలీనా కంటనీరు తిరిగింది. ఆమె కన్నీరు ఆపుకుని, "మీకు శుభమగుగాక. నా అంధకారబంధుర జీవితంలో వెలిగిన ఏకైక కాంతిరేఖ మీరే" అన్నది.**

ఇదెక్కడి ధర్మం? చనిపోయిన రాజుల కోసం నరబలి, రాజవంశీయుల తప్పులకు సేవకులకు శిక్షలు. మ్లేచ్ఛుల రాజ్యానికి రావడమే పొరపాటు అనిపిస్తున్నది అతడికి.

"ఇంత సాధారణ విషయానికే అంత తత్తరపాటు ఎందుకు? క్లియోపాత్రా కంటే నాకే విద్య బాగా ఒంటబట్టిందనుకుంటున్నాను. అలా అని రాకుమారిని కించపరచటం లేదు. ఈజిప్టుని జయించిన నాటి నుంచీ పాలకులెవరూ నేర్వని ఈజిప్టు భాషను సైతమామె నేర్చుకున్నది".

"నీ గురించి సంగతులు నాకు ఈనాటి వరకూ తెలియవు".

"తెలిసికొనవలసినంత గొప్ప చరిత్ర ఏముంది?"

''హెలీనా'' అని ఇంటి యజమానురాలు పాంపేయా పిలవడంతో ఆమె లోనికి వెళ్లిపోయింది. ఎన్నడూ లేనిది మిహిరుని ఆలోచనలలో ఆనాడు హెలీనా అగ్రస్థానంలో నిలిచింది.

* * *

వరహామిహిరుని యవన ఖగోళ శాస్త్ర అధ్యయనం పూర్తయింది. గురువుకు మరికొంత ధనం సమర్పించి, బాబిలాను నగరం వరకు వెళ్లడానికి ఒక వాహనం ఏర్పాటు చేసికొని, ఇంటికి వచ్చినాడు. దారిలో ఏనాడూ లేనంతగా సైనికులు పహారా కాస్తున్నారు. లోపలికి ప్రవేశించిన్నటికీ పాంపేయా కన్పించలేదు. హెలీనాతో తాను భరత భూమికి తిరిగిపోతున్నానని చెబుతూ ఉంటే కంఠం గద్గదితమైంది. హెలీనా కంటనీరు తిరిగింది. ఆమె కన్నీరు ఆపుకుని, "మీకు శుభమగుగాక. నా అంధకారబంధుర జీవితంలో వెలిగిన ఏకైక కాంతిరేఖ మీరే" అన్నది.

ఆమెను అనునయించాలని అతడనుకుంటూ ఉండగనే పాంపేయా వచ్చింది. ఆనాడెందుకో ఆమె ముఖంలో ఆనందం వెల్లివిరుస్తున్నది.

"ఈనాడు నా జీవితంలో మరువలేని రోజు. నా చిన్నపాటి స్నేహితుడు సెరిలియస్ కనిపించినాడు. రోమ్ సైన్యంలో పనిచేస్తున్నాడని తెలుసు కానీ అలెక్సాండ్రియా వచ్చాడని తెలియదు. నన్ను గుర్తించి, మాటలాడి, నన్ను భార్యగా స్వీకరించ గలనన్నాడు. నేను అంగీకరించాను. రోమ్‌కు తిరిగివెళ్లిన వెంటనే మా వివాహం జరుగగలదు" అని ఒక్కక్షణమాగి "హెలీనా, నీవును నా వెంట రావచ్చును" అని అన్నది.

హెలీనా మౌనం వహించింది.

"రోమ్ నగరంలో మీ గ్రీకులకు కొదువలేదు. ఇక్కడ నీకు రక్షణ కల్పించేవారు ఎవరు? ఆలోచించుకో" అని పాంపేయా లోనికి వెళ్లింది.

మిహిరుడు ప్రశ్నార్థకంగా హెలీనా వంక చూశాడు. ఆమె కూడా మాటాడకుండానే లోనికి వెళ్లిపోయింది.

* * *

ఆనాటి సాయంత్రం పాంపేయా తనకు కాబోయే భర్త దగ్గరకి వెళ్లింది. హెలీనా మిహిరునితో "నీకింత విద్య ఎట్లు వచ్చినది? అని అడిగినారు కదా" అన్నది.

"క్లియోపాత్రాతో కలిసి చదువుకోవడం వల్ల అని చెప్పావు". విజ్ఞాన శాస్త్రజ్ఞానం వంశ పారంపర్యంగా వచ్చిన విద్య. ఆర్కిమిడీస్ పేరు ఏనాడైనా విన్నారా?"

"బాబిలాను నగరంలోని వ్రేలాడే పూలతోటలకు ఆర్కిమిడిస్ మరమేకు అనే సాధనం ద్వారానే నీటిని పంపుతారని తెలిసింది".

''ఆ మరమేకు మాత్రమే కాదు. అనేక వస్తువులను ఆయన కనుగొన్నారు. అనేక భౌతికశాస్త్ర సూత్రాలను ఆవిష్కరించారు. నేను ఆయనకు ఆరో తరం వారసురాలిని."

"హెలీనా" అంటూ ఆశ్చర్యంగా చూస్తున్న మిహిరునితో ఆమె అన్నది. "మా పూర్వీకులు నివసించిన ద్వీపాన్ని రోమ్ పాలకులు జయించారు. అందరినీ బందీలుగా చేస్తున్న సమయంలో సైనికు డొకడు శాస్త్రాధ్యయనంలో మునిగి ఉన్న ఆర్కిమిడిస్‌ను లేచి రమ్మన్నాడు. ఆయనకు ఆ మాట వినిపించలేదు. సైనికుడా మహాశాస్త్రవేత్తను చంపివేసి నాడట" అంటూ ఉండగానే హెలీనా కంట కన్నీరు ఉబికింది.

**(సశేషం)**




# గ్రూమింగ్ గ్యాంగ్స్

**అక్రమ వలసదారుల పట్ల అత్యంత కఠినంగా ఉండాలన్నదే ఆమె నిశ్చితాభిప్రాయం. ఆమె ఇంగ్లండ్ హోం మంత్రిత్వ శాఖ కార్యదర్శి. ఏప్రిల్ మొదటివారంలో ఆమె ఇచ్చిన ఒక ప్రకటన పాకిస్తాన్, ఇంగ్లండ్ దౌత్య సంబంధాలను ప్రభావితం చేసే స్థాయికి తీసుకుపోయింది. కానీ ఆమె ఇచ్చిన ప్రకటనలో ప్రతి అక్షరం సత్యమే. మైనారిటీలు ఏం చేసినా మౌనం దాల్చడమే మార్గమని నమ్మే వీర ఉదారవాదులు ఇంగ్లండ్‌లో కూడా ఉన్నందున, వారు నోరు మెదపనందున పాకిస్తాన్ ఆమె ప్రకటన పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఆమె పేరు సయిల్లా బ్రేవ్‌మన్. అసలు సయిల్లా ఏమన్నారు? ఆమె తీవ్రంగా విమర్శించిన 'గ్రూమింగ్ గ్యాంగ్స్' ఎవరు? ఈ గ్యాంగ్స్ పని పట్టక తప్పదని ఇంగ్లండ్ ప్రధాని రిషి సౌనక్ ఎందుకు ప్రతిన పూనవలసి వచ్చింది?**

గ్రూమింగ్ గ్యాంగ్స్ అంటే పాకిస్తాన్ నుంచి వలస వచ్చి ఇంగ్లండ్‌లో స్థిరపడినవారే. అంటే బ్రిటిష్ పాకిస్తానీలు. ఈ ముఠాలు కొన్ని దశాబ్దాలుగా బ్రిటిష్ బాలికలకు వల వేసి సెక్స్ బానిసలను చేస్తున్నారు. మత్తుమందులు అలవాటు చేసి, దేశదేశాలలో అమ్ముతున్నారు. కాబట్టే ఈ బ్రిటిష్ పాకిస్తానీలు తమ బాలికలకు చేస్తున్న అన్యాయం అంతా ఇంతా కాదని ఆమె ఆక్రోశించారు. బాలికలను ఎత్తుకుపోయే ఒక నెట్‌వర్క్‌ను వీరు నడుపుతున్నారని కూడా ఆమె ఆరోపించారు. 'తమ వలలో సులభంగా చిక్కుతారనుకునే శ్వేతజాతి బాలికలను వెతికి పట్టుకుంటున్నారు. వారి సామాజిక స్థితిగతులను బట్టి కూడా వారిని వెంటాడుతున్నారు. కొందరిపై లైంగిక అత్యాచారాలు చేస్తున్నారు. మత్తుమందులకు బానిసలను గావిస్తున్నారు. ఇలాంటి పనుల కోసం వీళ్లు ఒక నెట్‌వర్క్‌ను నడుపుతున్నారు' అని సయిల్లా నిష్కర్షగా ఆరోపించారు. ఈ మాటలన్నీ ఆమె ఎక్కడో సభలోనో, అధికారుల ముందో అనలేదు. సాక్షాత్తు స్కై న్యూస్ టీవీచానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనే బాహాటంగా చెప్పారు. బాలికల పట్ల ఇంత ఘోరంగా ఆ ముఠాలు వ్యవహరిస్తూ ఉంటే సభ్య సమాజంగా చెప్పుకునే వారంతా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని కూడా ఆమె కడిగి పారేశారు. ఇదేదో ఉదారవాదం, సెక్యులరిజం అనుకుంటూ, ఇదంతా రాజకీయ వ్యవస్థ సరిదిద్దవలసినదే అన్నట్టు కొన్ని వ్యవస్థలు, సంఘసేవకులు, ఉపాధ్యాయులు, ఆఖరికి పోలీసులు కూడా చూసీ చూడనట్టే ఉండిపోతున్నారని కూడా ఆమె ఆరోపించారు. అలాగే తాము 'ముస్లిం సోదరుల'ను ఏమన్నా విమర్శిస్తే జాత్యహంకారం కింద జమ కడతారనే భయం కూడా ప్రస్తుతం బ్రిటిష్ పౌరులను భయపెడుతున్నదని చెప్పారు. దీని ఫలితం ఎందరో చిన్నారుల జీవితాలు సర్వనాశనం కావడమేనని గుర్తు చేశారు.


కాబట్టి గ్రూమింగ్ గ్యాంగ్స్ ఏం చేస్తుంటాయో ఈ పాటికే అర్థమై ఉంటుంది. ఇందుకు వీళ్లు అనుసరించే పద్ధతులు ఒళ్లంతా తడమడం, భయపెట్టడం,

బలవంతం చేయడం. ఆ బాలికలంతా సాధారణంగా 11 ఏళ్ల ప్రాయం వారే. పైగా కన్యలైన బాలికలనే వీళ్లు లక్ష్యంగా చేసుకుంటారు. అందుకే ఈ పనికి అక్కడ వర్జిన్ జిహాద్ అన్న పేరు కూడా వచ్చింది. ఇదే భారతదేశంలో అయితే ఒక ముస్లిమేతర బాలిక ముస్లిం యువకుడిని పెళ్లాడవచ్చు. కానీ ఇంగ్లండ్‌లో వీళ్లు కన్యలనే వేటాడి పట్టుకుంటున్నారు. ఈ ముఠాలకి సహజంగానే విచ్ఛిన్న కుటుంబ నేపథ్యం ఉన్న బాలికలు బలైపోతూ ఉంటారు. అందుకే సయిల్లా అన్నారు, ఈ గ్రూమింగ్ ముఠాలు బ్రిటన్‌కి మాయని మచ్చల్లా తయారయ్యారని ఆరోపించారు. నిజానికి ప్రధాని రిషి తాను ప్రధానిగా ఎన్నికైతే ఈ గ్రూమింగ్ ముఠాలను ఏరివేస్తానని, బాధితులకు న్యాయం అందిస్తానని హామీ ఇచ్చారు కూడా. ఇప్పుడు తమ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చే పనిలో ఉన్నదని సయిల్లా చెప్పారు. బ్రిటన్ సమాజంలో ఈ వ్యవహారం గురించి వారి భావనే వికృతంగా ఉంది. ఈ ముఠాలను వాళ్లు బ్రిటిష్ పాకిస్తానీలు అని చెప్పకుండా ఆసియావాళ్ల పని అంటున్నారు. కానీ ఇప్పుడిప్పుడే వాస్తవం చెప్పడానికి కొద్దిమంది అయినా ముందుకు వస్తున్నారు. ఈ దుర్మార్గాలు బ్రిటన్‌కు వచ్చి స్థిరపడిన పాకిస్తానీయులవేనని అంగీకరిస్తున్నారు.



ఇంగ్లండ్ ప్రధాని రిషి

ఇంత నీచమైన పనులకు ఒడిగడుతూ కూడా గ్రూమింగ్ ముఠాలు దానికి మతం ముసుగు వేయడమే జుగుప్సాకరంగా కనిపిస్తుంది. తాము చేజిక్కించుకుంటున్న బాలికలను ఆ ముఠాలు కాఫిర్‌లని ముద్ర వేస్తున్నాయి. అంటే ఇస్లాంకు చెందని వారు. ఈ మూకలు ఇంతగా బరితెగించడానికి కారణం అక్కడ ఆ ముస్లింల పలుకుబడి పెరగడమే. అందుకే ఏప్రిల్ 3న ప్రధాని రిషి ఈ ముఠాల ఆట కట్టించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసినట్టు ప్రకటించవలసి వచ్చింది. ఉదారవాదులు, సెక్యులరిస్టుల సణుగుడు ఎలా ఉన్నా గ్రూమింగ్ ముఠాల అణచివేత పట్ల రిషి, సయిల్లా మాత్రం గట్టి పట్టుదలతో ఉన్నారు. ఈ నీచపు పనులన్నీ పాకిస్తాన్ నుంచి వచ్చి తిష్ట వేసినవాళ్లవేనని నిర్మొహమాటంగా చెబుతున్నారు. పాకిస్తాన్ దౌత్యసంబంధాలలో ఎగుడుదిగుళ్లు వస్తాయని తెలిసినా వెనుకాడడం లేదు. ఆఖరికి తమ మీద ఇస్లాం వ్యతిరేకులు అన్న ముద్ర పడినా సరే ఆ ముఠాలను అణచివేయాలన్న దృక్పథంలోనే ఆ ఇద్దరు ఉన్నారు. ఉదారవాదాలు, సెక్యులరిస్టు దృక్పథాలు పాశ్చాత్య సమాజాన్ని ఎంత నిర్వీర్యం చేశాయంటే, ముస్లింలను ఏమైనా అంటే తమ మీద ఇస్లామో ఫోబియా ముద్ర పడిపోతుందని భయపడుతున్నారు. అంతేకాని, అభం శుభం తెలియని బాలికలను ఆ ముఠాలు సెక్స్ స్లేవ్స్‌గా మార్చివేస్తున్నా నోరు విప్పక పోవడం మానవతకు ద్రోహమని, అమానుషమని భావించడం లేదు. కొన్ని దశాబ్దాలుగా ఈ ముఠాలు సాగిస్తున్న ఈ వికృత క్రీడలో ఎన్ని వేలమంది శ్వేతజాతి బాలికల జీవితాలు ధ్వంసమైనాయో వాళ్లకి పట్టడం లేదు. అలాంటి సమయంలో రిషి, సయిల్లా ముందుకు వచ్చారు. భారత్‌లో పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఒక్క బీజేపీ తప్ప మిగిలిన పార్టీలన్నీ ఓటు బ్యాంక్ రక్షణ కోసం, ఉదారవాదులమనీ, సెక్యులరిస్టులమనీ చెప్పుకోవడానికి మైనారిటీలు ఏమి చేసినా మౌనం దాల్చడానికే మొగ్గు చూపుతున్నాయి. ఆతిక్ అహ్మద్ వంటి కరుడగట్టిన నేరగాడిని చంపినా అతడికి అమరత్వం అంటగడుతున్నారు. లవ్ జిహాద్ అడ్డూ అదుపూ లేకుండా సాగిపోతున్నా నోరు విప్పరు. పైగా ఇది అన్యాయమని చెప్పే సంఘ పరివార్ మీద మతోన్మాదం ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు బ్రిటన్ సమాజంలో కూడా ఇదే జరుగుతున్నది. పాకిస్తానీలు ఏం చేసినా ఇస్లామోఫోబియా ముద్రకు భయపడి నోరు విప్పడం లేదు.




2018లో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రచురించిన ఒక కథనం గ్రూమింగ్ ముఠాలు చేసే అకృత్యాలను వెల్లడించింది. బ్రిటన్‌లోని కొన్ని ప్రాంతాలలో బాలికలను ఏ విధంగా లోబరుచుకుంటున్నదీ ఆ వార్తా కథనం తెలియచేసింది. నిజానికి ఆ ప్రాంతాలన్నీ ముస్లింల ఘెట్టోలుగా మారిపోయాయి. అంటే వాళ్ల అడ్డాలు. మరొక వర్గీయుడు ఎవరికీ అక్కడ ప్రవేశం ఉండదు. ఇదే పరిస్థితి ఫ్రాన్స్‌లో కూడా ఉంది. ఆ అడ్డాలలోకి ఏ అధికారి ప్రవేశించ లేదు. ఆ అడ్డాలన్నీ పాకిస్తాన్ నుంచి బ్రిటన్ వెళ్లి స్థిరపడినవారివే. లేదా అక్కడ పుట్టిన పాకిస్తానీ సంతానం కాలనీలే. వీళ్లు ప్రధానంగా భారతీయ సిక్కు బాలికలను లక్ష్యం చేసుకుంటున్నారు. ఇక్కడే మరొక అంశం ఉంది. ఇదంతా పాకిస్తానీ ముస్లింల నిర్వాకమే అనుకుంటే పొరపాటు. వారి దాయాదులైన భారతీయ ముస్లింలు కూడా ఇలాంటి ఘోరాలు

చేయడంలో వెనకబడి లేరు. హసన్ సరూర్ అనే ఒక భారతీయ ముస్లిం జర్నలిస్టు ఇందుకు ఉదాహరణ. ఇతడు తన 65వ ఏట 14 ఏళ్ల బ్రిటిష్ బాలికకు అసభ్య సందేశాలు పంపి, లైంగికంగా వేధించాడు (ది టైమ్స్ ఆఫ్ ఇండియా, నవంబర్ 13, 2015). ఎంత చిత్రమంటే కండోమ్స్ కొనమని తాను ఆ బాలికకు డబ్బు ఇచ్చానని స్వయంగా ఒక టీవీ ఇంటర్వ్యూలో సరూర్ అంగీకరించినా, సరైన ఆధారాలు లేవన్న కారణంగా కోర్టు ఇతడిని నిర్దోషిగా విడిచిపెట్టింది.

గ్రూమింగ్ ముఠాల వికృత చేష్టలు భయానకంగా ఉంటాయి. బ్రిటన్ పోలీసు యంత్రాంగం 660 మంది పైడోఫిల్స్‌ను (బాలబాలికలతో లైంగిక చర్యకు పాల్పడే మానసికరోగులు) 2015లో అరెస్టు చేసింది. ఇదేకాదు, బ్రాడ్‌ఫోర్డ్ అనే ప్రాంతంలో నాలుగేళ్ల బ్రిటిష్ జాతి బాలికపై అత్యాచారం జరిగింది. ఉమర్, ఖాలిద్, జమీల్ అనే ముగ్గురు సహా మొత్తం 21 మంది కేసు నమోదైంది. వీళ్లంతా బ్రిటిష్ పాకిస్తానీలే. 2020లో 150 లైంగిక నేరాలకు సంబంధించి 32 మంది మీద కేసులు నమోదైనాయి. అత్యాచారానికి గురైన వారంతా యార్క్‌షైర్ ప్రాంతానికి చెందిన మైనర్ బాలికలే. దీనిని బట్టి ఈ తరహా నేరగాళ్లు బ్రిటన్‌లో ఎంత విస్తరించి ఉన్నారో అర్థమవుతుంది. అసలు బ్రిటిష్ పాకిస్తానీ ముస్లింల మనస్తత్వమే మధ్య యుగాల నాటిది. ఈ చర్యల పట్ల వాళ్లకి ఎలాంటి పశ్చాత్తాపం లేదు. మహిళ అంటే ఒక ఆటబొమ్మగా, లైంగిక అవసరాలు తీర్చే వస్తువుగానే వాళ్లు భావిస్తారు. మధ్య యుగాలలో యుద్ధంలో గెలిచిన దేశాల స్త్రీలను సెక్స్ బానిసలుగా ఉపయోగించుకునే అలవాటు ముస్లిం దురాక్రమణదారుల చేష్టలలో కనిపిస్తుంది. అంతేకాదు, అంతర్జాతీయ విపణులలో స్త్రీలను అమ్మేయడం కూడా సర్వసాధారణంగా జరిగేది. ఇది చరిత్ర. అయితే ఇదంతా ముస్లిమేతర స్త్రీల విషయంలోనే. పానిపట్ యుద్ధం తరువాత అక్కడ దొరికిన హిందూ మహిళలు, పిల్లలను కాబూల్ మార్కెట్‌లో అమ్మేశారు. అదే మనస్తత్వం నేటికీ కొనసాగుతున్నది. ఐఎస్ఐ, బోకో హరాం ఉగ్రవాద సంస్థ కూడా ఇటీవల కాలంలోనే ఇలాగే చేశాయి. ఐఎస్ఐ యజ్ది వర్గ మహిళలను వస్తు మార్పిడి కోసం ఉపయోగించుకుంది. ఇప్పుడు బ్రిటన్ పాకిస్తానీలు చేస్తున్నది ఇదే. పైగా తాము విక్రయిస్తున్న లేదా అనుభవిస్తున్న వారంతా కాఫిర్లు కాబట్టి జంతువులతో సమానం. వారిని అమ్ముకున్నా తప్పు లేదు. ఇక ఇతరులందరినీ కాఫిర్లుగా జమకట్టి నీచంగా చూసే సంస్కృతిని ముస్లిం సమాజం తమ పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పుతుంది.

ఇంగ్లండ్‌లో నానాటికీ పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యం, వారిలో పెరుగుతున్న వికృత ధోరణుల గురించి ఇడి హుసేన్ తన రచన 'ఏమాంగ్ ది మాస్క్స్. ఎ జర్నీ ఎక్రాస్ ముస్లిం బ్రిటన్' (బ్లూమ్స్‌బర్గ్ ప్రచురణ, 2021) నమోదు చేశారు. అక్కడ ముస్లింల ఆధిపత్యం ఉన్న 9 ప్రదేశాలలో క్షేత్రస్థాయిలో జరిపిన సర్వే ఆధారంగా ఆయన ఈ పుస్తకం వెలువరించారు. ఇక్కడొక వాస్తవం గుర్తించాలి. ప్రస్తుతం లండన్ మేయర్, ఐర్లెండ్ ప్రధాని ముస్లింలే. ఆ ప్రదేశాలలో కొన్ని ఏళ్ల నుంచి మసీదులు పుట్టగొడుగుల మాదిరిగా పుట్టుకు వచ్చాయి. అక్కడ తబ్లిగ్ జమాత్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. ఆఖరికి ఆ ప్రాంతంలో ఎప్పటి నుంచో నివాసం ఉంటున్న ఇంగ్లిష్ జాతీయులు వేరే ప్రాంతాలకు తరలి పోతున్నారు. అనతికాలంలోనే మైనారిటీలే అక్కడ మెజారిటీ ప్రజలుగా చెలామణి అవుతున్నారు. రాజ్యాంగబద్ధంగా మాత్రం వారు మైనారిటీలే. దీనితో రాజకీయ వ్యవహారాలను శాసించ గలుగుతున్నారు. ఆఖరికి ఆసియా వారి ఓట్లు ఆసియా వారికే అన్న నినాదం కూడా పుట్టించారు. ఇక్కడ ఆసియా వారు అంటే మిగిలిన ఆసియావారు ఎవరూ కాదు. ముస్లింలు మాత్రమే. అలా ఓట్లను గంపగుత్తగా బేరం పెడుతున్నారు. ఈ ప్రలోభాలకు లొంగిపోయిన వారే గ్రూమింగ్ ముఠాల గురించి పెదవి విప్పడం లేదు.



బ్రిటన్ హోంశాఖ కార్యదర్శి సయిల్లా

అయితే సయిల్లా ప్రకటనతో కొంత కదలిక కనిపించింది. ఆమె అభిప్రాయంతో ఏకీభవిస్తూ నేర నివారణ చట్టాలను కఠినతరం చేయడం అనివార్యమని చాలామంది అంగీకరిస్తున్నారు. నిజానికి ఇలా కౌమారంలో ఉన్న శ్వేతజాతి బాలికలను అపహరించడం అనే దుశ్చర్య ఇంగ్లండ్‌లో 1997 నుంచి ఉన్నదని భారత విదేశీ గూఢచారి సంస్థకు చెందిన విక్రమ్ సూద్ చెప్పారు. అంతేకాదు, ముస్లిమేతరులైన 1400 మంది బాలికల మీద లైంగిక అత్యాచారాలు జరిగినట్టు కేసులు కూడా నమోదయ్యాయి. వారంతా పాకిస్తానీ ముస్లింలేనని కూడా సూద్ వెల్లడించారు. చాలా ఫిర్యాదులు ఇస్లామోఫోబియా కారణంగా చెత్తబుట్ట పాలయ్యాయని కూడా ఆయన చెప్పారు. అంటే తమను ముస్లిం వ్యతిరేకులుగా ముద్ర వేస్తారన్న ఒక భ్రమలో వారంతా జీవిస్తున్నారు. సూద్ 'రా' అధిపతిగా అక్కడ కొద్దికాలం పనిచేశారు. పోలీసులు కూడా గ్రూమింగ్ ముఠాల మీద చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నాయి. ఇందుకు కారణం కూడా ఇస్లామోఫోబియానే కారణం. ఇప్పటికి కూడా చాలినంత ఆధారం లేకుండా పాకిస్తానీ ముస్లింలను ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రధాని రిషిని, సయిల్లాను విమర్శిస్తున్నవారు లేకపోలేదు. అయినా మహిళలకు, బాలికలను తగిన రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన చెప్పారు. ఇందుకు ఉదారవాదాలు, సెక్యులరిజాలు ఆటంకం కాకూడదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. కానీ సయిల్లా ప్రకటన పట్ల ప్రపంచ వ్యాప్తంగా పాక్ సహా ముస్లిం దేశాలు, సంఘాలు మండిపడుతున్నాయి.

– జాగృతి డెస్క్



# ‘అనన్య’వ



సత్యదేవుని సందర్శనం, ఆయన వ్రతం ఆచరించడం వల్ల సర్వపాపాలు తొలగిపోయి, సుఖశాంతులు కలుగుతాయని, సకల అభీష్ట సిద్ధికి సత్యనారాయణ వ్రతం సర్వోత్కృష్టమని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ వ్రతానికి మూలాధార కథావస్తువు స్కంద పురాణంలో ఉంది. ఆపన్నులకు అన్ని వరాలను అనుగ్రహించే సత్యనాథుడు కొలువైన దివ్యధామానికి ‘అనన్యవరం’ అని పేరని, కాలక్రమంలో అది ‘అన్నవరం’ గా స్థిరపడిందని చెబుతారు. ఎన్ని వ్రతాలు ఉన్నా తెలుగువారికి సత్య వ్రతమంటే సత్యనారాయణవ్రతమే. లింగ, సామాజిక, ఆర్థిక భేదాలకు అతీతంగా నారాయణ స్వరూపాన్ని ఆరాధిస్తూ ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.

కలి ప్రభావంతో జనులు సత్యధర్మాలను వీడి ప్రవర్తిస్తున్న సమయంలో నారద మహర్షి వినతి మేరకు శ్రీహరి సత్యసంధాతగా, సత్యస్ఫూర్తి ప్రదాతగా సత్యనారాయణమూర్తిగా ఆవిర్భవించాడని పురాణ కథనం. స్కందపురాణంలోని రేవా ఖండంలో అయిదు అధ్యాయాలతో ఈ వ్రతకథ ఉంది. శుభ శోభనాదుల సందర్భాలలో, మనసు కలత చెంది నప్పుడు ఈ వ్రతాన్ని ఆచరించడం తెలుగు వారికి ఆనవాయితీగా మారింది. అలా అయన ‘వ్రతాధి ష్ఠాన’ దైవంగా అర్చనలు అందుకుంటున్నారు. వ్రత సమయంలో అయిదు అధ్యాయాలకుగాను ప్రతి అధ్యాయం ముగిసిన వెంటనే నారికేళం (కొబ్బరి) నైవేద్యం పెట్టడం పరిపాటి. అలాగే గోధుమ పిండితో చేసిన ప్రత్యేక వంటకాన్ని అయిదు భాగాలుగా చేసి నైవేద్యంగా సమర్పించి ప్రసాదంగా స్వీకరిస్తారు. ఇతర వ్రతాలు ముగిసిన తరువాత నైవేద్యం పెడితే, ఇక్కడ ఒక్కొక్క అధ్యాయం ముగింపులో నైవేద్యం పెట్టడం మరో ప్రత్యేకత.

సత్యం అంటే కేవలం నిజం చెప్పడమే కాదని, లోకంలోని పరమార్థాన్ని గ్రహించడం, రుజు మార్గంలో జీవించడం కూడానని పెద్దల మాట. సాధారణ మాటలో చెప్పాలంటే ఇచ్చినమాటకు,చేసిన సంకల్పానికి కట్టుబడడం. సత్యనారాయణ వ్రత అధ్యాయాలూ అదే చెబుతున్నాయి. ఈ కథలలో ఆధ్యాత్మికతతోపాటు సామాజిక హితవూ కనిపిస్తుంది. ఉదాహరణకు చేసే పనిలో చిత్తశుద్ధి, అంకితభావం ఉండాలి. అందుకు భిన్నంగా అశ్రద్ధ, మొక్కుబడితనం, అనిష్ఠ వల్ల ఫలితం ఉండదని (స్వామికి ఆగ్రహం కలుగు తుంది) మూడు, నాలుగు అధ్యాయాలలోని వర్తకుడి కథ వెల్లడిస్తోంది. భగవంతుడి దృష్టిలో అంతా సమానమే. అయితే పామరులు / పేదలు చేసే వ్రతాన్ని చిన్న చూపు చూసిన రాజు పతనమవుతాడని చెప్పే అయిదవ అధ్యాయం పూజకు పేద,ధనిక భేదంలేదన్న సందేశానిస్తోంది.

నేటి ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి తూర్పుగోదావరి

---

# అన్నమయ్య కీర్తనలు-సామ

## మే 6 అన్నమాచార్య జయంతి

రాజాశ్రయం లేనిదే కవిత్వం వెలుగుచూసేది కాదు. చాలా మంది పూర్వకవులు రాజాస్థానాలను ఆశ్రయించారు. రాజే వారికి ప్రత్యక్ష దైవం. వారి కీర్తనమే వారి నిత్యకృత్యం. వారు ఇచ్చే విలువైన కానుకలు, మడిమాన్యాలతో విలాసవంతం, భోగలాలస జీవితం గడిపిన కవుల గురించి సాహిత్య చరిత్ర చెబుతోంది. వారికి భిన్నంగా, రాజా స్థానాలను కాదని ‘ఆలయాస్థాన’ కవులుగా ప్రసిద్ధులైన వారు ఉన్నారు. దైవాన్నే నమ్మి, రచనలను ‘అమ్ము’కోని కవులు కొందరు చరిత్రలో కనిపిస్తారు. వారు కవితా కళను దివ్యార్చనకళగా చేసుకున్నారు. వారి సంఖ్య అల్పమే అయినా, వారి ఆదర్శం అనల్పం. అలాంటి వారిలో అగ్రగణ్యుడు పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు. తనపై కీర్తనలు చెప్పలేదన్న ఆగ్రహంతో ఏలిక పెట్టిన బాధలను భరిస్తూ, ‘హరిముకుందని కొనియాడే నా నాలుక నరుడైన నిన్ను కొనియాడనేరదు’అని, ‘తన సంకీర్తనలను తిరులేశునికి అంకితం చేశారు తప్ప రాజు ఒత్తిడికి లోనుకాలేదు.

సంగీత సాహిత్యాలను మేళవించి సూక్తిరత్నా లను అందించిన వాగ్గేయకారులలో అన్నమయ్య అగ్రగణ్యులు. ఆయన కేవలం భక్తి కవి కాదు. భక్తి



ద్వారా సంఘ సంస్కరణకు, సామాజిక చైతన్యానికి పాటుపడిన ప్రజాకవి. జనులలో భక్తిభావాన్ని పెంపు చేస్తూనే సామాజిక చైతన్యం తీసుకురావాలని ఆరాడ పడ్డారు. శిష్ట,జానపద సంస్కృతిని కాపాడుతూనే జనజీవనానికి సంబంధించి ఎన్నో సంకీర్తనలు రాశారు. సుమారు 32 వేల పద కవితలు రాసి, ఆలపించి ‘పదకవితా పితామహుడి’గా వినుతికెక్కారు. తాను త్రికరణశుద్ధిగా విశ్వసించిన తిరుమలేశునికి అక్షరార్చన చేశారు. తన సంకీర్తనలలో స్వామి ఘనతను, ఆయన ఉత్సవాది విశేషాలను పేర్కొంటూనే సామాజికా అంశాలను సందర్భానుగుణంగా ప్రస్తావించారు.

జీవితంలో హెచ్చుతగ్గులు మానవ కల్పితాలు. పరమాత్మ సృష్టిలో, దృష్టిలో సర్వులూ సమానులే. ‘నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే/అండనే బంటు నిద్ర అదియు నొకటే’... రాజు హంసతూలికా తల్పంపై శయనిస్తే, బంటు కటికనేల మీద పడుకుంటాడు. పడుకునే తీరులో తేడాలు ఉండవచ్చు కానీ నిద్ర ఇద్దరికీ సమానమే. కుబేర సమానులకు, నిరుపేదలకు రేయిపగలు, వాటి పరివర్తనం ఒకటే. ధనికులు,పేదలు తీసుకునే ఆహారంలో వ్యత్యాసం ఉన్నా ‘ఆకలి’ సామాన్య లక్షణం. ఈ చరాచర సృష్టిలో ఎన్ని మార్పులు చోటు చేసుకున్నా పరబ్రహ్మం

మే1 అన్నవరం సత్యదేవుని కల్యాణోత్సవం

# ర ప్రదాత సత్యనాథుడు

జిల్లాలోని అన్నవరం క్షేత్రం స్థలపురాణం ప్రకారం, పర్వత శ్రేష్ఠుడు మేరువు భార్య మేనక శ్రీమహావిష్ణువు గురించి తపస్సు చేసి భద్రుడు, రత్నకుడు అనే పుత్రులను పొందింది. ఆ తనయులిద్దరూ విష్ణువు కోసం తపస్సు చేసి ఒకరు శ్రీరామచంద్రమూర్తికి నెలవైన భద్రాద్రి (భద్రుడు)గా, ఇంకొకరు శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి కొలువు దీరిన రత్నగిరి (రత్నాచలం)గా మారారు. పంపానదీ తీరంలోని రత్నాచలం ద్వాపరయుగంలో నారద మహర్షి తపోస్థలిగా ఖ్యాతి పొందింది. అక్కడ ఆయన 'నారాయణ' మంత్రజపంతో తపస్సు చేశాడని, రత్నగిరీం ద్రుడు ఆయనను స్తుతించగా, 'శ్రీహరి మహానారాయణ యంత్రా లంకృతుడై, బ్రహ్మ, మహేశ్వర శక్తుల మేలు కలయికతో సత్యనారాయణస్వామిగా నీ ఈ శిఖరంపై అవతరించి, భక్తకోటిని అనుగ్రహిస్తాడు' అని నారదుడు పలికాడు. తన మాట నిజం కావాలన్న ధ్యేయంతో 'మానవులు కష్టాలు, కన్నీళ్లు, కడగండ్లతో సతమతమవు తున్నారు. వారిని ఈతి బాధలు వేధిస్తున్నాయి. భూలోకంలో సుఖశాంతులు నెలకొనే మార్గం చెప్పండి' అని దేవదేవుడిని కోరినప్పుడు శ్రీసత్యనారాయణ వ్రత మహాత్మ్యం గురించి ఆయన వివరించినట్లు ఐతిహ్యం.

రత్నగిరిపై త్రిమూర్త్యాత్మకంగా అవతరించిన శ్రీ వీరవెంకట సత్యనారాయణ మూర్తి, అక్కడికి సమీపంలోని గోరస దివాణం (కర్ణంపూడి సంస్థానం) జమీందారు ఇనుగంటి వెంకట రామారాయణిం, ఈరంకి ప్రకాశరావు అనే భక్తుడికి ఏకకాలంలో కలలో కనిపించి, తాను రత్నగిరిపై వెలుస్తున్నానని, తన విగ్రహాన్ని వెలికితీసి శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి, అర్చించాలని కోరాడట. వారిద్దరు స్థానికులతో కలసి గాలించగా, అంకుడు చెట్టు మొదట్లో అనంత లక్ష్మీసమేత సత్యదేవుడి విగ్రహాలు కనిపించాయి. అక్కడే తాత్కాలికంగా పందిరి వేసి ఖర నామ సంవత్సర శ్రావణ శుక్ల విదియ (ఆగస్టు 5, 1891) నాడు విగ్రహాలను ప్రతిష్ఠించి, ఆ తర్వాత (1934) నేటి ప్రధాన ఆలయం నిర్మించారు. బదరీక్షేత్రం నుంచి తెచ్చిన మహా వైకుంఠ నారాయణ మంత్రం కింది అంతస్తు నేలమాళిగలో ప్రతిష్ఠితమైంది. నవవిధ గాయత్రీ మంత్రాలు, అష్టాక్షరీ మంత్రంతో 24 వృత్తాల నారాయణ మంత్రయుక్త గర్భాలయాన్నే మహావిష్ణు రూపంగా కొలుస్తారు. రథం ఆకారంలో రెండతస్తులుగా నిర్మితమైన ఆలయంలోని పై అంతస్తులో వామభాగాన అనంతలక్ష్మీ సత్యవతితో, దక్షిణ భాగాన సదాశివుడితో సత్యదేవుడు కొలువు తీరాడు. కింది అంతస్తులో విష్ణు పంచాయతనం మహాయంత్రం సహితంగా వినాయక, సూర్యనారాయణ, బాలత్రిపుర సుందరి సాక్షాత్కరిస్తారు. శ్రీసీతా రామచంద్రస్వామి క్షేత్ర పాకుడిగా ఉండడం విశేషం. సత్యనాథుడి కల్యాణోత్సవానికి రామచంద్రుడు పెళ్లి పెద్దగా వ్యవహరిస్తే, భద్రాద్రినాథుడి కల్యాణానికి రత్నాద్రి అధిపతి ఆ కార్యం నిర్వర్తిస్తాడని చెబుతారు. ఏటా వైశాఖ శుద్ధ దశమి నుంచి వారం పాటు వార్షిక కల్యాణోత్సవాలు జరుగుతాయి. ఏకాదశినాడు స్వామికి కల్యాణం నిర్వహిస్తారు..

సాధారణంగా ఆలయాలలో ప్రధానంగా వైష్ణవ క్షేత్రాలలో పులిహోర,దద్యోజనం, చక్కెర పొంగలి, లడ్డులాంటివి ప్రసాదంగా వినియోగిస్తారు. కానీ అన్నవరంలో అందుకు భిన్నం. స్వచ్ఛమైన నెయ్యి, గోధుమ రవ్వ, యాలకులతో చేసే ప్రసాదాన్ని విస్తారాకులో కట్టి ఇస్తారు. దూర ప్రాంతాల నుంచి భక్తుల కోసం ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా బంగీ ప్రసాదం (గట్టి ప్రసాదం) తయారు చేస్తున్నారు. ఆ ప్రసాదం నాణ్యత భద్రతా ప్రమాణాల విషయంలో ఐఎస్ఓ గుర్తింపు కూడా పొందింది. ★




డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి

సీనియర్ జర్నలిస్ట్


# జిక దృక్కోణం

ఒక్కటే నిత్యం, సత్యం. దేవదేవుడు సమస్త జీవకోటిపై ఒకే విధమైన వాత్సల్యాన్ని ప్రదర్శిస్తాడని 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే...' అని ప్రపంచానికి చాటిచెప్పారు. కులమతవర్గవర్ణవిచక్షణ రహితంగా సమదృష్టిని అలవరచు కోవాలని ఈ సంకీర్తన ద్వారా చాటి చెప్పారు.

అన్నమయ్య సంస్కరణాభిలాషి. ఆయన జీవితం, సారస్వతం వేంకటపతి చుట్టూ పరిభ్రమించినా భక్తి బోధకమైన ఆ కమనీయ సంకీర్తనలు లోకహితాన్ని కోరేవి. ఉదారతత్వాన్ని, సమతను ప్రబోధించేవి. అజ్ఞాను లకు జ్ఞానప్రబోధకాలు. ప్రతి తాత్విక సంకీర్తనలోనూ ఎన్నో జీవనసత్యాలు ఉన్నాయి. 'ఎక్కువ కులజుడైన హీనకులజుడైన/నిక్కమెరిగిన మహానిత్యుడే ఘనుడు' కీర్తనలో... హరి భక్తిలేని వేదాధ్యాయనపరుల కంటే సదా విష్ణుపాదాలను ఆశ్రయించే చదువులేని తక్కువ కులజుడు ఉన్నతుడు. వేదాంతాన్ని అధ్యయనం చేసి హరి భక్తిలేని సన్యాసి కంటే నిరంతరం విష్ణువును స్మరించే అణగారిన వర్గాలు వారు మిన్న' అని గట్టిగా చెప్పారు.

'ఏ కులజుడేమి యెవ్వడైన నేమి/ఆకడ నాతడె హరి నెరిగినవాడు' సంకీర్తనలో భగవంతుడి దాస్యానికి సామాజిక భేదం అడ్డుకాదని, హరిని తెలుసుకున్న వాడే ఉన్నతుడని ప్రకటించారు. ఏ మతమైనా, ఏ కులమైనా భగవత్ సంకల్పంతోనే ప్రవర్తిల్లు తున్నాయని, మధ్యలోని భేదభావాలు మానవ కల్పితాలని అభిప్రాయపడ్డారు. తన సంకీర్తనలలో లోకనీతిని, మానవజీవన రీతిని వర్ణించి మహితమైన హితోపదేశం చేశారు 'కడుపెంత తాకుడుచు కుడుపెంత దీనికై/పడని పాట్ల నెల్ల పడి పొరలనేలా' కీర్తన మనిషి దురాశను ఎత్తిచూపుతూ, పట్టెడన్నం పట్టే కడుపు కోసం పుట్టెడు కష్టాలను తలకెత్తుకోవడం ఎందుకు? అనే సందేశాత్మక ప్రబోధాన్ని అందిం చారు. 'అరయ నాపన్నునికి అభయమ్మీవలె గాక/ ఇరవైన సుఖిని కావనేల'.... కష్టాలలో ఉన్నవారికి అండగా నిలవాలి తప్ప సుఖాలలో తేలియాడే వారికి చేయూత అవసరం లేదంటూ ఆపన్నులను ఆదుకో వలసిన ఆవశ్యకతను చాటి చెప్పారు. 'చీకటిలోని వారికి దీపంతో దారి చూపాలి కానీ కాంతి ఉన్నచోట దానితో పనేముంది?' (తెలియ చీకటికి దీపమెత్తక పెద్ద /వెలుగు లోపలికి వెలుగేల)అని ప్రశ్నించారు.

'నానాటి బతుకు నాటకము' సంకీర్తనలో పుట్టడం, పోవడం నిజం. జనన, మరణాల మధ్య జరిగేదంతా నాటకం. కైవల్యం శాశ్వతం. తినే అన్నం, కట్టే వస్త్రం మినహా ఇతర తాత్కాలిక భోగాల కోసం పడే పాట్లు నాటకం. వీటిని అధిగమించ గలినప్పుడే కైవల్యం. జ్ఞానదృష్టి కలిగిన వారికి ఈ బతుకు కల లాంటిది. ఈ తత్వాన్ని తెలుసుకుంటే మోక్షం. లేదా బంధాలలో కొట్టు మిట్టాడక తప్పదు (తెలిసితే మోక్షము తెలియకున్న బంధము/కలవంటిది బతుకు ఘనునికిని) అని వివరించారు. అంటే ఈ దేహం మీద ఆశ, మమకారంలేని వారికి సుఖ దుఃఖాలు సమానం. నిష్కామకర్ములకు పాప పుణ్యాలతో నిమిత్తంలేదు.

ప్రజల భాషకు సాహిత్య గౌరవం కలిగించిన తొలి వాగ్గేయకారుడు అన్నమయ్య. జానపదులకు ప్రాణప్రదుడు. వారి జీవభాషను తన సంకీర్తనలలో ప్రాణశ్వాసంగా నిలిపిన సాహితీమూర్తి. ఆయన సంకీర్తనలను కేవలం భక్తిభావంతో కాక అందులోని సామాజిక అంశాల పట్ల దృష్టి సారిస్తే, ఆయన దీర్ఘదర్శిత్వం, నేటి సమాజానికి ఆయన సంకీర్తనల అవసరం ఎంతో అవగతమవుతుందంటారు సాహితీ విశ్లేషకులు. ★

# సంచలనాల లలన

'చదువు అంటే? డిగ్రీలు సంపాదించడం కాదు, కేవలం విజ్ఞానాన్ని పొందడమూ కాదు' అంటారు నైనా జైస్వాల్. 'ఆ రెండూ కాక, మరి ఇంకేమిటి?' అని మనం ప్రశ్నిస్తే, ఆమె ఇచ్చే ఏకైక సమాధానం ఏమిటో తెలుసా? 'నిత్యజీవితంలో ఎదుగుదలకు మరో పేరే చదువు' అని.



ఈమె వయసు రెండు పదులకు మరో రెండేళ్లు ఎక్కువ. 22. ఇదే పేరు (నైనా) వినగానే, మనకు గుర్తొచ్చేది టేబుల్ టెన్నిస్. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణి. అటువంటప్పుడు చదువు గురించీ చెప్తున్నారేమిటో! అని ఆశ్చర్యం కలుగుతుంది ఎవరికైనా. అందులోనే కాదు, ఇంకా అనేక అంశాల్లో ప్రతి ఒక్కరినీ విస్మయపరచే పనులు చేయడం తనకు అలవాటైన విద్య. ఇంత పిన్న వయస్కురాలు ఈ మధ్య రాజమహేంద్రవరంలోని నన్నయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ (డాక్టరేట్) అందుకున్నారు. 'ఇందులోనూ రికార్డేనా'.... అని ఆంధ్రప్రదేశ్ గవర్నర్, వర్సిటీల ఛాన్సెలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చిరునవ్వుల ప్రశంసను వినమ్రంగా స్వీకరించారు. అంతటి సంచలనాల లలన గురించి...

నైనాజైస్వాల్ పుట్టి పెరిగింది హైదరాబాద్‌లో. తల్లి భాగ్యలక్ష్మి, తండ్రి అశ్విన్‌కుమార్. ఏ ముహూర్తంలో 'నైనా' అని ఆ పిల్లకు పేరు పెట్టారో కానీ, అన్ని పనుల్లోనూ విశేషమే! బాలమేధావి, యువసాహసి అనే పేర్లకు సకల విధాలా అర్హురాలు. సహజ సిద్ధంగా ఉన్న ప్రతిభో, తల్లిదండ్రుల పెంపకం ప్రభావమో– ఏ పని చేపట్టినా అగ్రస్థాయికి చేరడమే!! ఏడేళ్ల ప్రాయంలోనే రామాయణ శ్లోకాలు కంఠస్థం చేసింది. ధారణ, జ్ఞాపకశక్తి తన సొంతమయ్యాయని నిరూపించింది. 'ఒకసారి చెప్తే, వింటే చాలు – ఠక్కున పట్టేస్తుంది' అంటూ మురిపెంగా చెప్తారు మాతృమూర్తి. ప్రత్యేకించి తల్లి, తనయది అంతంత విశేష అనుబంధం. ఇంకా విడమరచి చెప్పాలంటే, వారిద్దరూ క్లాస్‌మేట్స్.

**నేడు న్యాయవాదం రేపు సివిల్ సర్వీస్**

చదువుల తల్లి నైనా తన తల్లి భాగ్యలక్ష్మితో కలిసి లా కోర్సు (ఎల్.ఎల్.బీ)లో చేరారు. ఇద్దరూ ప్రథమ శ్రేణిలో కృతార్థులయ్యారంటే, ఆ కుటుంబ నేపథ్యాన్ని మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. 'న్యాయవాద వృత్తి అంటే ఎందుకు ఇంత మక్కువ? అని అడిగితే, 'నాన్న న్యాయవాది కాబట్టి న్యాయస్థానాల్లో సాగించే వాదనల్ని ఆసక్తిగా వినేదాన్ని'– అన్నారు నైనా. 'ఆయనను వింటూ, గమనిస్తూ, పెరిగాను. అందుకే లా కోర్సును విజయవంతంగా చేశాను. అలా అని న్యాయవాద వృత్తి స్వీకరిస్తానని కాదు. అసలు నా ప్రధాన లక్ష్యం – సివిల్ సర్వీసెస్. ఎలాగూ క్రీడా రంగంలో బిజీబిజీగా ఉన్నా, ఇంతలోనే లా కోర్సును అమ్మతో కలిసి పూర్తిచేశా. కీలక ధ్యేయం సాధించడానికి ఇది ఉపకరిస్తుందని నమ్ముతున్నా, చదువంటే ఎప్పుడూ ఇష్టమే. అమ్మతోపాటు కళాశాలకు వెళ్లడం మరీ ఇష్టం. పరీక్షలకు కలిసే సిద్ధమవడం ఇంకెంతో ఇష్టం. ఇప్పుడు మీకు బాగా అర్థమైందని అనుకుంటా. కన్నవారు ముందు నడిస్తే, ఆ అడుగుజాడే బిడ్డగా నాది. అన్నట్లు నాకు సోదరుడు ఉన్నాడు. వాడి పేరు అగస్త్య. మేమిద్దరం అమ్మానాన్న బాటలోనే నడుస్తున్నాం. దారిచూపే పని వారిదే. అందులో నడిచే బాధ్యత మాది!' అన్నారు ఆ చిచ్చర పిడుగు ఆడపిల్ల.

**వరస విజయాల ఖజానా**

'మీకు ఇంకో మాట కూడా చెప్తా. ప్రజా సంబంధాల రంగమంటే నాకెంతో ఆసక్తి. పదీ పదకొండేళ్ల నుంచే ఆ అభిరుచి ఉండేది. ఈ లోగా నాన్నే నా కన్నా ముందుగానే మాస్ కమ్యూనికేషన్స్ డిగ్రీ సాధించేశారు. అదే అనుభవంతో నాకెంతో శిక్షణ ఇచ్చారు. అమ్మ గురించి ముందే చెప్పానుగా. లా కోర్సులో నాకు క్లాస్‌మేట్ అయింది. ఇప్పటికీ తాను ఎంఎస్సీ. నా

# నైనా జైస్వాల్




ఆశయాలు నేను నెరవేర్చుకునేందుకు, వారిద్దరూ బాట చూపించారు. మాటలతో కాదు... చేతలతో' అంటున్నప్పుడు నైనా కళ్లు తళుక్కుమన్నాయి. అతి చిన్న వయసులోనే ఎస్ఎస్‌సీ చేసిన ఆమె; ఆ పరీక్షల హాజరుకు ప్రత్యేక అనుమతి పొందాల్సి వచ్చింది. భాగ్యనగర్‌లోనే ఇంటర్ చదివేసింది. జర్నలిజంలో గ్రాడ్యుయేషన్ చేసినప్పుడు, పోస్టుగ్రాడ్యుయేట్ కూడా అయినప్పుడు 'ఇంత చిన్నవయసులోనే ఇన్నిన్ని విజయాలా' అంటూ వరసబెట్టి ఆశ్చర్యపోవడం బంధుమిత్రుల, సన్నిహితుల, శ్రేయోభిలాషుల వంతైంది.

**రికార్డుల కథానాయిక**

దేశంలో పరిశీలించి చూస్తే, నైనాయే యంగెస్ట్ గ్రాడ్యుయేట్. పిన్న వయసులో అదీ అతి చిన్న ప్రాయంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అయిందీ ఆ అమ్మాయే. ఘన విజయ ప్రస్థానం గురించి వివరాలడిగితే, నాటి పదోతరగతి మొదలు నేటి డాక్టరేట్ దాకా పరంపరను మహదానందంగా గుర్తు చేసుకున్నారు. మొత్తం ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన యూనివర్సిటీ కేంబ్రిడ్జి. ఇంగ్లండ్‌లోనిది. అక్కడ పదో తరగతి కాగానే పరీక్షల జైత్రయాత్ర సాగించి, ఆరీత్యా ఆసియా ఖండంలోనే పిన్న వయస్కురాలిగా ప్రశంస పొందారామె. మన దేశంలో పీజీలోనూ అదే విధమైన విలక్షణత కనబరచి, తనకు తానే సాటిగా అన్నిటా అంతటా నిరూపించుకున్నారు. డాక్టరేట్‌లో తాను ఎంచుకున్న 'అంశం – వనితల సాధికారత'కు సంబంధించిందే. ఇలా ఎక్కడ అడుగు పెడితే అక్కడ, ఏ అంశం చేపడితే అందులో వరస ఘనతలు సాధించి బహుమేటిగా రికార్డుల హీరోయిన్ అయ్యారు. చదువులో, ఆటపాటల్లో, వాద్య సంగీత ప్రదర్శనల్లోనూ తానే అందరికన్నా మిన్న.



**జంధ్యాల శరత్‌బాబు**
**సీనియర్ జర్నలిస్ట్**

**వేగం... వెన్నతో పెట్టిన విద్య**

కంఠోపాఠం చేయడంతోపాటు, అతివేగంగా రాయడంలోనూ నైనాది మరో రికార్డు. ఆమె టైప్ చేస్తుంటే, క్షణాల్లో అక్షరాల్ని కుమ్మరిస్తుంటే, ఆ మిషన్ అల్లలాడాల్సిందే. కీబోర్డు మొత్తాన్నే తన అధీనంలోకి తీసుకునే విధానం ఆ అమ్మాయికి ఎంతో బాగా తెలుసు. మనో, వాయు వేగం అంటారు కదా!... అటువంటివన్నీ అనుభవంలోకి తెచ్చుకోవడం పరిపాటిగా మారిందనాలి. కుడి చేతితో ఎంత ధాటిగా రాస్తుందో, ఎడమ చేతితోనూ అంతే! రాతలు, చేతల్లో ప్రభంజనాలు సృజించగల ఆమె మాటల్లో కూడా దీటుతనమే ప్రతిఫలిస్తుంది. ఎన్నెన్నో రికార్డులు తన ఖాతాలో జమపడుతున్నా, అనేకం జతచేరుతున్నా, ఆ యువతి మాటల్లో వినయ విధేయతలే జాలువారుతుంటాయి. ఎదిగినా, ఒదిగినా ఆమెకు సమంగా మరెవ్వరూ ఉండలేరని అనిపిస్తుంది. ఆదర్శం, స్ఫూర్తి – వీటికి ఒకే ఉదాహరణగా తనవైపే వేలు చూపుతారు ఎవరైనా. అదీ నైనా శిఖరాగ్రత.

**పరిణత మనస్కురాలు**

ఆటపాటల్లో జగజ్జెట్టి అనేందుకు బోలెడన్ని నిదర్శనాలు. పదిహేనేళ్ల వయో విభాగం టెన్నిస్ పోటీల్లో తానే నెంబర్‌వన్. జాతీయ స్థాయిలో ఛాంపియన్‌గా అనేక పర్యాయాలు స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు. అప్పట్లో వరసగా పలు సంవత్సరాలు హ్యాట్రిక్ విన్నర్ అయ్యారు. అంతర్జాతీయంగా ఎన్నోసార్లు బంగారు పతకాలను పొందారు. ఆసియా స్థాయిలో, హాంకాంగ్ పోటీల్లో తిరుగులేని పటిమ తనదని చాటి చెప్పారు. పుష్కరకాలం క్రితమే ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ వారి 'వరల్డ్ హోప్స్ టీమ్'కి ఎంపికైన తొలి తెలుగుతేజం, వనితా కిరణం నైనా జైస్వాల్. ఎంచుకున్న ఏ రంగంలోనైనా, తానుగా చేపట్టిన ఎటువంటి విద్యలోనైనా 'ప్రథమం' అనిపించుకున్న భారత జాతీయ కీర్తి కిరీటధారిణి. వయసుకు మించిన అనేక రెట్ల పరిణతి ఆమెది.

**అన్నింటా పెద్దపీట**

'మనిషికి మరణం ఉంటుంది, మానవత్వానికి ఉండదు...ఆహారం లేకపోవడం పేదరికం కాదు, కుటుంబంలో ప్రేమంటూ లేకపోవడమే దారిద్ర్యం.. మంచిని పంచుకుంటేనే అది ఉత్తమ జీవితం' ఇవన్నీ నైనా ప్రసంగ అంశాలు. వీటి గురించి సభల్లో ఆమె చెప్తున్నంతసేపూ అందరి కళ్లు, చెవులూ అటువైపే! సంచలనం అనే పదానికి అర్థం ఏమిటన్నది ఆమెను చూస్తేనే తెలుస్తుంది. ప్రముఖత్వానికి నిర్వచనం ఏమిటన్నది ఆ మాటలు వింటే మనకి అవగతమవుతుంది. జాతికి సగర్వకారణం. ★

**ఆటపాటల్లో జగజ్జెట్టి అనేందుకు బోలెడన్ని నిదర్శనాలు. పదిహేనేళ్ల వయో విభాగం టెన్నిస్ పోటీల్లో తానే నెంబర్‌వన్. జాతీయ స్థాయిలో ఛాంపియన్‌గా అనేక పర్యాయాలు స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు. అప్పట్లో వరసగా పలు సంవత్సరాలు హ్యాట్రిక్ విన్నర్ అయ్యారు. అంతర్జాతీయంగా ఎన్నోసార్లు బంగారు పతకాలను పొందారు. ఆసియా స్థాయిలో, హాంకాంగ్ పోటీల్లో తిరుగులేని పటిమ తనదని చాటి చెప్పారు. పుష్కరకాలం క్రితమే ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ వారి 'వరల్డ్ హోప్స్ టీమ్'కి ఎంపికైన తొలి తెలుగుతేజం, వనితా కిరణం నైనా జైస్వాల్.**

కథ

# అడివి నడిమి స్వామి గుడి

పాలపర్తి జ్యోతిష్మతి

కారు ఆ కూడలిలో పక్కకి తిరగగానే, బాణం గుర్తుతో దారి చూపిస్తున్న 'అడివి నడిమి స్వామి గుడి' అన్న పెద్దబోర్డు కనిపించింది. "అన్నయ్యా!" అంటూ అరిచినట్టు పిలిచి ఆ బోర్డు చూపించింది వసంత నాకు.

"వెళ్దామా?" అంది ఉత్సాహంగా.

"ఆ గుడికా?" అని అడిగాడు డ్రైవరు వెనక్కి బోర్డువైపు చెయ్యి చూపిస్తూ.

"అవును, వెళ్దాము" అన్నాన్నేను ఇద్దరికీ ఒకేసారి సమాధానం చెప్తూ.

"అడవి మధ్యలో ఎక్కడో ఉంటుంది. దారి కనుక్కోగలమంటావా?" సందేహంగా అడిగింది వసంత.

"దారి కనుక్కోడం కష్టమేముందమ్మా? ఇక్కడి లాగే ఎక్కడికక్కడ బోర్డులు పెట్టే ఉంటారు" అన్నాడు డ్రైవరు.

"గూగుల్ మ్యాప్స్‌లో చూసుకుంటూ వెళ్లవచ్చులే గానీ ఈ గుడి గురించి మీ కెట్లా తెలుసు?" అడిగాడు వసంత భర్త సతీష్.

"ఈపాటికి గూగుల్ మ్యాప్స్‌లోకి చేరం టుందా?" తనలో తనే గొణుక్కుంది వసంత.

"ఆ గుడి గురించి మేమెప్పుడూ వినలేదు, మీ కెట్లా తెలుసు?" వదలకుండా నొక్కి అడిగింది నా భార్య సుమతి.

వసంత వాళ్లిద్దరికి మేము పూర్వం ఆ గుడికి వెళ్లినప్పటి సంగతులు ఆవేశంగా చెప్పడం మొదలు పెట్టింది. నేను గతం తాలూకు ఆలోచల్లోకి జారుకున్నాను.

* * *

ముప్పయ్ ఏళ్ల క్రితం మా పెదనాన్నగారి అబ్బాయి రాజేష్ పెళ్లికి, వాళ్ల అత్తగారి పల్లెకి ఇటువైపు వచ్చాము అమ్మ, నాన్న, నేను, వసంత. ఇప్పుడు మళ్లీ రాజేష్ కూతురి పెళ్లికి ఆ పల్లెకే వెళు తున్నాము.

అప్పుడు దగ్గరిలోని పట్నంలో రైలు దిగి ట్యాక్సీ చేసుకుని పల్లెకి వెళ్లాము. ఇప్పుడు సరాసరి హైదరాబాదు నుంచి సొంత కారులో వస్తున్నాము.

అప్పుడు ఈ మలుపు తిరగగానే "మనం పల్లెకి వెళ్లే దారిలో కొద్దిగా పక్కకి వెళితే 'అడివి నడిమి స్వామి గుడి' ఉంది సార్! వెంకటేశ్వరస్వామి గుడి, చాలా మహిమగల స్వామి అని ఈ చుట్టుపక్కల గ్రామాల్లో ప్రసిద్ధి. మళ్లీ వెనక్కి రావక్కర్లేదు, అట్నించి అటే పల్లెకి వెళ్లిపోవచ్చు. చూస్తారా?" అని అడిగాడు ట్యాక్సీ డ్రైవరు.

"తప్పకుండా చూడాలి. ఇంత దగ్గరికి వచ్చి అంత మహిమగల స్వామిని చూడకుండా ఎట్లా వెళ్తాం? మళ్లీ మళ్లీ వస్తామా ఏంటి?" అంది అమ్మ, నాన్న సమాధానం చెప్పే లోపు.

'సరే' అన్నట్టు తలూపాడు నాన్న.

కాసేపటికి మెయిన్ రోడ్డునుంచి పక్కకి తిరిగి మట్టి రోడ్డు ఎక్కింది కారు. గతుకుల బాటమీద ఊగిసలాడుతూ వెళ్తోంది కారు. రోడ్డుకి రెండుపక్కలా దట్టమైన చెట్లతో అడవిలానే ఉంది మార్గమంతా. ఓ పావుగంట అట్లా వెళ్లేటప్పటికి కుదుపులకి కూర్చోలేక ఇబ్బంది పడుతూ నాన్న "ఇంకా ఎంత దూరం?" అని అడిగాడు.

"తొందర పడితే ఎట్లా? మహిమగల స్వామి అంత తేలిగ్గా కనిపిస్తాడా?" అంది అమ్మ.

"వచ్చేశాం సార్! అదిగో ఆ చింతచెట్టు పక్కన మలుపు తిరగ్గానే గుడి కనిపిస్తుంది" అన్నాడు డ్రైవరు.

కారు గుడి దగ్గర్లో ఆగింది. చిన్న గుడి, పురాతన రాతి కట్టడం, గుడిని కప్పేసినట్లున్న చెట్లు, చెట్లవల్ల వచ్చిన చల్లదనం, చాలా ఆహ్లాదకరంగా ఉంది వాతావరణం. గుడికి ఒక మూలగా బావి, బావి గట్టుమీద చేద ఉన్నాయి.

గుళ్లోంచి బయటికి వచ్చి గుడికి తాళం వెయ్యబోతున్న పూజారి మమ్మల్ని చూడడంతోటే "రండి, రండి!" అంటూ ఆనందంగా ఆహ్వానించి లోపలికి తీసుకెళ్లాడు. ముందు ఒక చిన్న గది, వెనక ఇంకా చిన్న గర్భాలయం, అంతే గుడి మొత్తం. బయటికంటే చల్లగా ఉంది గుడి లోపల.

పూజారి అర్చనకి ఏర్పాట్లు చేస్తుంటే "ఈ దారిన వెళ్తుండగా ఇక్కడ ఒక గుడి ఉందని డ్రైవరు చెప్తే ఇటు వచ్చాము. మేం కొబ్బరికాయ కూడా తీసుకురాలేదు" మొహమాటంగా అంది అమ్మ.

"ఏం ఫరవాలేదమ్మా! పొద్దున్నే పిల్లాడికి నామకరణం చేసుకోడానికి పల్లె జనం వచ్చారు. ప్రసాదంతో బాటు నాలుగు కొబ్బరికాయలు తెచ్చారు వాళ్లు. రెండు వాళ్ల పేరుమీద కొట్టించుకున్నారు. మిగతా రెండూ ఇక్కడే వదిలి వెళ్లారు. వాటిలో ఒక కాయ మీపేరున కొడతానులెండి" అన్నాడు పూజారి.

అర్చన పూర్తయ్యాక "దేవుడిసొమ్ము కదా, కొబ్బరికాయ ఖరీదెంతో చెప్పండి" అంది అమ్మ. నవ్వి ఊరుకున్నాడు ఆయన. అమ్మ అటూఇటూ చూసి "హుండీ లేదా?" అని అడిగింది.

"లేదమ్మా! మీకు తోచినంత హారతి పళ్లెంలో



వెయ్యండి” అన్నాడా యన.

అమ్మ హారతి పళ్లెంలో వేసిన డబ్బుని సంతోషంగా తీసుకుని కళ్లకద్దుకుని బొడ్లో దోపుకుంటూ “దేవుడి సొమ్ము ఒక్క పైసాకూడా నేను తీసుకోను. అంతా దేవుడి కైంకర్యానికే” అన్నాడు.


బయటికి వచ్చాక పూజారి గుడికి తాళం వేస్తుంటే “ఇందాక తాళం వెయ్యబోతుండగా మేమొచ్చాము. ఇంటికెళ్లబోయేవారు ఆగిపోయి మళ్లీ అర్చన చేశారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టామేమో” అంది అమ్మ.

“అయ్యో! అట్లా అనకండమ్మా! నాకు ఇబ్బంది కాదు, చాలా సంతోషం. ప్రతిరోజూ ఉదయం రాగానే అర్చన చేస్తాను. ఒక్కోరోజు చుట్టుపక్కల పల్లెల వాళ్లు వస్తారు అర్చన చేయించుకోడానికి, ఒక్కోరోజు ఎవరూ రారు. స్వామికి ఉదయం చేసిన అర్చన ఒక్కటే అవుతుంది. రోజులో ఎన్ని ఎక్కువసార్లు అర్చన చెయ్యగలిగితే అంత సంతోషంగా, సంతృప్తిగా ఉంటుంది నాకు. ఎవరూ రానిరోజు ఏదో దిగులుగా ఉంటుంది. మీరు ఎంతో దూరం నుంచి వచ్చారు. మీకోసం అర్చన చేసినందుకు ఈరోజు నాకు చాలా ఆనందంగా ఉంది” ఉద్వేగంతో చెప్పాడు పూజారి.

“మీకు ఇంటికెళ్లడానికి తొందర లేకపోతే ఈ గుడి చరిత్ర చెప్తారా?” అడిగింది అమ్మ.

“చరిత్ర అంటూ పెద్దగా ఏం తెలీదమ్మా! గుడి గురించి నాకు తెలిసిన విషయాలు చెప్తాను. ఇక్కడికి అందరూ చుట్టుపక్కల పల్లెలవాళ్లే వస్తారు. దూరప్రాంతాల నుంచి ఎవరూ రారు. అందుకని గుడి గురించి నాకు తెలిసిన కాసిన్ని విషయాలనైనా ఎవరికైనా చెప్పే అవకాశం ఇంతవరకూ రాలేదు. ఇంటికెళ్లే తొందరేం లేదు, ఒకవేళ ఉన్నా ఆపుకుని మీకు గుడి గురించి చెప్పడమే నాకు సంతోషం” అంటూ దీర్ఘంగా ఊపిరి తీసుకుని చెప్పడం మొదలు పెట్టా డాయన.

“పదేళ్ల క్రితం పశువుల్ని మేపుకుంటూ ఇటువైపు వచ్చాడో కుర్రాడు. వాడు మా పల్లె భూస్వామి దగ్గర పాలేరు. ఈ గుడిని చూడడంతోటే వాడు పరుగు పరుగున వెళ్లి యజమానికి చెప్పాడు. ఆయన హుటాహుటిన బయలుదేరి వచ్చాడు. వెంటనే గుడిని పునరుద్ధరించాలని నిర్ణయించుకున్నాడు. గుడి చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కల్ని పీకించాడు. గుడి ఏ కాలంనాటిదో తెలిపే ఆధారాలేవీ దొరకలేదు. పురాతన రాతి కట్టడాన్ని ఆధునీకరణ చెయ్యడం ఆయన కిష్టం లేదు. గుడిని అట్లానే ఉంచి మొత్తం శుభ్రం చేయించారు. ఈ బావికూడా ఆయనే తవ్వించారు. చేద ఇరవైనాలుగ్గంటలూ అక్కడే ఉంటుంది. ఎవరైనా తీసుకెళతారన్న భయం లేదు. అంతా ఆయనే చూసుకుంటాడు” అంటూ గుడివైపు తిరిగి నమస్కారం చేసి మళ్లీ చెప్పడం మొదలు పెట్టాడు. “మా భూస్వామే నన్ను అర్చకునిగా నియమించాడు. దేవుడి కైంకర్యానికి, మా కుటుంబ పోషణకు రెండెకరాల పొలం ఇచ్చాడు. కౌలు రైతే పొలం వ్యవహారాలు చూసుకుంటాడు. ప్రతిరోజూ ఇంటినించే పూజాద్రవ్యాలు తీసుకొచ్చి భూస్వామి



పేరుమీద ప్రథమ అర్చన చేస్తాను, తరువాత ఆ దేవుడి దయ. ఏ రోజు నా చేత ఎన్నిసార్లు అర్చన చేయించుకో దలుచుకుంటే ఆ రోజు అంతమందిని పంపుతాడు.”

“గుడిలో అర్చకులుగా చేరకముందు ఏం చేసేవారు?” అడిగింది అమ్మ.

“పల్లెలోనే పెళ్లిళ్లు, పూజలు, వ్రతాలు చేయిస్తూ ఉండే వాడిని. అప్పుడూ జరుగుబాటుకేమీ ఇబ్బంది ఉండేది కాదు, ఇప్పుడు అసలే లేదు. చుట్టుపక్కల పల్లెలవాళ్ల కోసం దేవుడికి పూజలు చేస్తున్నానన్న తృప్తి ఒకటి అదనంగా సంపాదించుకుంటున్నాను ఇప్పుడు. జీవితం ప్రశాంతంగా జరిగిపోతోంది” అని చెప్పి మమ్మల్ని కారెక్కమన్నట్టు చేత్తో చూపించి ఆయన ఇంటికి బయలుదేరారు.

దాహం లేకపోయినా సరదాగా బావిలో నీళ్లు చేదుకుని తాగి కారెక్కాం.

“ఎంత బాగుందో ఇక్కడ, వెళ్లబుద్ధవట్లేదు” అంటూ ఆ ప్రదేశాన్ని వదలలేక వదలలేక వదిలి వచ్చింది వసంత.

* * *

నేను గతకాల యాత్రనించి ఇహలోకంలోకి వచ్చేటప్పటికి వసంత కథ చెప్పడంకూడా పూర్తయింది. అప్పటికే మెయిన్ రోడ్డునుంచి పక్కకి తిరిగి మట్టి రోడ్డు ఎక్కిన ప్రాంతానికి చేరాం. కానీ ఇప్పుడక్కడ ఉన్నది మట్టిరోడ్డు కాదు, విశాలమైన సిమెంటు రోడ్డు. ఆ దారిపొడవునా బాణం గుర్తులతో గుడికి దారి చూపిస్తున్న బోర్డుల్ని, కనుచూపుమేర విస్తరించి ఉన్న బీళ్లను, సూర్యుడి భగభగల్ని, రయ్యిం రయ్యిన పరుగెత్తుతున్న వాహనాల్నీ నేను, వసంత సంభ్రమంగా చూస్తూ గతానికి వర్తమానానికి లంకె కుదుర్చుకునే ప్రయత్నంలో ఉండగానే కారు గుడిదగ్గర ఆగింది.

“ఇంత మారిపోయింది ఏంటన్నయ్యా?” అంది వసంత నా చెయ్యి గట్టిగా పట్టుకుని.

“దేవాదాయ శాఖవాళ్లు తీసేసుకుని ఉంటారు” అన్నాన్నేను.

వాతావరణం వేడిగా ఉంది. నెమ్మదిగా గుళ్లోకి నడవడం మొదలుపెట్టాం.

గుడి చుట్టూ పెద్ద ఆవరణ కట్టారు. వాహనాలు నిలుపుకోడానికి కేటాయిం చిన విశాలమైన స్థలం క్రింద చేదబావి కప్పబడి పోయింది. గుడి ఎదురుగా కొబ్బరికాయలు, ఆటబొమ్మలు, ప్రసాదాలు, తినుబండారాలు, పూజాసామగ్రి అమ్మే దుకాణాలు చాలా వెలిశాయి. గుళ్లోకి వెళ్లడానికి పెద్ద క్యూలైన్ కట్టారు. బయటే కొబ్బరికాయలు కొట్టడానికి చోటుని నిర్దేశించే బోర్డు వేళ్లాడదీశారు. అడుగడుగునా హుండీలు పెట్టారు. గర్భగుడి పాతది అలాగే ఉంచి ముందు పాతగది తీసేసి చుట్టూ వసారాతో రెండు పెద్ద గదులు నిర్మించారు. మొదటి గదిలోకి ప్రవేశించగానే బయటి కంటే వేడిగా సెగ కొట్టింది. నెమ్మదిగా అడుగులో అడుగేసుకుంటూ క్యూ కదిలి రెండో గదిలోకి కాలు పెట్టగానే ఏసీగాలి చల్లగా తాకింది. దేవుడి సన్నిధికి వెళ్లేటప్పటికి తోపులాట ఎక్కువైంది. పూజారి నిర్వికారంగా కొబ్బరికాయలు కొట్టి తెచ్చినవాళ్ల దగ్గరి నుంచి చిప్పలు తీసుకుని దేముడి వైపు చూపించి తిరిగి ఇచ్చేస్తున్నాడు. యమకింకరుల్లా “కదలండి, కదలండి” అని జనాన్ని నెడుతూ ఒక మనిషి, “కానుకలు హుండీలో వెయ్యండి” అని భక్తుల్ని అదిలిస్తూ ఇంకొక మనిషి గర్భాలయం ముందు నిలబడి ఉన్నారు.

దర్శనం సరిగా చేసుకున్నామా? లేదా? అసలు దైవదర్శనం అయిందా? లేదా? అన్న అనుమానంతో గుళ్లోంచి బయటపడ్డాం. బయటికి రాగానే బల్లమీద తీర్థం, శఠగోపం పెట్టుకుని ఒక పూజారి ఉన్నాడు. కాస్త ముందుకి వెళితే చిన్న అంజనేయస్వామి గుడి, గరుడాలయం ఉన్నాయి. రెండు గుళ్లలో ఇద్దరు పూజారులున్నారు. ఇద్దర్లో కాస్త తీరిగ్గా ఉన్న పూజారిని పట్టుకుని వసంత ఇంటర్వ్యూ మొదలు పెట్టింది.

దర్శనం సరిగా చేసుకున్నామా? లేదా? అసలు దైవదర్శనం అయిందా? లేదా? అన్న అనుమానంతో గుళ్లోంచి బయటపడ్డాం. బయటికి రాగానే బల్లమీద తీర్థం, శఠగోపం పెట్టుకుని ఒక పూజారి ఉన్నాడు. కాస్త ముందుకి వెళితే చిన్న అంజనేయస్వామి గుడి, గరుడాలయం ఉన్నాయి. రెండు గుళ్లలో ఇద్దరు పూజారులున్నారు. ఇద్దర్లో కాస్త తీరిగ్గా ఉన్న పూజారిని పట్టుకుని వసంత ఇంటర్వ్యూ మొదలు పెట్టింది.



“గుడిని దేవాదాయశాఖ తీసుకుందా” అని అడిగింది మొదటగా.

“అవును మేడమ్! ఇప్పుడేం, ఇరవై ఎనిమిది సంవత్సరాలయ్యింది...”

“ముప్పై సంవత్సరాలక్రితం మే మొచ్చాం...” పూజారి మాటలకి అడ్డుపడి వసంత చెప్పబోతుంటే, వసంతని మాట్లాడ నివ్వకుండా ఆయన మళ్లీ మొదలు పెట్టాడు.

“దేవాదాయశాఖ తీసుకోకముందు పక్క పల్లెలోని భూస్వామి అధీనంలో ఉండేది గుడి. గుడి బయట పడినప్పుడు తనంతటతనే గుడిని బాగుచేయించి, పూజారిని నియమించి, ఓ రెండెకరాల భూమిని గుడిమాన్యంగా ప్రకటించి, తనని తనే ధర్మకర్తగా నియమించుకున్నాడు ఆ భూస్వామి. అప్పట్లో గుడిని దర్శించిన మీబోటి వాళ్లెవరి మూలంగానో ప్రభుత్వానికి ఈ అరాచకం తెలిసి వెంటనే స్వాధీనం చేసేసుకుంది. ఆ పూజారినికూడా తీసేసింది. ఇప్పుడు మేం నలుగురు పూజారులం ఉన్నాం. ప్రతివారం మా స్థానాలు మారుతూ ఉంటాయి. ప్రధాన ఆలయంలో అర్చనలు చేసే పని ఎక్కువ శ్రమగా ఉంటుంది. మామూలు రోజుల్లోనే మూడో నాలుగో అర్చనలు ఉంటాయి. రాత్రయ్యేసరికి అలసిపోతాం. ఇంక పర్వదినాల్లో, ధనుర్మాసంలో అయితే ఓ పది అర్చనలదాకా వస్తాయి. పొద్దు న్నొకళ్లు, సాయంత్రం ఒకళ్లు చేసుకోవలసిందే. రోజంతా ఒక్కరమే చెయ్యడం మా వల్ల అయ్యే పని కాదు” అతిశయంగా చెప్పాడు.

‘‘ఆ పాతపూజారి ఇప్పుడెక్కడున్నారు?’’ ఆరాటంగా అడిగింది వసంత.

“తెలీదు” క్లుప్తంగా సమాధానం చెప్పాడాయన.

వసంత నిస్పృహగా నిట్టూర్చి కదలబోయింది.

“గుడి చరిత్ర వినరా?” వెళ్ళిపోతామేమోనన్న కంగారుతో అడిగాడాయన.

“విన్నది చాలు” అంటూ రెండడుగు లేసింది వసంత.

‘‘చెప్పండి, వింటాం’’ అంటూ వసంతని చెయ్యపట్టుకుని లాగి ఆపింది సుమతి.

“ఫలానా కాలంలో ఫలానా రాజు కట్టించిన గుడి ఇది...” అంటూ మొదలు పెట్టి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నాక జరిగిన అభివృద్ధిదాకా, ఉన్నదీ, లేనిదీ ఏదేదో చెప్పుకొచ్చాడు. అంతా అయిపోయాక మేమెళ్లబోతుంటే చెయ్యి చాపాడు. సతీష్ వందరూపాయల కాగితం ఆయన చేతిలో పెట్టాడు. ‘ఇంతేనా’ అన్నట్టు చెయ్యి కదిల్చాడు ఆయన. సుమతి పర్సు తియ్యబోతుంటే వసంత సుమతి చెయ్యి పట్టుకుని లాక్కెళ్లింది. వెనకే నేను, సతీష్ కదిలాం. బయటికొచ్చి కూల్ డ్రింకులు తాగి, ముందు జాగ్రత్తగా రెండు మంచినీళ్ల సీసాలు కొనుక్కుని కారువైపు నడిచాం.

‘‘ఇంతకుముందు మనం చూసినదానికీ, ఇప్పటికీ ఎంత తేడా...?” అంది వసంత గొంతులో ఏదో దిగులు ధ్వనిస్తుండగా.

‘‘ఆయనక్కావలసింది జరిగేట్టు ఆయనే చూసుకుంటాడు” అంది సుమతి గుడివైపు తిరిగి భక్తిగా దణ్ణం పెట్టుకుంటూ.

‘అడివి నడిమి స్వామి గుడి’ చుట్టుపక్కల కనుచూపుమేరలో పిసరంత పచ్చదనం ఎక్కడైనా కనిపిస్తుందేమోనని వెతుకుతున్న నా ఎదురుగా ‘ఆయన అంటే ఎవరు?’ అన్న ప్రశ్న కొండలా వచ్చి నిలబడింది. ★



ఆయననూ, సంస్కృతాంధ్రాలకు ఆయన చేసిన నిరుపమాన సేవలనూ అవలోకిస్తే 'పూర్ణఘట న్యాయం' (నిండుకుండ తొణకదు అన్నట్టు) గుర్తుకు వస్తుంది. ఆయనే ఆచార్య రవ్వా శ్రీహరి (సెప్టెంబర్ 12, 1943–ఏప్రిల్ 21, 2023). పడుగూపేకల వంటిది ఆయన జీవితం. ఒక సాధారణ చేనేత పనివారి కుటుంబంలో పుట్టిన ఆచార్య శ్రీహరి విశ్వవిద్యాలయ అధ్యాపకునిగా, ఆచార్యునిగా, కులపతిగా ఒక్కొక్క మెట్టు ఎక్కారు.

# ఆయనొక నిండుకుండ

నల్లగొండ జిల్లా, వలిగొండ మండలం, వెల్వర్తి గ్రామంలో శ్రీహరి పుట్టారు. తల్లి నరసమ్మ, తండ్రి నరసయ్య. ఐదో తరగతిలో ఉండగానే అమ్మ కన్నుమూశారు. ఒకరోజు అనుకోకుండా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి సంస్కృత విద్యాపీఠం విడుదల చేసిన ప్రకటన చూసి, ఆ సంస్థలో చేరారు. తరువాత సీతారాంబాగ్ సంస్కృత కళాశాలలో డీఓఎల్, జీవోఎల్ వ్యాకరణం అభ్యసించారు. తర్కం, విశిష్ట అద్వైతం, వేదాంతశాస్త్రాలలో ప్రావీణ్యం సంపాదించారు. ఆపై తెలుగు పండిట్ కోర్సు, బీఏ, ఎమ్మే కూడా పూర్తి చేశారు. 'భాస్కర రామాయణం–విమర్శాత్మక పరిశీలనము' అన్న అంశం మీద పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఆచార్య బిరుదురాజు రామరాజు సాయంతో అక్కడే అధ్యాపకుడిగా పనిచేశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యుడిగా పదిహేడు సంవత్సరాలు సేవలు అందించారు. కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం సహా ఎన్నో పురస్కారాలు పొందారు. 2002లో ద్రావిడ విశ్వవిద్యాలయం కులపతిగా నియమితులయ్యారు. 2011లో తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ విభాగానికి ఎడిటర్ ఇన్‌చార్జ్‌గా పనిచేశారు.

ఐదో తరగతి వరకు ఆయనది మామూలు చదువు. కానీ పరిస్థితులు సంస్కృత విద్యవైపు నడిపించాయి. 'బుల్తా ఖాయిదా' (ఉర్దూ పెద్ద బాలశిక్ష) పూర్తయింది. తల్లి పోయిన తరువాత తండ్రి ఇక చదివించలేనని చెప్పేశారు. ఆ మాట, చదువు మీద ఉన్న ఇష్టం యాదగిరిగుట్టకు పంపాయి. అక్కడ చదువు, భోజన వసతి ఉచితం. కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, సురవరం ప్రతాపరెడ్డి, మందుముల నరసింగరావు దయతో అందులో ప్రవేశం దొరికింది. వేకువనే లేవడం, కొందరు సంధ్యావందనం చేసుకుంటూ ఉంటే, మిగిలినవారు పురాణ పఠనం చేయడం, తరువాత ప్రసాదమే ఉపాహారంగా వడ్డించడం అన్నీ ఆయన ఏనాటికీ మరచిపోలేదు. ఆయన మొదటి గురువు కేరళ సుబ్రహ్మణ్యశాస్త్రి. గురువులు శఠగోప రామానుజాచార్యులు, ఖండవల్లి నరసింహశాస్త్రి, అమరవాది కృష్ణమాచార్యులు వంటివారిని ఆయన మరచిపోలేదు. రామానుజాచార్యులు ఇంటికి పిలిచి వ్యాకరణం ప్రత్యేకంగా బోధించేవారు. ఆ గురువు శిష్య వాత్సల్యం, శ్రీహరి శ్రద్ధాసక్తులు వ్యాకరణ సార్వభౌముడిని చేశాయి.

చదువుకున్నది సంస్కృతమే అయినా డాక్టర్ శ్రీహరి భాషాసాహిత్య సేవ బహుముఖాలుగా విస్తరించింది. అందుకు ఆయన రచనలే సాక్ష్యం. 'సంకేత పదకోశము', 'తెలంగాణ మాండలికాలు–కావ్యప్రయోగాలు' (మాండలికాలంటే తనకు ఎంతో ఇష్టమని ఆయనే చెప్పుకున్నారు), 'వ్యాకరణ పదకోశము', 'నల్లగొండ జిల్లా మాండలిక పదకోశము', 'శ్రీహరి నిఘంటువు' (సూర్యరాయాంధ్ర నిఘంటువులో చోటు దక్కని 35,000 పదాలతో), 'అన్నమయ్య సంకీర్తన నిఘంటువు', 'ప్రాకృతాంధ్ర నిఘంటువు' ఆయన వెలువరించారు. సంస్కృతంలో 'మాతృగీతమ్', 'పిరదౌసీ', 'తైలపాయికా' (గుర్రం జాషువ గబ్బిలం పద్యకావ్యానికి సంస్కృతానువాదం), 'ప్రపంచ నదీ', 'సంస్కృత వైజయంతి', 'అన్నమాచార్య సూక్తిసుధా' రాశారు. ఇక 'ఉభయభారతి', 'తెలుగు కవుల సంస్కృతానుకరణలు', 'తెలుగులో అలబ్ధ వాఙ్మయం', అన్నమయ్య భాషా వైభవం' డాక్టర్ శ్రీహరి విమర్శ, పరిశోధన గ్రంథాలు. పాణిని 'అష్టాధ్యాయి', 'లఘు సిద్ధాంత కౌముది' ఆయన సంస్కృతం నుంచి చేసిన తెలుగు అనువాదాలు. ఇవి కాకుండా 'సంస్కృత న్యాయదీపిక' ఆయన ఈతరం వారికి అందించిన చిరస్మరణీయ అక్షర కానుక. ఇది తెలుగు వివరణంతో కూడిన వేయి సంస్కృత న్యాయాల సంకలనం. ఈ పుస్తకం చదవడం గొప్ప అనుభూతి. అంతా దేవభాష అని సమ్మానించు కుంటున్నప్పటికీ సంస్కృత భాషకు ఉన్న లౌకిక పరిధి, విశ్వజనీనత ఈ న్యాయాలలో కనిపిస్తుంది. 'న్యాయం' అన్న పదానికి ఆయన చక్కని వివరణ ఇచ్చారు.

'న్యాయం అన్న పదానికి సంస్కృతవాచస్పత్య నిఘంటువులో ఇతరార్థాలతో పాటు వేదార్థాన్ని నిర్ణయించడానికి సాధనమైన అధికరణమనీ, లోకంలోనూ, శాస్త్రంలోనూ ప్రసిద్ధంగా కనిపించే దృష్టాంతమనీ రెండర్థాలు చూపబడ్డాయి' అని చెప్పారు డాక్టర్ శ్రీహరి. వ్యాకరణాది శాస్త్రాలలోను, సాహిత్యంలోనూ ఆయా విషయాలను నిరూపించేటప్పుడు ఈ న్యాయాలను ప్రయోగించడం పరిపాటి. విషయ నిరూపణ సందర్భంలో ఒక దృష్టాంతాన్ని చెప్పినప్పుడు న్యాయాలను ఉపయోగిస్తే విషయం మరింత స్పష్టంగా, లోతుగా తెలుస్తుంది. గాఢంగా తాకుతుంది. అందుకే పూర్వ పండితులు, కవులు, ఇతర మహానుభావులు అంతా న్యాయాలను ఆశ్రయించారు. కాబట్టి మన పురాతన సాహిత్యం సాకల్యంగా అర్థం కావాలంటే న్యాయాలను అధ్యయనం చేయడం అనివార్యమంటారు డాక్టర్ శ్రీహరి. 2006లో వెలువడిన ఈ పుస్తకం ఆయన ప్రతిభకూ, పరిశోధనా పటిమకూ, అభిరుచికీ అద్దం పట్టింది. అందులో కొన్నింటి గురించి చర్చించుకోవాలి. ఏ న్యాయం తీసుకున్నా అందులోని కవితాత్మ, సముద్రాన్ని తలపించే భావం, పద చిత్రాలు, అక్షర సంగీతం, మనలను విస్మయ పరుస్తాయి.

ఒక గదిలో కాకుండా, నట్టింట్లో దీపం పెడితే మొత్తం కాంతిమంతమవుతుంది. ఈ భావాన్నే 'అంతర్దీపికా న్యాయం' అని అంటారు. 'దేహళీ దీపన్యాయం' కూడా ఇలాంటిదే. అంటే– గడప మీద దీపం ఉంచితే ఇంటా బయటా కూడా వెలుగు ప్రసరిస్తుంది. (ప్రస్తుతం మనలో ఎక్కువ మంది ఢిల్లీ అని పిలుస్తున్న దిల్లీ దీని నుంచి వచ్చిన పదమేనన్న వాదన ఉంది. 'అంధగజ న్యాయం' (ఏనుగును అంధులంతా తలా ఒక విధంగా భావించుకోవడం), 'అంధకర దీపికాన్యాయం' (అంధుడి చేతిలో దీపం), 'అంధగోక్షేత్ర న్యాయం (గుడ్డెద్దు చేలో పడినట్టు) ఇలాంటివే. 'కరదీపికా న్యాయం' అని మరొకటి. మన చేతిలో దీపం ఉంటే, మనకే కాదు, ఇతరులకూ అది దారి చూపుతుంది అని దీని భావం. రైళ్లు, బస్సులలో ప్రయాణించినప్పుడు అందరికీ ఎదురయ్యే అనుభవం –కదులుతున్న మనం కాకుండా, స్థిరంగా ఉండే చెట్లూ, స్తంభాలే కదలిపోతున్నట్టు భ్రమ కలగడం. దీనినే 'అచలచల న్యాయం' అంటుంది సంస్కృతం. 'అదగ్ధదహన న్యాయం' (నిప్పు కాలని వస్తువును మాత్రమే కాలుస్తుంది కాని కాలినదానిని కాల్చలేదు అన్నట్టు). నిప్పును నిప్పు కాల్చదట. 'అధికరణ సిద్ధాంత న్యాయం' (ఒక సిద్ధాంతంలో మరో సిద్ధాంతం అంతర్భూతమై ఉన్నట్టు), 'అనిషిద్ధానుమత న్యాయం' (నిషేధం లేనప్పుడు అంగీకరించినట్టే) వంటి న్యాయాలలోని భావం ఎంత లోతుగా ఉన్నదో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఏ న్యాయమైనా ఒక నిండైన తాత్త్వికతను అలంకరించుకుని ఉంటుంది.



సంస్కృతం మీద అజ్ఞానంతో వ్యాఖ్యలు చేయడం ఒక తప్పు. దానిని ఆర్షధర్మానికీ, సాహిత్యానికీ ప్రతినిధిగా ద్వేషించడం అజ్ఞానం. అలాగే న్యాయాలు, సామెతలు, నానుడులు వంటివి అంతరించిపోవడం, అంతరించిపోయే వాతావరణం కల్పించడం భాషకూ, సారస్వతానికీ ద్రోహం చేయడమే. భావాన్ని 'పూసగుచ్చినట్టు' వ్యక్తీకరించడానికి ఇవి దోహదం చేస్తాయి. అలాగే ఒక భాష సహజ సౌందర్యాన్ని కాపాడతాయి. ఆయా భాషల అస్తిత్వాన్ని కూడా ఇవే నిలబెడతాయి. ఆ విషయాన్ని డాక్టర్ శ్రీహరి వంటివారు సరైన సమయంలోనే గుర్తించారు.

'అపరితానల భూతల న్యాయం'– ఇందులోని భావాన్ని గమనిస్తే దేవభాష ప్రాపంచిక దృష్టి ఎంత లోతయినదో అనుభవానికి వస్తుంది. ఈ న్యాయానికి అర్థం ఏమిటంటే, భూమి మీద రగిలించిన నిప్పును అక్కడి నుంచి తొలగించినా ఆ స్థలంలో కొద్దిసేపటి వరకు వేడి తొలగిపోదు. 'అబ్ధిఫేనాదిన్యాయం' కూడా అలాంటిదే. సముద్రం శాశ్వతమే అయినా, అందులో కనిపించే నురుగ మాత్రం అశాశ్వతమైనదని దీని భావం. సమాజంలోని వికృత, అతి పోకడలను ఈ న్యాయాలు తూర్పారపడతాయి. 'అర్థకుక్కుటీ న్యాయం' అలాంటిదే. కోడిని సగం కోసి వండుకుని, మిగిలినదానిని గుడ్లు పెట్టడానికి అట్టేపెట్టుకుందాం అని దీనర్థం. ఇదే ఇంకొకరూపంలోను ఉంది. అదే 'అర్థవైశస న్యాయం'.మాంసం కోసం కోడి గొంతు కోయడం, గుడ్ల కోసం కడుపును మిగుల్చుకోవడం అని దాని అర్థం. సాధ్యంకాని పనినీ తెలియచేస్తుందీ న్యాయం. ఇలాంటి అసాధ్యాల గురించి చెప్పే న్యాయాలు చాలా ఉన్నాయి. అందులో ఒకటి– 'అర్ధజరతీయ న్యాయం'. శరీరంలో సగభాగంలో ముసలితనం, సగభాగంలో యౌవనం ఉన్న స్త్రీ ఎక్కడా ఉండదు అని భావం. వ్యర్థ ప్రయత్నాల గురించి చెంపచెళ్లుమనిపించే రీతిలో చెప్పే న్యాయాలూ తక్కువేమీ కాదు. ఉదా: 'ఉదకే విశీర్ణ న్యాయం'. అంటే నీటిలో ఎండబెట్టినట్టు. ఎంత చక్కని వ్యక్తీకరణ ఇది.

'గోపగృహిణీ న్యాయం' గురించి తెలుసుకుంటున్నప్పుడు ఈడిపస్ కథ జ్ఞాపకం రావడం అసహజం కాదు. దీనికే తెలుగులో వగపేటికి చల్ల చిందినన్ అన్న పద్యపాదం కూడా ఉంది. 'చందనగుణ న్యాయం' అంటే చందనవృక్షం తన సమీపంలో ఉన్న ఇతర జాతి వృక్షాలకి కూడా తన పరిమళాన్ని వ్యాపింప చేస్తుంది. ఇలాంటిదే 'చందన న్యాయం'. చందన తైలాన్ని శరీరంలోని ఏ భాగానికి పూసినా శరీరం మొత్తానికి ఆహ్లాదం కలిగిస్తుంది. కానీ ఇందులో చూడవలసింది–వేదాంతమే. ఆత్మ అనేది హృదయంలో ఉన్నా శరీరం మొత్తమంతా అది ఉన్నట్టు అని దీని అంతరార్థం. 'జలచంద్ర న్యాయం'లో కనిపించేది కూడా ఇలాంటి లోతైన భావనే. మామూలు వివరణ ప్రకారం– చంద్రుడు ఒక్కడే. అయినా వేరు వేరు ప్రాంతాలలో ప్రతిబింబాలు పడి అనేక చంద్రులుగా కనపడినట్టు అని అర్థం. విస్తృతార్థంలో మాత్రం ఆత్మ ఒక్కటే. అయినా వివిధ శరీరాలలో నిలిచి అనేకత్వం పొందినట్టు కనిపిస్తుంది అనే. సూర్యుని మీద కూడా ఇలాంటి న్యాయం ఉంది. అదే– 'తరంగప్రతిబింబ న్యాయం'. అంటే, కెరటాలలో ప్రతిబింబించే సూర్యుడు ఒక్కడే. అయినా ప్రతిబింబాలు చాలా కనిపిస్తాయి. ఆత్మ ఒక్కటే అయినా అనేక ఉపాధుల యందు ప్రతిబింబించి అనేక ఆత్మలుగా ప్రతిబింబిస్తుంది అని అర్థం.

అజ్ఞానాన్ని చీకటితోనూ, జ్ఞానాన్ని వెలుగుతోనూ సంకేతిస్తుంది సంస్కృతం. 'చక్షుర్దీప న్యాయం'లోని అంతరార్థం అదే. చీకటి తొలగిపోవడానికి దీపం ఉండాలి సరే, చీకట్లు తొలగిన వాస్తవాన్నీ, వేకువ పొడిచిన నిజాన్నీ గమనించడానికి కళ్లు కూడా ఉండాలి అంటుందీ న్యాయం. అంటే ఒక పనిని సాధించడానికి బుద్ధి, ప్రయత్నం రెండూ అవసరమవుతాయని నిగూఢంగా చెబుతుంది. దీపాలతో పోలిక చెప్పే న్యాయాలు ఈ పుస్తకంలో కోకొల్లలు, 'తమోదీప న్యాయం' అందులో ఒకటి. అంటే, దీపంతో చీకటిని చూసినట్టు. దీని అసలు భావం, జ్ఞానంతో మాత్రమే అజ్ఞానాన్ని గమనించగలం అనే. 'దీప కలికా న్యాయం' (దీపం చిన్నదే అయినా చీకటినంతటినీ మింగేస్తుంది) అలాంటిదే. ఇంకా లోతైన భావనను అందించే న్యాయం– 'నివాతస్థిత దీప న్యాయం'. అంటే గాలి లేని చోట దీపం ఉంచినట్టు. చపలత్వం లేని మనసు నిశ్చలంగా ఉంటుందని అసలు భావం. మనిషికీ, భ్రాంతికీ మధ్య ఉన్న బంధం గురించి అనేక న్యాయాలు ఉన్నాయి. 'దండపట న్యాయం', 'దగ్ధపట న్యాయం' అలాంటివే. వస్త్రం కాలిపోయినా కొద్ది తడవు నూలుపోగులు స్పష్టంగా కనిపిస్తూనే ఉంటాయి. అవి చేతికి మాత్రం

రావు. ధనమంతా పోయినా దాని మీద అభిమానం కొంతకాలం నిలిచి ఉంటుంది అని ఈ న్యాయాలు గొప్ప అర్థాన్ని వ్యక్తీకరిస్తాయి.

ఈ పుస్తకంలో పొందుపరిచిన న్యాయాలలో చాలావరకు తెలుగుకు కూడా విస్తరించాయి. 'అరణ్యచంద్రికా న్యాయం' (అడవిగాచిన వెన్నెల), 'అరణ్యరోదన న్యాయం', 'కంటక న్యాయం' (ముల్లును ముల్లుతోనే తీయాలి), 'కంబళ భోజన న్యాయం' (గొంగట్లో భోజనం చేస్తూ వెంట్రుకలు లెక్కించినట్టు), 'కణజ మూషక న్యాయం' (గాదె కింద పందికొక్కు), 'కరికపిత్థ న్యాయం' (కరిమింగిన వెలగ), 'కాకత్రోటి బింబన్యాయం' (కాకిముక్కుకు దొండపండు), 'క్షతే క్షారన్యాయం' (పుండుమీద కారం చల్లినట్టు) వంటివి ఎన్నో కనిపిస్తాయి.

సంస్కృతం మృతభాష అని తొందరపాటు వ్యాఖ్య చేసే వారికి డాక్టర్ శ్రీహరి దీటైన సమాధానం ఇచ్చారు. నిజానికి ఇవాళ సంస్కృతాన్ని బతికిస్తున్నవే తెలుగు పత్రికలని ఒక సందర్భంలో ఆయన ఘంటాపథంగా చెప్పారు. 'పంచవర్ష ప్రణాళిక', 'శిఖరాగ్ర సమావేశం', 'ఏకీకృత విధానం', 'మధ్యాహ్న భోజన పథకం', 'దళం' వంటి పదాలన్నీ సంస్కృతమే నని ఆయన చెప్పేవారు. సంస్కృత భాషకు ఉన్న వ్యాకరణం అద్భుతమైనదని, దీనిని ప్రపంచంలోని ప్రతి భాషా శాస్త్రవేత్త అంగీకరిస్తాడని ఆయన అంటారు. 'సంస్కృతమంటే వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ భారతాలే కాదు. అందులో సాంకేతిక సాహిత్యం కూడా ఉంది. దానిని ప్రాచ్య కళాశాల స్థాయిలో బోధించకపోవడం పెద్ద పొరపాటు. ఉదాహరణకి 'బృహత్సంహిత'. ఇందులో వరాహ మిహిరుడు భూకంపాల వివరాలతో పాటు, కొన్ని భౌగోళిక శాస్త్ర అంశాలను చర్చించాడు. భాస్కరాచార్యుడి గణితశాస్త్రం కూడా అలాంటిదే' నంటారు ఆచార్య శ్రీహరి.

సంస్కృతం మీద అజ్ఞానంతో వ్యాఖ్యలు చేయడం ఒక తప్పు. దానిని ఆర్షధర్మానికీ, సాహిత్యానికీ ప్రతినిధిగా ద్వేషించడం అజ్ఞానం. అలాగే న్యాయాలు, సామెతలు, నానుడులు వంటివి అంతరించిపోవడం, అంతరించిపోయే వాతావరణం కల్పించడం భాషకూ, సారస్వతానికీ ద్రోహం చేయడమే. భావాన్ని 'పూసగుచ్చినట్టు' వ్యక్తీకరించడానికి ఇవి దోహదం చేస్తాయి. అలాగే ఒక భాష సహజ సౌందర్యాన్ని కాపాడతాయి. ఆయా భాషల అస్తిత్వాన్ని కూడా ఇవే నిలబెడతాయి. ఆ విషయాన్ని డాక్టర్ శ్రీహరి వంటివారు సరైన సమయంలోనే గుర్తించారు. చివరిగా ఆచార్య శ్రీహరి సంస్కృత న్యాయదీపికలో కనిపించే ఒక న్యాయం గురించి ప్రస్తావించుకుందాం. అది– 'సోపానారోహణ న్యాయం', మేడ ఎక్కదలిచినవాడు ఒక్కొక్క మెట్టు ఎక్కి మాత్రమే పైకి వెళ్లగలడు అని అర్థం. ఇక అంతరార్థం– ప్రాజ్ఞుడు క్రమక్రమంగా ఉన్నత స్థితిని పొందుతాడు. ఆచార్య శ్రీహరి జీవితం, కృషి దీనినే ప్రతిబింబిస్తాయి. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతుని ప్రార్థిద్దాం. ★

## కుమార్ యాదవ్ ఇక లేరు



మంచిర్యాల జిల్లా సహకార్యవాహ పి. కుమార్‌యాదవ్ ఏప్రిల్ 21న మరణించారు. వారి వయస్సు 52. బాల్యం నుంచి స్వయంసేవక్. ముఖ్యశిక్షక్ స్థాయి నుంచి కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడు ఏబీవీపీ కళాశాల ప్రముఖ్‌గా, మంచిర్యాల నగర సహకార్యవాహగా, జిల్లా సంపర్కప్రముఖ్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మంచిర్యాల జిల్లా సహకార్యవాహగా ఉంటున్నారు. వీరి కుటుంబం సంఘ కుటుంబం. భార్య లక్ష్మి సేవికాసమితిలో మంచిర్యాల జిల్లా కార్యవాహిక బాధ్యత నిర్వహిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. ★

## భారత్‌తో యుద్ధమా! కష్టమే!

భారత్‌తో యుద్ధానికి కూడా సిద్ధమేనంటూ రెండు మూడేళ్ల క్రితం పాకిస్తాన్ బీరాలు పలికిన సంగతి గుర్తుండే ఉంటుంది. నిజానికి అదంతా తాటాకు చప్పుళ్ల వ్యవహారమేనని ఇప్పుడు కాలం తేల్చి చెప్పింది. అసలు మా సైన్యం భారత సైన్యానికి ఏ విధంగానూ సరితూగలేదని ఒకప్పటికి పాకిస్తాన్ సర్వ సైన్యాధ్యక్షుడు జనరల్ ఖమర్ జావెద్ బాజ్వా చెప్పారు. ఈ వాస్తవాన్ని ఆయన ఇప్పుడు కాదు, 2011లోనే అంగీకరించాడు. పాకిస్తాన్ సైన్యం దగ్గర మందుగుండు సామగ్రి కూడా లేదనీ, ఒక దేశంతో పోరాడాలంటే ఉండాల్సిన ఆర్థిక స్థోమత కూడా లేదనీ రెండేళ్ల క్రితమే బాజ్వా చెప్పేశారు. పాకిస్తాన్ రక్షణ వ్యవహారాలలో, ఆ శాఖలో ఎంతో పలుకుబడి ఉన్న ఆ దేశ ప్రఖ్యాత జర్నలిస్ట్ హమీద్ మీర్ ఈ సంగతులు ఇప్పుడు బయటపెట్టారు. ఈ మధ్య మీర్ బ్రిటన్ కేంద్రంగా పనిచేసే పాకిస్తాన్ మీడియా యూకే 44 (పాకిస్ట్ మీడియా)కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చాలా అంశాలు వెల్లడించారు.

ఈ అంశం గురించి కొంచెం లోతుగా ఆలోచిస్తే పాకిస్తాన్ అసలు బండారం బయటపడాలనే బాజ్వా ఈ మాటలు చెప్పారా అన్న అనుమానం కలుగుతుంది. ఎందుకంటే తన మాటలన్నీ బాజ్వా ఇద్దరు జర్నలిస్టులతో చెప్పారు. అందులో ఒకరు మీర్ కాగా, ఇంకొకరు నసీమ్ జెహ్రా. విభ్రాంతి పరిచే కొన్ని అంశాలను కూడా బాజ్వా బయటపెట్టారు. పాకిస్తాన్ సైన్యం నిస్సహాయతను జర్నలిస్టుల ముందు మాత్రమే కాదు, ఇతర సైనికాధికారుల సమావేశంలో కూడా బాజ్వా నిర్మొహమాటంగానే వెల్లడించారని తేలింది. అప్పుడే మరుగున పడిన ఒక విషయాన్ని కూడా బాజ్వా చెప్పారు. అది–నాటి పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు కూడా తెలియకుండా భారత రక్షణ వ్యవహారాల సలహాదారు అజిత్ ధోవల్‌తో బాజ్వా రహస్య చర్చలు జరిపారు. ఈ చర్చలలో ఒక అంగీకారం కూడా కుదిరింది. 2021లో ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నాయి. ఆ తరువాత భారత ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్తాన్ పర్యటించనున్నారని చెప్పారని బాజ్వా చెప్పారు. ఈ విషయం ఇమ్రాన్‌ఖాన్ కంటే ముందు పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు తెలిసింది. వాళ్లే ఇమ్రాన్ దృష్టికి తీసుకు వెళ్లారు. తనకూ తెలియదని ఇమ్రాన్ చెప్పవలసి వచ్చింది. అజిత్ ధోవల్‌తో చర్చలు జరుగుతున్న సంగతి మాత్రమే తనకు తెలుసునని ఇమ్రాన్ అంగీకరించారు. కానీ అప్పటికే బాజ్వాతో ఇమ్రాన్‌కు సత్సంబంధాలు లేవు. బాజ్వా మీద ఇమ్రాన్ తీవ్ర ఆరోపణలు కూడా చేశారు. బాజ్వా తన పదవీకాలాన్ని పొడిగించుకునేందుకు ఎంతో దిగజారాడని ఇమ్రాన్ ఆరోపణ. అందులో ఒకటి– తన పదవీకాలం పెంపు కోసం బాజ్వా కశ్మీరీలను కూడా గాలికి వదిలేశాడు. అమెరికా సాయం కూడా కోరాడు. ప్రస్తుత ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా సాయం చేశాడు. కానీ ఇవేమీ పనిచేయలేదు.

సైన్యం వద్ద మందుగుండు కూడా లేని పరిస్థితులలో, ట్యాంకులలో డీజిల్ నింపగలిగే స్థోమత లేనపుడు ఇక భారత్‌తో సుహృద్భావంగా మెలగడమే మంచిదన్న అభిప్రాయానికి కూడా బాజ్వా వచ్చారు. 2022 నవంబర్‌లోనే ఆయన మాజీ అయిపోయారు. అయితే పదవీ విరమణ చేస్తూ ఆయన సైన్యం మీద ప్రశంసల వర్షం కురిపించారు. దేశం కోసం అహోరాత్రులు శ్రమించే సైన్యాన్ని వివాదాలలోకి లాగడం సరికాదని, రాజ్యాంగ విరుద్ధమని సుద్దులు చెప్పారు. మొత్తంగా చూస్తే సైన్యానికీ, ప్రధానికీ మధ్య ఉన్న అగాధాన్ని ఇంకాస్త పెంచడంలో అజిత్ గట్టిగానే కృషి పెద్దదనే అనిపిస్తుంది. ★

ఆగస్ట్ 22, 1922న చింతపల్లి పోలీస్ స్టేషన్ మీద దాడితో అల్లూరి శ్రీరామరాజు యుద్ధం ఆరంభించాడు. ఆ తరువాత కృష్ణ దేవిపేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, చోడవరం, రామవరంవంటి చోట్ల పోలీస్ స్టేషన్ల మీద కొండ దళం దాడుల జరిపినప్పుడు కూడా ఆంగ్లేయుల బలగాలు వెనుకంజలోనే ఉన్నాయి. సెప్టెంబర్ 24, 1922న జరిగిన దామనపల్లి ఘటన నిజానికి ఆంగ్లేయుల మనోస్థయిర్యాన్ని దారుణంగా దెబ్బతీసింది. స్కాట్ కవర్ట్, నెవెల్లి హైటర్ అనే పోలీసు ఉన్నతాధికారులు ఆ దాడిలోనే చనిపోయారు. ఆ తరువాత చెప్పుకోతగ్గ పెద్ద ఘట్టం పెద్దగడ్డపాలెం, లింగాపురం దాడి. అప్పటికి బ్రిటిష్ బలగాలకి లూయీ ఫిరంగులు వచ్చాయి. ఆ రెండు చోట్ల జరిగిన కాల్పులలో రామరాజు అనుచరులు మొత్తం ఎనిమిది మంది చనిపోయారు. వాళ్ల భౌతిక కాయాలను మన్యంలో ఊరేగిస్తూ తీసుకువెళ్లారు. ఇది డిసెంబర్ 6, 1922న జరిగింది. అంటే మూడు మాసాల పాటు రాజు దళాన్ని ప్రతిఘటించేందుకు ఆంగ్లేయులు పెద్ద ప్రయత్నం చేయలేదు. పెద్దగడ్డ పాలెం, లింగాపురం యుద్ధం తరువాత ఉద్యమకారులను పట్టించి ఇస్తే నగదు బహుమానాలు ప్రకటించారు. డిసెంబర్ 23, 1922న మన్యంలో వినిపించిన బహుమానాల ప్రకటన ప్రకారం రామరాజును పట్టిస్తే రూ.1500 పారితోషికం లభిస్తుంది. మిగిలిన ఉద్యమకారులకి కూడా కొంత కొంత నగదును ఎరగా వేశారు. కారణాలు పూర్తిగా తెలియదు కాని, ఆ తరువాత విశాఖ మన్యంలో అల్లూరి, ఆయన దళం కదలికలు దాదావు లేవు. ఇక ఉద్యమం అణగారిపోయిందని ఆంగ్లేయులు అనుకుంటున్నారు. అలాంటి సమయంలో ఏప్రిల్ 17, 1923న రామరాజు హఠాత్తుగా తన దళంతో మైదాన ప్రాంతంలోని అన్నవరం పోలీస్ స్టేషన్‌లో ప్రత్యక్షమై

---

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపబడును.

# అల్లూరి ఆశయాన్ని ఆవి

24-4-1923 శనివారం

''రాజుగారికి అద్భుతశక్తులు కలవను వదంతులధికముగా నుండుటచే ఆ వదంతులను విని ప్రజలు విస్తారముగా నచటికి వచ్చి ఆయనకు దండుములు పెట్టుచుండిరి. సత్యనారాయణమూర్తి వారికి మ్రొక్కులు చెల్లించుటకు, వ్రతము చేయుటకు యితర గ్రామముల నుంచి వచ్చిన యాత్రపరులు గూడా రాజుగారికి నమస్కరించుటకు వచ్చిరి. పిమ్మట నాకును రాజుగారికిని ఇట్లు సంభాషణ జరిగింది.

**న: మీరిచటనెంతసేపు వుండెదరు?**

రా: రెండు గంటల సేపుండెదను. 10 గంటలగు సరికి బయలుదేరి వెళ్లెదము. పోలీసు యినస్పెక్టరు నర్సీపట్నమునకును కాకినాడకును తంతివార్తలు నంపుటకొక అరగంట ఆలస్యము కాకమానదు. పిమ్మట అట నుంచి పోలీసువారు మోటారు బండ్లలో బయలుదేరి వచ్చెదరు. వారుగూడా పదిగంటల ప్రాంతముననే యీ గ్రామము చేరగలుగుదురు.

**న: మీరెక్కడకు వెళ్లదలిచితిరి?**

రా: నేనట్లు ముందు మకాములను నిర్ణయించు కొనలేదు.

**న: ఇక్కడకు మీరేల వచ్చితిరి?**

రా: నా అనుచరులు నా ఉత్తరువులను సరిగా గ్రహింపజాలక దారిలో తుపాకులు కాల్చిరి. గాన నా జాడ తెలిసిపోవునేమోయని నేను నా ప్రయాణమును మార్చి తటాలున నిచటికి వచ్చితిని.

**న: మీరే సంకల్పముతో యీ ఫితూరీని నడుపుతున్నారు?**

రా: ప్రజలకు స్వాతంత్ర్యము లభించుటకే?

**న: ఏ సాధనమువలన?**

రా: దౌర్జన్యము వలననే! యుద్ధము చేసినగాని మనకు స్వరాజ్యము రాదు.

**న: స్వాతంత్ర్యము బడయుగలుగుదునను నమ్మకము నీకు గలదా?**

రా: రెండేండ్లలో స్వరాజ్యము తప్పక లభించునను నమ్మకము నాకు కలదు.

**న: రెండేండ్లలో స్వరాజ్యము ఎట్లు లభించును? మీరవలంబించుచున్న పద్ధతివలనే స్వరాజ్యం వచ్చునా?**

రా: వచ్చును. తప్పక వచ్చును. నాకు అనుచరుల సంఖ్య అత్యధికముగానున్నది. జనము లోటేమి యును లేదు. కాని తుపాకులును మందుగుండ్లును కావలెను. వాని కొరకే సంచారము చేయుచున్నాను.

**న: దౌర్జన్యముతో కూడిన యుద్ధముల వలనను జన నష్టముల వలనను ప్రపంచమున విసుగు చెందియున్నది. దౌర్జన్యము కూడదను సిద్ధాంతమునే యిపుడు ప్రపంచములోని అన్ని దేశములవారు ఆదరించుచున్నారు. జర్మనీవారు కూడా సాత్విక విరోధమునే ప్రారంభించిరి. గాంధీ మహాత్ముడు బోధించిన దౌర్జన్య రాహిత్య శాంతి సాధనములందు మాత్రమే మాకు నమ్మకము కలదు. బోధించుటకు దేవదూత గాంధి మహాత్ముని రూపమున వచ్చెనని ప్రపంచము వారందరును నమ్ముచున్నారు.**

---



రామరాజు శంఖవరంలో ఆవంత్స వెంకటరావు అనే కాంగ్రెస్ వాది ఇంటికి. నిజానికి నరసింహమూర్తి చూడని కొన్ని సంగతులు కూడా జరిగాయి. సబ్ ఇన్స్‌పెక్టర్, పోస్టుమాస్టరు, డిప్యూటి తహశీల్దారు రాజును తమ ఇళ్లకు ఆహ్వానించారు. వారింట స్త్రీలు ఆయన పాదాలు కడిగి గౌరవించారు. తరువాత రాజు తన అనుచర బృందంతో స్వామివారి దర్శనం చేసుకున్నాడు. అంతేగాక, ఈ బృందంలో కొందరు అనుచరులతో పాటు గాం మల్లు దొర కూడా ఉన్నాడు. ఇదంతా రెండు గంటల్లో జరిగిపోయింది. ప్రజలు రాజుకు బట్టలు పెట్టారు. పళ్లు, ఫలాలు ఇచ్చారు. కొంత పైకం కూడా అందజేశారు. కానీ అన్నవరం స్టేషన్‌లో ఆయుధాలు దొరకలేదు. అప్పటికే స్టేషన్ల నుంచి ట్రెజరీలకు ఆయుధాలను తరలించే పని మొదలయింది.

పదిగంటలు సమయం అవుతుండగా, ఆ వేళకు వచ్చే రైలులో పోలీసు బలగాలు దిగవచ్చునన్న అనుమానంతోనే రాజు అన్నవరం నుంచి శంఖవరం వెళ్లాడు. రామరాజు శంఖవరం చేరడం, రైలులో బేకన్ తదితరులు అన్నవరం రావడం దాదాపు ఏకకాలంలో జరిగాయి. రాజుకు జరిగిన సత్కారం

మద్రాస్ ప్రభుత్వాన్ని కంగు తినిపించాడు. ఆయన అన్నవరం యాత్ర రెండు రకాలుగా ప్రసిద్ధి. ఒకటి రాజు తన దృష్టిని మన్యం నుంచి మైదానాల వైపు సారించాడా? అన్న అనుమానం అధికారులలో కలిగింది. దీనితో పాటు తన ఉద్యమం ఆశయం ఏమిటో అక్కడే రామరాజు ఇంటర్వ్యూ ఇచ్చారు. అదే ఆంధ్రపత్రికలో అచ్చయింది. తన ఉద్యమ లక్ష్యం, అందుకు ఎంచుకున్న మార్గం, గాంధీజీ చెబుతున్న అహింస మీద అవనమ్మకాన్ని ప్రకటించడం అన్నీ ఆ ఇంటర్వ్యూలో కనిపిస్తాయి.

రామరాజు అనుకోకుండానే చెరుకూరి నరసింహమూర్తి అనే వ్యక్తికి ఏప్రిల్ ఆ రోజే ఇంటర్వ్యూ ఇచ్చారు. మూర్తి విలేకరి కాదు. రామరాజు పర్యటన వేళ ఆయన అక్కడ ఉండడం యాధృచ్ఛికం. మూర్తి అసలు ఊరు తూర్పుగోదావరి జిల్లాలోనే రామచంద్రపురం దగ్గర దంగేరు అనే గ్రామం. ఆయన అన్నవరం వారి అల్లుడు. అత్తవారింటికి ఏదో పని వచ్చాడు. ఇంటర్వ్యూ తీసుకున్న మరునాడు, అంటే ఏప్రిల్ 18న ఒక ప్యాసింజర్ రైలులో కాకినాడ వెళ్లి, ఈ ఇంటర్వ్యూను ఆంధ్రపత్రిక విలేకరికి అందించాడు. అదే అచ్చయింది. ఆనాటి పత్రికలు గ్రాంథికం ఉపయోగించాయి కాబట్టి ఈ రూపంలో ఉంది.



# ష్కరించిన ముఖాముఖీ

రా: నాకు దౌర్జన్య రాహిత్యము నందు నమ్మకము లేదు. దౌర్జన్యము వలననే స్వరాజ్యమును బడయ గలుగుదుమని నేను గట్టిగా నమ్ముచున్నాను.

**న: దౌర్జన్యము వలన ప్రాణ నష్టమును వినాశనమును కలుగును. శాంతి సాధనముల వలననే స్వరాజ్యము లభించును. ఇంతకుపూర్వము మీకును, పోలీసువారికిని జరిగిన యుద్ధములందు మీ స్థితి ఎట్లుండెను?**

రా: మొదటి 5 యుద్ధములలోను నేను సులభముగానే జయమును బడసితినిగాని, ఆరవ యుద్ధమునను, కడపటి యుద్ధమునను మేము నిద్రపోవు చుండగా పోలీసువారు హఠాత్తుగా తలపడిరి. వారు దూరముగా నుంచి మర తుపాకులను కాల్చసాగిరి.

అరగంట సేపటుల విడవకుండా వారు కాల్చిన పిమ్మట మా జట్టులోని వారికి మెలకువ వచ్చినది. మరి రెండు నిమిషములకు నాకును మెలకువ వచ్చెను. నేను లేచి చూచుసరికి పోలీసుల సంఖ్య విస్తారముగా నుండెను. మావారి సంఖ్య తక్కువగా నుండెను. తుపాకి రవ్వలు తగిలి నా పరవవంతయు చిల్లులు పడియుండెనుగాని నాకొక్కటియును తగులలేదు. నేనంతట మా వారితో గూడ తప్పించుకొనిపోతిని.

**న: ఈ నాలుగు నెలలును మీరేమి చేయుచుంటిరి?**

రా: నేను తపము చేయుచుంటివి.

**న: గయలో జరిగిన కాంగ్రెస్ సభకు మీరు వెళ్లినారని ప్రజలు విస్తారముగా చెప్పుకొనుచుందురు. అది నిజమేనా?**

రా: నా స్థూల శరీరము గయకు పోలేదు. కాని నాయాత్మ అచటికి పోయినది.

**న: అచట జరిగిన విషయములన్నియు తెలియునన్న మాటేనా?**

రా: నేనంతయు స్వయముగా చూడగలిగితిని. రెండు కక్ష్య లేర్పడెను. కొందరు శాసనసభలను బహిష్కరించవలెననగా, మరికొందరు సభలకు వెళ్లవలెననిరి. వెళ్లవలెననువారికి దాసుగారు నాయకుడు. వారి సంఖ్య అల్పము. ఉప్పు పన్నును హెచ్చించినందులకును, ధర్మాదాయ చట్టము నామోదించి నందులకు భారత శాసనసంఘ సభ్యులలోను చెన్నపురి రాష్ట్రీయ శాసనసంఘ సభ్యులలోను ఎవరైనా రాజీనామాలిచ్చారా?

**న: ఎవరును రాజీనామాలనీయలేదు; గాని మీకీ రాజకీయ విషయము లన్నియు నెటుల తెలియుచున్నవి?**

రా: నేనందులకు తగిన ఏర్పాట్లు చేసితిని.

ఈ రీతిగా మాకిరువురకును సంభాషణ జరిగిన పిమ్మట రాజుగారు లేచి వెళ్లి స్నానము చేసిరి. రాజుగారు ఇంగ్లీషు భాషలో చకచక మాటలాడిరి. తెలుగులో కూడా కొన్నిటికి జవాబు చెప్పిరి. సత్రము నూతి వద్ద అరగంట చన్నీళ్ల స్నానము చేసిరి. తరువాత నొక పావుగంట సేపు పక్కనేనున్న వసారాలో జపము చేసిరి. అంతట నేను గూడా ఇంటికిపోయి స్నానము చేసి మరల సత్రము వద్దకు వెళ్లితిని. అప్పటికప్పుడే రాజుగారును, అనుచరులును సత్రము నుంచి బయలుదేరి అచటికి 5 మైళ్ల దూరముననున్న శంఖవరము వంకకు వెళ్లిరని తెలిసినది.

విషయం తప్ప ఇంకే సమాచారం అందలేదు. ఉక్రోషంతో అన్నవరం, శంఖవరాల మీద నాలుగు వేల రూపాయల శిక్షా సుంకం వడ్డించేశాడు. తాను అడ్డతీగెల పోలీసు స్టేషన్‌కు వెళ్లినపుడు కలెక్టర్ బేకన్‌ను తనతో మాట్లాడడానికి రావలసిందని రామరాజు కబురు చేశారు. అలాంటి అవకాశం బేకన్‌కు రామరాజు అన్నవరంలో ఉన్నప్పుడు కూడా వచ్చింది. కలెక్టర్ బేకన్ రాజును కలుసుకునే సాహసం చేయలేకపోయాడు. రాజుకు వున్న ప్రజాకర్షణ ఎక్కడికి పోలేదని అన్నవరం సంఘటన రుజువు చేసింది.

రామరాజు ఉద్యమం గురించి పెద్దాపురం విలేకరి ఆగస్ట్ 9, 1922న ఒక వార్తా కథనం ఇచ్చారు. రాజు పోలీసు స్టేషన్ల మీద దాడి చేయడం తప్ప సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది కలగనీయలేదని ఆయన రాశారు. రాజు మరణ వార్తను కూడా ఆంధ్రపత్రిక ప్రచురించింది. అయితే అది చూస్తే విలేకరి కొంచెం గందరగోళంతో పంపాడని అనిపిస్తుంది. ఇదే కాకుండా, రాజు జయంతిని గౌతమీ సత్యాగ్రహాశ్రమం (సీతానగరం) ఆధ్వర్యంలో జూలై 4, 1927న సాహసోపేతంగా నిర్వహించారు. దీనినే ఆంధ్రపత్రిక వార్తగా వెలువరించింది. జూలై 5, రాజమండ్రి డేట్‌లైన్‌తో ఆ వార్త వచ్చింది. రామరాజు ఛాయాచిత్రంతో ప్రజలు ఊరేగింపు జరిపారు. సాయంత్రం పురమందిరంలో జరిగిన సభకు రామదాసు పంతులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని రామరాజు బాల్య స్నేహితుడు, ఆశ్రమం నుంచి వెలువడే 'కాంగ్రెసు' పత్రిక సంపాదకుడు మద్దూరి అన్నపూర్ణయ్య నిర్వహించారు. ★




# రజాకారులపై ధీర

**'ప్రాణం కంటే మానం ముఖ్యం' అని విశ్వసించే భారతీయ మగువలు తెగిస్తే ఎంతటి వారికైనా గుణపాఠం తప్పదనేందుకు నైజాం పాలనలో సూర్యాపేట పోలీస్ స్టేషన్‌పై దాడి నిదర్శనం. మద్యం మత్తులో యువతులతో నగ్నంగా నృత్యం చేయిస్తూ, అసభ్యంగా ప్రవర్తిస్తున్న పోలీసు అమీన్‌తో పాటు ఇతర పోలీసులపై తోటి మహిళలు 'రుద్రమదేవి'లై దాడికి దిగడంతా తీవ్ర గాయాలతో పలాయనం చిత్తగించారు.**

"ఎక్కడ కలకంఠి కన్నీరొలుకుతుందో అక్కడ సిరి ఉండదు" అనేది పెద్దల మాట. "ఎక్కడ స్త్రీలు పూజలు అందుకుంటారో అక్కడ దేవతలు నివసిస్తారు" అని ఒక సుభాషితం. అలా ప్రాచీన భారతీయ సమాజంలో స్త్రీకి గొప్ప స్థానం ఉంది. కాని నాటి తెలంగాణ సమాజం పరిస్థితి అందుకు



భిన్నంగా ఉండేది. అక్కడి స్త్రీలు పడ్డ బాధలు వర్ణనాతీతం. డా॥ ఆడువాల సుజాత 'తెలంగాణ తల్లి ఎత' అంటూ రాసిన కవితలో..

'అడ్డమొచ్చినోన్ని అడ్డంగా నరుకుతాం,
తెలంగాణ పొద్దుపొడుపు వచ్చే దాకా పోరాడ తాం' అన్నారు.

**"ఎన్ని పోరాటాలు చూసిందో
ఎన్ని ఆరాటాల్ని మోసిందో
ఎన్ని కష్టాలను కాసి
చరిత్ర కెక్కిన ఈ నేల
ఎన్ని అసువుల్ని బాసిందో"** అంటూ "మన తెలంగాణా కవిత"లో నెల్లుట్ల రమాదేవి రాశారు

కాకతీయ రుద్రమ దేవి, సమ్మక్క, సారాలమ్మ, ఐలమ్మ, జాయపసేనాని, సర్వాయి పాపన్న, కొమరం భీం, దాశరథి సోదరులు, కాళోజీ వంటి వారు ఎన్నో చారిత్రక విశేషాలను వెల్లడించారు. వసంత సుబ్రహ్మణ్యం తెలంగాణ స్త్రీల ప్రాధాన్యతను కొని యాడారు. మహిళల విశిష్టతకు సాటిలేని ప్రాంతం. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది స్త్రీలు "గాయాలే గేయాలై" బయటకు వచ్చారు. మూకు మ్మడిగా గళమెత్తారు, ధ్వజమెత్తారు. అనేక ఉద్యమాలలో, పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కొందరైతే ఉద్యమవీరులకు వెన్ను దన్నుగా ఉంటూ ఆత్మస్థైర్యానిచ్చారు.

నిజాం రాష్ట్ర ప్రథమ ఆంధ్ర మహాసభ జోగి పేటలో జరిగింది. నిజాం రాష్ట్రంలోని ఆంధ్రుల అభివృద్ధికి అత్యవసర అంశాల గురించి ఆలోచించ డానికే ఈ మహాసభను ఏర్పాటు చేశారు తప్ప, ఈ సభకు రాజ్యాంగ విషయాలతో ఎలాంటి సంబంధం లేదు.

హైదరాబాద్ వివేకవర్ధినీ థియేటర్‌లో 1921 నవంబరు 12న జరిగిన హిందూ సంస్కారసభకు పూనే



బూర్గుల అనంతలక్ష్మి

మహిళా విశ్వవిద్యాలయ స్థాపకులు దోండే కేశవ కార్వే, తెలంగాణా, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి ప్రముఖులు హాజరయ్యారు. వారంతా ఆంగ్లం, ఉర్దూతోపాటు తమ మాతృభాషల్లో ఉపన్యసించారు. హైకోర్టు న్యాయవాది అలంపల్లి వెంకట రామారావు తెలుగులో ఉపన్యాసం ప్రారంభించినప్పుడు సభికు లంతా గోల చేస్తూ ప్రసంగానికి అడ్డు తగలడంతో ఈ అవమానాన్ని భరించలేక తెలుగువారు నిరసన తెలుపుతూ బయటకు వచ్చారు. అలా వచ్చిన.. టేకుమళ్ల రంగారావు, మాడపాటి హనుమంతరావు, మిట్టలక్ష్మీనరసయ్య, ఆదిరాజు వీరభద్రరావు, నడింపల్లి జానకీరామయ్య, బూర్గుల రామకృష్ణారావు, మందుముల నరసింగరావు, బోయనపల్లి వెంకట రామరావు, కొమ్మవరపు సుబ్బారావు, బూర్గుల నరసింహరావు, డా॥ పందింటి రామస్వామి నాయుడు కలసి ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించారు. అందులో సభ్యత్వం పొందడానికి ఒక రూపాయి చందాగా వసూలు చేయాలని నిర్ణయించారు. ఇలా మొదట వందమంది సభ్యులుగా చేరారు.

వీరు అనేక సంస్కరణలు చేపట్టి ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని స్త్రీల, రైతుల సమస్యలపై పోరాడారు. 12వ ఆంధ్ర మహాసభలో 40 వేల మంది పాల్గొన్నారు. వెట్టిచాకిరీ రద్దు చేయాలని, నిజాంను ఎదిరించి ప్రజాస్వామ్యాన్ని స్థాపించా లంటూ ఉద్యమించారు. ఈ తరుణంలో బూర్గుల అనంతలక్ష్మి నాయకత్వంలో మహిళాసభ ప్రారంభ మైంది.

నిజాం వ్యతిరేక పోరాట ఉద్యమంలో పాల్గొన్న

# వనితల దాడి




**కాశింశెట్టి సత్యనారాయణ**

విశ్రాంత ఆచార్యుడు




ఇలమ్మ

అనేక మందిని నిర్బంధించి చంచల్ గూడా (హైదరాబాద్) జైల్లో ఉంచారు. వారిలో దాశరథి కృష్ణమాచారి, హిందూ పత్రిక ప్రతినిధి నందూరి కృష్ణమాచార్యులు, అచ్యుతరెడ్డి పల్లెర్ల హనుమంత రావు (బూర్గుల రామకృష్ణరావు క్యాబినెట్‌లో మంత్రి) తదితరులు రోజూ రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు తగ్గుస్థాయిలో 'వందేమాతరం' పూర్తి గేయాన్ని ఆలపించేవారు. ఒకరోజు భోజనాలు చేసి, కొంతసేపు చర్చలు జరుపుకుని 'వందేమాతరం' పాడుదాం అనుకుంటూ ఉండగా, పదకొండు గంటల సమయంలో, డిప్యూటీ జైలర్, రక్తసిక్తమైన శరీరంతో ఉన్న ఒక వ్యక్తిని వీరి బ్యారక్‌లోకి నెట్టి వెళ్లిపోయాడు. అతని నోట్లోంచి మాట రావడం లేదు. ముఖం బాగా వాచింది. ఒక కనుగుడ్డు బయటకు వచ్చేసినట్లు లావుగా, ఎర్రగా భయంకరంగా కన్పించింది. ఇంతలో నందూరి కృష్ణమాచార్యులు 'స్టౌ' వెలిగించి నీళ్లు కాచారు. వస్త్రంతో అతని పెదవులు తుడిచి, "మీరు ఎవరు?" అని అడిగారు.

"నేను రంగనాయకుల్ని ఆంధ్ర మహాసభ కార్యకర్తను" అని సమాధానం చెప్పాడు వగరుస్తూ. "నన్ను పోలీసులు నల్లగొండ జిల్లా నకిరేకల్లు వద్ద పట్టుకున్నారు. ఇతడు గ్రామగ్రామం తిరిగి ప్రజలకు భరోసా కలిగిస్తున్నాడనీ, సూర్యాపేట సంఘటనకు ఇతనే 'కారణమంటూ అరెస్టు చేసి బేరక్‌లోనికి తోశారు" అని వివరించారు. "పోనీలే ప్రాణాల్తో జైల్లో చేరావు అదే పది వేలు" అన్నారు తోటి సత్యాగ్రహులు. వేడినీటితో తేనీరు తయారు చేసిన నందూరి "టీ తాగు రంగనాయకులూ!" అన్నారు. అతి కష్టం మీద నాలుగు గుటకలు వేశాడు రంగనాయకులు. కాళ్ల నిండా దెబ్బలే. తలలో నుంచీ నెత్తురు వస్తుండగా, "రంగ నాయకులూ! పడుకో...నా దగ్గర కొద్దిగా బాండేజీ గుడ్డ, బెన్‌జైన్ ఉన్నాయి, రేపు ఆసుపత్రికి తీసుకువెళతాను" అన్నారు పల్లెర్ల హనుమంతరావు.

'నిద్ర ఎక్కడ వస్తుంది దేశం తగులబడి పోతుంటే!" అన్నారు రంగ నాయకులు.

**సూర్యాపేట సంఘటన ఏమిటి?**

సూర్యాపేట పోలీసు అమీన్ (సబ్ ఇన్‌స్పెక్టర్) తప్పతాగి సమీప గ్రామాల్లోని పడుచుపిల్లల్ని పట్టి తెప్పించి నగ్నంగా నృత్యం చేయించాడు. పోలీసులు కర్రలతో కొడుతూ ఉండగా మన చెల్లెళ్లు, కూతుళ్లు అవమానం పాలైనారు. ఆడది అవమానాన్ని భరించగలదా? కానీ పరిస్థితులు అనుకూలంగా లేవు. ఆడపిల్లల మధ్యన కుర్చీ వేసుకుని మద్యం తాగుతూ ఉంటే, తన చుట్టూ నగ్నంగా ఆడుతూ, తిరిగే వారిపై ఎక్కడెక్కడో చేతులు వేస్తూ, నవ్వుతూ ఆనందిస్తున్నాడు. ఈ విషయం తెలియగానే మధ్య వయస్కులైన స్త్రీలు ఒక చేతిలో రోకలి బండ, మరో చేత్తో కారప్పొడితో స్టేషన్‌పైకి బయలుదేరారు. అమీనా మీద దాడి చేశారు. ఈలోగా ఇద్దరు పోలీసులు ఇద్దరు బాలికల స్తనాలు కోశారు. రక్తం మడుగై పోయింది. మహిళలు పోలీసుల కళ్లలో, అమీన్ కళ్లలో కారప్పొడి చల్లి రోకళ్లతో చావబాదారు. రోకలి దెబ్బలకు అమీన్ స్పృహ తప్పి పడిపోయాడు (అటు తర్వాత ఆసుపత్రిలో మరణించాడు). పోలీసుల బుర్రలు పగిలాయి. తుపాకీలు వదిలి పారిపోయారు. అణచి ఉంచినంత కాలం బంతి అణిగి ఉంటుంది. అదే కాలితో తన్నితే పైకి లేస్తుంది. అలాగే అణచిపెట్టి, భయపెట్టినంత కాలం అణగిమణిగి ఉన్న మహిళలు చైతన్యవంతులై తిరగబడ్డారు. ఎంతో ఓర్పు గల భారతీయ స్త్రీలు తిరగబడితే ఇలానే ఉంటుంది.. అని రంగ నాయకులు వివరించాడు. ఇంకా ఇలా చెప్పాడు. ముఖాన రూపాయంత కుంకుమ ధరించిన సుమారు నూరు మంది స్త్రీలు ఒక్క ఉదుటన పోలీసులపై దాడికి దిగారు. పోలీసులను చితక కొట్టారు. వారిలో నూరుమంది రుద్రమదేవీలను చూశాను. ఆ దృశ్యం చూసి ఆశ్చర్యపోయాను. మరిచిపోలేని సంఘటన. పల్లెటూరి అమాయక స్త్రీలల్లో ఇంతటి చైతన్యం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. పోలీసులు వదలివెళ్లిన తుపాకులను ఆంధ్ర మహాసభ కార్యకర్తలు మరునాడు ఎత్తుకెళ్లారు. వాటినే సాయుధ పోరాటంలో వాడారు. ఇది సూర్యాపేటలో జరిగిన సంఘటన.

రంగనాయకులు నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో బస్సు ఎక్కుతుండగా పోలీసులు పట్టుకున్నారు. మొన్న జరిగిన సూర్యాపేట సంఘటనలో అతని ప్రమేయ మున్నదని అరెస్టు చేసి చితకకొట్టారు. 'ఆడవాళ్లు మిమ్మల్ని కొడితే, మీరు నన్ను కొడతారేమండీ' అని మొత్తుకున్నా వినలేదు. ఈ సంఘటన జరిగిన గ్రామాన్ని పూర్తిగా తగులబెట్టారు. తమ తుపాకులు తిరిగి ఇవ్వాలంటూ ఆ చుట్టుప్రక్కల గ్రామాల్లో కనపడ్డ వారినందరిని పోలీసులు, రజాకారులు చితక కొట్టారు. అయితే ఒక్క తుపాకీ కూడా దొరకలేదు. పోలీసులు, సైనికులు, రజాకారులు ఆ ప్రాంత వాసుల పేర్లను ఒక జాబితాగా రాసుకుని గ్రామాల్లోకి వెళ్లి దొరికిన వారిని కాల్చి చంపారు, దొరకని వారి ఇళ్లను తగులబెట్టారు, ఆస్తులను ధ్వంసం చేశారు.

రంగనాయకులు చెప్పిన వివరాలను విన్న దాశరథి, 'బయట ఎన్ని ఘోరాలు జరుగుతున్నాయి? మేము ఈ జైల్లో నిస్సహాయులమై ఉన్నాం. నిష్క్రియా వాదులమై పోయామయ్యా!" అని వాపోయారు. 'మనం ఇక్కడ ఇరుక్కు పోయామే! లేకుంటే బయట ఉండి ఉంటే ఉన్మాదులైన రజాకారులను, పోలీసు లను ఒకరిద్దరినైనా చంపి వీరస్వర్గం అలంకరిస్తే బాగుండేది" అనీ అన్నారు.

"ఒక రొట్టె ముక్క తిని పడుకో నాయనా! రేపు చూదాం" అన్నారు అచ్యుతరెడ్డి. అందరూ తక్కువ స్వరంలో వందేమాతరం ఆలపించి గాఢ నిద్రలోనికి జారుకున్నారు. ★

ఎంతో ఓర్పు గల భారతీయ స్త్రీలు తిరగబడితే ఇలానే ఉంటుంది.. అని ఆంధ్ర మహాసభ కార్యకర్త రంగనాయకులు వివరించాడు. ఇంకా ఇలా చెప్పాడు. ముఖాన రూపాయంత కుంకుమ ధరించిన సుమారు నూరు మంది స్త్రీలు ఒక్క ఉదుటన పోలీసులపై దాడికి దిగారు. పోలీసులను చితక కొట్టారు. వారిలో నూరుమంది రుద్రమదేవీలను చూశాను. ఆ దృశ్యం చూసి ఆశ్చర్యపోయాను. మరిచిపోలేని సంఘటన. పల్లెటూరి అమాయక స్త్రీలల్లో ఇంతటి చైతన్యం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. పోలీసులు వదలి వెళ్లిన తుపాకులను ఆంధ్ర మహాసభ కార్యకర్తలు మరునాడు ఎత్తుకెళ్లారు. వాటినే సాయుధ పోరాటంలో వాడారు.

కథ

అర్ధరాత్రి అయినా ఇంకా నిద్ర రాలేదు పరంధామయ్యకు.

నిద్ర వచ్చిందంటే వింత గానీ , నిద్ర పట్టక పోవడం అనేది మామూలు విషయమే ఈ వయసులో!

హాల్లో జీరో లైట్ బల్బు వెలుగుతోంది గుడ్డిగుడ్డిగా తన జీవితంలాగే!

ఫాన్ గాలికి కిర్రు కిర్రుమని శబ్దం చేస్తు న్నాయి కొక్కీలు లేని కిటికీ తలుపులు. ఒక్కొక్కసారి గాలికి శబ్దం చేసుకొంటూ ముందుకూ వెనక్కు కొట్టుకొంటున్నాయి. కిటికీ చెక్క తలుపుల్లాగా తన గుండె ఎన్నోసార్లు బలంగా వేగంగా కొట్టుకొంటూ ఊగిసలాడుతోంది.

లేచి కిటికీ తలుపులు వేద్దామనుకొంటాడు . కానీ ఓపిక ఏదీ?

దుమ్ము పట్టి, యాభై ఏళ్ల నుంచి తనతో సహవాసం చేస్తూ కిర్రు కిర్రుమని శబ్దం చేస్తూ తిరుగుతున్న ఫ్యాను రెక్కల శబ్దం తన రెక్కలుడిగిన వృద్ధ్యాప్యాన్ని పదేపదే గుర్తుకు తెస్తుంది. బేరింగులు చెడిపోయిన ఫ్యాను చేసే వింత శబ్దం వింటూ నిద్ర పోవడం తనకు అలవాటే! తను సావిత్రిని పెళ్లి చేసుకొన్న రోజుల్లో తెచ్చుకొన్న ఓరియంట్ ఫ్యాన్ అది. ఇంత కాలమైనా ఇంకా మూలుగుతూ పని చేస్తోంది.

ఈ ఇంటిని తను కష్టపడి ఊరవతల కట్టించుకొన్నాడు. లక్ష రూపాయల వ్యయంతో ఈ రెండు రూముల ఇల్లు కట్టించి యాభై ఏళ్లు దాటింది. తనకు ముసలి వయసు వచ్చినట్లుగా ఈ ఇల్లు ఆలనాపాలనా లేక పాతబడి పోయింది. ఇంటికి సున్నాలు కొట్టించింది పాతిక సంవత్సరాల క్రితం పెద్దోడి పెళ్లి కోసం. ఆ పెళ్లికి పైన ఒక రూము వేయించాడు తను. పిల్లలు వస్తే హాయిగా వుంటారని.

పెద్దోడు పెళ్లి చేసుకొని అమెరికా వెళ్లి పాతికేళ్లు దాటింది. ఇంతవరకూ వాడి మొహం తను చూడనే లేదు. ఎక్కడున్నాడో ఏమో! కనీసం ఫోన్ కూడా చెయ్యడు. ఎక్కడున్నాడో గూడా తెలీదు.

చిన్నోడయినా ఇంటి పట్టున ఉండి హైదరాబాదులో ఉద్యోగం చేసుకుం టాడనుకొంటే రష్యన్ అమ్మాయిని పెళ్లి చేసుకొని ఆ దేశానికి వెళ్లిపోయాడు. ఇంతవరకూ రాలేదు. ఎలా ఉన్నావని అడిగిన పాపాన పోలేదు.

పొరలు పొరలుగా వస్తున్న దగ్గు. దగ్గుతో పాటు కఫం గళ్లలు గళ్లలుగా ఛాతిని ఆక్రమిస్తోంది. లేచి వాష్ రూము కెళ్లి శుభ్రం చేసుకొందామన్నా ఓపిక లేదు. ఒక మగ్ పక్కన పెట్టుకొని అందులోకి గళ్లను ఉమ్మేతున్నాడు. దగ్గు వచ్చిందంటే ఒకసారిగా వదలదు. పది నిమిషాలు ప్రాణాలు తోడేస్తుంది.

సిగరెట్ కోసం పెట్టె వెదికాడు. అరవై ఏళ్ల నుంచి సిగరెట్ కాల్చడం అలవాటు అయింది. ఆ అలవాటు మానలేక పోతున్నాడు. ఈ ధూమపానం వల్లనే ఈరోజు అనారోగ్యం పాలయ్యాడు. లంగ్స్ బాగా డామేజి అయిపొయ్యా యని డాక్టర్ చెప్పాడు.

దగ్గు ఈసారి ఆగడం లేదు. లేచి మంచినీళ్లు తాగి పరుపు మీద పడుకొన్నాడు. అతని ఇంకి పోయిన కళ్ల నుండి సన్నని కన్నీటి బొట్లు పక్కకు జారి దిండు మీద పడ్డాయి.

పరంధామయ్య గతంలోకి జారుకొన్నాడు.


* * *

'నాన్నా!'

పెద్ద కొడుకు మౌళి పిలిచాడు.

'నేను బి టెక్ పాస్ అయ్యాను గదా? మరి నన్నేమి చెయ్యమంటారు?'

'ఏదైనా ఉద్యోగం చూసుకో ! ప్రైవేటు కంపెనీలోనో, సాఫ్టవేర్ ఉద్యోగంలోనో చేరు. నేను గూడా బీఎస్సీ అవుతూనే ఒక ప్రైవేటు కంపెనీలో కెమిస్ట్‌గా జాయిన్ అయ్యాను'



'నాకు ఉద్యోగం చెయ్యడం ఇష్టం లేదు' అన్నాడు మౌళి.

'నేను పెద్ద చదువులు చదివించలేనురా! ఏదో ఈ ప్రైవేటు ఉద్యోగంతో ఇలా నెట్టుకొస్తున్నాను'

'నేను ఎం.ఎస్. చేయాలనుకున్నాను. అమెరికా యూనివర్సిటీలకు అప్లయి చేశాను. మీరు కొంచెం సపోర్ట్ చెయ్యండి' అన్నాడు మౌళి.

“నా ఆర్థిక పరిస్థితి నీకు తెలీనది గాదు మౌళి! ఫారిన్ పోవాలంటే పది లక్షలు అయినా గావాలి. అంత డబ్బు ఎలా సర్దను? ఇక నీ తమ్ముడు గూడా బి.ఫార్మసీలో చేరుతానంటున్నాడు. నువ్వు జాబ్‌లో చేరితే మంచిదని నా అభిప్రాయం.” అన్నాడు పరంధామయ్య.

ఒక్కసారిగా చేతిలోని సర్టిఫికెట్లు, మార్క్స్ మెమో, అమెరికన్ యూనివర్సిటీకి చెందిన ఆఫర్ లెటర్లు అన్నీ విసిరి కొట్టి బయటకు వెళ్లి పోయాడు మౌళి కోపంగా.

పరంధామయ్య గుండె బలంగా కొట్టుకొనింది. తన శ్రీమతి సావిత్రి తనని పొదివి పట్టుకొని కుర్చీలో కూర్చోబెట్టింది.

సిగరెట్ తీసి కాలుస్తూ బలంగా రింగులు రింగులు వదలుతున్నాడు. తన సమస్యలు అలాగే తనని ఆ పొగలాగా ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.

* * *


తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోని పిల్లల ఈ వింత మానసిక పరిస్థితికి , ఈ అనుచిత ప్రవర్తనకు కారణం ఎవ్వరు?

తల్లిదండ్రుల పెంపకమా? అతి గారాబమా? అడిగినవన్నీ కొనిచ్చి , కష్టపడే మనస్తత్వాన్ని నేర్పించక పోవడమా? కష్టాలను , సమస్యలను ఎదురొడ్డే ధైర్యాన్ని , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించక పోవడమా? బతకడానికి పిల్లలకి లౌకిక విద్యల్ని నేర్పిస్తున్నాం గానీ మనిషిగా జీవించడానికి నైతిక సూత్రాలను నేర్పించడం లేదు. అందుకే తల్లిదండ్రులు బాధ్యత వహించాలి.

> కొన్ని రోజుల తరువాత అనారోగ్య సమస్యలు కారణంగా సావిత్రి గూడా పరంధామయ్యను ఒంటరి వాణ్ణి చేసి వదలి వెళ్ళిపోయింది. సావిత్రి లేని లోటు పరంధామయ్యను చాలా కృంగ దీసింది. కనీసం బాధల్ని చెప్పుకోవడానికి గూడా ఎవరూ లేరు. ఈ లోకంలో జన సంబంధాలన్నీ ధన సంబంధాలేనా?

# వృద్ధుడి చరమాంకం

## వారణాసి భానుమూర్తిరావు



పిల్లలు ఇద్దర్నీ కష్టం తెలీకుండా పెంచాడు. మంచి స్కూల్స్‌లో ఫీజు ఎక్కువయినా కట్టి చదివించాడు. సావిత్రి నల్లపూసల గొలుసు కావాలని అడిగినా కొనివ్వలేక పోయాడు. ఇప్పుడు ఇంత అప్పుచేసి మౌళిని అమెరికా పంపడం కత్తి మీద సాములా ఉంది తనకి. అయినా మౌళి అర్థం చేసుకొనే పరిస్థితిలో లేడు.

అర్థం కాని పరంధామయ్య అచేతనంగా ఆలోచనలో పడి పోయాడు.

* * *

“ మౌళీ !”

“నాన్నగారు! “

“అమెరికా వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకో ! పి.ఎఫ్.లోన్ కి అప్లయి చేశాను. అలాగే బాంకులోనుకు గూడా ట్రై చేస్తున్నాను” అన్నాడు పరంధామయ్య.

మౌళి ఆనందానికి అవధుల్లేవు. తన తండ్రి ఎలా ఫండ్స్ అరేంజ్ చేస్తున్నాడు ? ఎలా ఆ రుణాన్ని తీర్చగలడు? అన్న ధ్యాస లేకుండా మూడు నెలల్లో పెట్టె బేడా సర్దుకొని అమెరికా చెక్కేశాడు పెద్ద కొడుకు మౌళి.

అలా వెళ్లిన పుత్రరత్నం పాతిక సంవత్సరాలు అయినా నాన్నను పలకరించిన పాపాన పోలేదు.

చిన్న కొడుకు బి.ఫార్మసీ అయిపోతూనే రష్యా వెళ్లిపోయాడు. అక్కడి అమ్మాయిని పెళ్లి చేసుకొని తల్లినీ, తండ్రినీ పట్టించుకొన్న పాపాన పోలేదు.

* * *

" సావిత్రీ"

"పిల్లలకు రెక్కలొస్తే దూరంగా వెళ్లి పోతారు. మరి ఈ వృద్ధ పక్షులకు దిక్కెవ్వరు?"

" మీకు నేను. నాకు మీరు"అన్నది సావిత్రి.

"ఈ అసమర్థుని జీవనయాత్రలో నిన్ను సంతోష పెట్టిందే లేదు. దానికి తోడు మన పుత్రరత్నాలు మనకు చేసిన అన్యాయం నన్ను దహించి వేస్తోంది"

"పిల్లలు ఫారిన్‌లో ఎక్కడో హాయిగానే ఉంటారు. వారి గురించి బెంగ పడడం మానెయ్యండి" అంది సావిత్రి.

"ఇలాంటి దౌర్భాగ్యుల్ని కన్నతల్లి దండ్రులుగా మనం ముందు జన్మలో ఏదో పాపం చేసి ఉంటాము. అందుకే మనకీ శిక్ష విధించాడు దేవుడు".

"అలాంటి మాటలు అనకండి. విశ్రాంతి తీసుకోండి" సావిత్రి అనున యింపుగా ఓదార్చింది.

కొన్ని రోజుల తరువాత అనారోగ్య సమస్యలు కారణంగా సావిత్రి గూడా పరంధామయ్యను ఒంటరి వాడ్ని చేసి వదలి వెళ్లిపోయింది. సావిత్రి లేని లోటు పరంధామయ్యను చాలా కృంగ దీసింది.

కనీసం బాధల్ని చెప్పుకోవడానికి గూడా ఎవరూ లేరు. ఈ లోకంలో జన



సంబంధాలన్నీ ధన సంబంధాలేనా?

ప్రైవేటు ఉద్యోగంలో రిటైర్ అయిన తనకి రెండు వేల రూపాయలు ఫ్యామిలీ పెన్షన్ తప్ప ఇంకో ఆదాయం లేదు. ఇప్పుడు తనకు ఆ ఇల్లు మరో ఆధారం లేదు. సావిత్రి పోయినప్పటి నుండీ ఎంతో కాలంగా తన ఇంటిలో పని చేస్తున్న రాజమ్మ ఇంటి పనులు చేసి వెడుతుంది. తన జీవితం నిస్సారమై ఇలా ముగుస్తుందని అనుకోలేదు పరంధామయ్య.

* * *

ఇప్పుడు ఆ ఇంటిలో పరంధామయ్య ఒక్కడే!

అనుబంధాలు, ఆప్యాయతలు లేని ఆ ఇల్లు కళా విహీనంగా ఉంది.

ఇంటి నిండా బూజు. అక్కడక్కడా ఎలుకలు, దోమలు బొద్దింకలు పారాడుతున్నాయి.

దుమ్ము ధూళితో నిండిపోయిన ఒక టీవీ , ప్రక్కనే ఒక చార్జింగ్ లేక ఆగిపోయిన పాత మొబైల్ ఫోన్. కీ ఇవ్వని టేబుల్ క్లాక్‌లో ముళ్లు తిరగడం ఎప్పుడో మానేశాయి.

తెల్లవారింది. రాత్రంతా ఆలోచనలతో సతమతమై పోయిన పరంధామయ్య ఇంకా లేవనే లేదు.

ఇంటి పని చెయ్యడానికి ఉదయం రాజమ్మ వచ్చింది.

"అయ్యగారూ!" కళ్లు తేలవేసి, నోటినుండి నురుగో తల వాల్చేసిన పరంధామయ్యను చూసి రాజమ్మ భయపడింది.

యాభై ఏళ్లుగా అదే ఇంటిలో జీవచ్ఛవంలా బతికిన పరంధామయ్య భౌతిక కాయాన్ని పట్టుకొని చిన్న పిల్లలా ఏడుస్తోంది రాజమ్మ. ★

# నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలు - ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశం



**సంగారెడ్డి :** ఏప్రిల్ 20 సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రతిష్ఠిత వ్యక్తుల కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా సంగారెడ్డి జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ విజయ్‌కుమార్, ముఖ్యవక్తగా తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం, ఉత్సవసమితి జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర సమితి సభ్యులు, ప్రముఖ న్యాయవాది వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు పూసల లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**దిల్‌సుఖ్‌నగర్ :** ఏప్రిల్ 23న దిల్‌సుఖ్‌నగర్‌లోని కినారాగ్రాండ్‌లో మేధావుల సదస్సు జరిగింది. ముఖ్యవక్తగా జాతీయ సాహిత్యపరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డా॥ కసిరెడ్డివెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సదస్సులో ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, జిల్లా సంఘచాలక్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో దివ్యాంగులకు వైద్య శిబిరం



**నంద్యాల :** ఏప్రిల్ 23న నంద్యాలలో సక్షమ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది. డాక్టర్ అమరావతి వైద్యసేవలు అందించారు.

**ఐపీఎల్ అంటే అభిమానులకు వినోదం, క్రికెటర్లకు పరుగులు, వికెట్లు, రికార్డులు, విజయాలు; భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ)తో పాటు దేశంలోని బిగ్ షాట్లకు వేలకోట్ల రూపాయల ఆదాయం. బీసీసీఐకి బంగారు గని. రూ.వందలకోట్ల పెట్టుబడితో ఫ్రాంచైజీ యజమానులుగా మారిన నీతా అంబానీ, శ్రీనివాసన్, విజయ్ మాల్యా, షారుఖ్‌ఖాన్, ప్రీతి జింటా, శిల్పాషెట్టి, కావ్యా మారన్ లాంటి బడావర్గాల పాలిట అల్లాఉద్దీన్ అద్భుత దీపంగా తయారయ్యింది.**




# బడాబాబుల 'ఘరానా' వ్యాపారం ఐపీఎల్!

ఐపీఎల్ జరిగే సమయంలో ప్రతిక్షణం రూ.లక్షల వ్యవహారం. 2008 ప్రారంభ ఐపీఎల్ సీజన్లో 400 నుంచి 500 కోట్ల రూపాయల పెట్టుబడితో ఇప్పటికే వెయ్యి నుంచి 1500 కోట్ల రూపాయలకుపైగా సంపాదించిన ఫ్రాంచైజీలు చాలానే ఉన్నాయి. అంబానీల ముంబై , షారుఖ్ ఖాన్ కోల్‌కతా, శిల్పాషెట్టి జైపూర్, జీఎమ్మార్ ఢిల్లీ, విజయ్ మాల్యా బెంగళూరు, మారన్‌ల హైదరాబాద్, శ్రీనివాసన్‌ల చెన్నై, ప్రీతీ జింటాల మొహాలీ ఫ్రాంచైజీలు సగటున సీజన్‌కు వందకోట్ల రూపాయలకు పైగా స్పాన్సర్ షిప్‌ల ద్వారానే సంపాదిస్తున్నాయి. దీనికి తోడు బీసీసీఐకి లభించే ప్రసార, డిజిటిల్ మీడియా హక్కుల ఆదాయంలో సింహభాగం అదనంగా తమ ఖాతాలలో జమ చేసుకొంటున్నాయి.

**2023 సీజన్లో భారీ వ్యాపారం..**

దేశంలోని 12 నగరాల వేదికల్లో 52 రోజుల పాటు 70 లీగ్, నాలుగు నాకౌట్ మ్యాచ్‌లతో కలుపుకొని 74 మ్యాచ్‌లుగా 16వ సీజన్ పోటీలు జోరుగా సాగిపోతున్నాయి.మార్చి 31 న ప్రారంభమైన ఈ టోర్నీ మే 28న ముగుస్తుంది. ప్రస్తుత 16వ సీజన్ ఐపీఎల్ ద్వారా ఎంత సంపాదించాలనేది, ఏ ఫ్రాంచైజీకి ఆ ఫ్రాంచైజీ ముందుగానే నిర్ణయించుకొని పక్కాప్రణాళికలు, మార్కెటింగ్ వ్యూహాలతో సిద్ధమయ్యాయి. ఐపీఎల్‌ను ప్రపంచం లోనే రెండో అత్యంత విలువైన, ఖరీదైన బ్రాండ్‌గా అంతర్జాతీయ మార్కెట్ విశ్లేషకులు ఇప్పటికే నిర్ధారించారు. భారత ఆర్థికవ్యవస్థకు ఐపీఎల్ దన్నుగా నిలుస్తోందని, సీజన్‌కు 11.5 బిలియన్ రూపాయలు (182 మిలియన్ డాలర్ల) మేర కార్యకలాపాలు నిర్వహిస్తూ పలురకాల పన్నుల రూపంలో రూ. 500 కోట్లకు పైగా ఆదాయం సమకూర్చుతోందని చెబుతున్నారు.2008 ప్రారంభ ఐపీఎల్‌లో 1.1 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆర్థిక కార్యకలాపాలు 2023 సీజన్ నాటికి 10.9 బిలియన్ డాలర్లకు చేరుకోడం చూస్తే.. ఐపీఎల్ పవర్ ఏమిటో మరి చెప్పాల్సిన పనిలేదు.

**బీసీసీఐకి 5వేల కోట్ల రూపాయల ఆదాయం..**

టీవీ ప్రసారాలు, డిజిటల్ ప్రకటనలు ద్వారానే ఐపీఎల్ బోర్డుకు 5వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. ఐపీఎల్ ప్రసారహక్కుల్లో అధిక భాగాన్ని 2023 నుంచి 2027 కాలానికి రిలయన్స్ గ్రూప్ దక్కించు కోగలిగింది. టీవీ ప్రసార హక్కులను డిస్నీస్టార్ సంపాదించింది. రిలయన్స్ సంస్థ 23వేల 758 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది. ఐపీఎల్ ప్రసారాలకు అత్యధిక రేటింగ్ ఉండడంతో బహుళ జాతి సంస్థలతో పాటు దేశీయ వ్యాపార దిగ్గజాలు తమ ఉత్పత్తుల ప్రచారానికి ఈ వేదికను వాడుకోడానికి రూ. వందల కోట్లు కుమ్మరించాయి.

**ఫ్రాంచైజీలలో ముంబై టాప్...**

అంబానీకి చెందిన వయాకామ్-18 సంస్థ ప్రస్తుత 2023 సీజన్లో స్పాన్సర్ల నుంచి 3 వేల 700 కోట్ల రూపాయలు రాబట్టాలని లక్ష్యంగా నిర్ణయించుకొంది. టోర్నీ ప్రారంభానికి ముందే 2వేల 700 కోట్ల రూపాయల మేర వ్యాపారం పూర్తి చేయగలిగింది. ఈ సంస్థకు చెందిన జియో సినిమా ఓటీటీ వేదికగా పలు స్పాన్సర్లు ముందుకు వచ్చాయి.

**100 నుంచి 120కోట్ల ఆదాయం..**

లీగ్‌లో పాల్గొంటున్న మొత్తం 10 ఫ్రాంచైజీలు, ప్రస్తుత 16వ సీజన్లో రూ.100 నుంచి 120 కోట్ల ఆదాయం కళ్లచూసే అవకాశం ఉంది. ముకేశ్ అంబానీకి చెందిన ముంబై ఫ్రాంచైజీ ఆదాయం 20 నుంచి 22 శాతానికి పెరగనున్నట్లు చెబుతున్నారు. గత సీజన్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ రికార్డుస్థాయిలో తన స్పాన్సర్లను 35 శాతం మేర పెంచుకోగలిగింది. గుజరాత్ ఫ్రాంచైజీ యాజమాన్యం సీవీసీ క్యాపిటల్ సైతం గణనీయంగా ఆదాయం పెంచుకోగలిగింది.

**1000 కోట్లతో 3వేల కోట్ల ఆదాయం..**

కాగా వచ్చే ఐదేళ్ల కాలానికి ఐపీఎల్ మీడియా హక్కుల విక్రయం ద్వారా బీసీసీఐకి ఏకంగా రూ.48 వేల 390 కోట్లు దక్కనున్నాయి. అలా వచ్చిన మొత్తంలో సగం ఎనిమిది ప్రధాన ఫ్రాంచైజీలకు పంచుతారు. బీసీసీఐ లెక్కల ప్రకారం ఒక్కో ఫ్రాంచైజీ రూ. 3 వేల కోట్లు అందుకుంటుంది. కొత్తగా చేరిన గుజరాత్, లక్నో ఫ్రాంచైజీలకు ప్రస్తుతానికి ఏమీ దక్కదు. మిగతా సగం 24వేల 195 కోట్లలో 26 శాతం మొత్తాన్ని దేశవాళీ, అంతర్జాతీయ క్రికెటర్లతో పాటు బోర్డుకు అనుబంధంగా ఉన్న క్రికెట్ సంఘాలకు పంచనున్నారు.

మిగతా 74 శాతంలో 4 శాతాన్ని బీసీసీఐ సిబ్బంది జీతాలకు వెచ్చిస్తారు. 70 శాతం మొత్తాన్ని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రికెట్ అసోసియేషన్లకు అందిస్తామని బీసీసీఐ చెబుతోంది. ఈ లెక్కన మొత్తం రూ.6,290 కోట్లను దేశవాళీ, అంతర్జాతీయ ఆటగాళ్లకు అందిస్తారు. మిగతా రూ.16,936 కోట్లను బీసీసీఐ అనుబంధ రాష్ట్ర సంఘాలకు పంచనున్నారు. భారత ప్రభుత్వానికి వివిధ రకాల పన్నుల రూపంలో 500 కోట్ల రూపాయల ఆదాయం కేవలం 52 రోజుల ఐపీఎల్ నుంచే దక్కుతోంది.

ఇదంతా చూస్తుంటే.. క్రికెట్ పేరుతో జరుగుతున్న ఐపీఎల్ వ్యాపారం మూడుపువ్వులు.. ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది. ఈ ఘనత ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారత వీర క్రికెట్ అభిమానులకు మాత్రమే దక్కుతుంది. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

# పాఠ్యాంశాల మార్పు పా

**జాతీయ విద్య, శిక్షణ, పరిశోధక సంస్థ (NCERT) పాఠ్య పుస్తకాలు, అందులోని అంశాల మార్పు గురించి తాజాగా వివాదం తలెత్తింది. 1969లో ఆరంభమైన ఎన్‌సీఇఆర్‌టీ బీజేపీ బలపడిన తరువాత తన మార్గాన్ని కొంచెం మార్చుకోవలసి వచ్చింది. అప్పటి నుంచి విపక్షాల కాషాయీకరణ గగ్గోలు బాగా పెరిగింది. మొగలుల చరిత్రను, కొన్ని ఇతర అంశాలను కూడా తొలగించడంపై తాజా వివాదం చెలరేగింది. నిజానికి గడచిన ఆరేళ్లలో ఎన్‌సీఇఆర్‌టీ ఆరు దఫాలుగా పాఠ్యపుస్తకాలలో పెద్ద మార్పులే చేసింది. ఈ మార్పులు ప్రధానంగా చరిత్ర, రాజనీతిశాస్త్రం, సామాజికశాస్త్రం అంశాలలో చోటు చేసుకున్నాయి. ఇవన్నీ కూడా 6 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలలో చేసిన మార్పులే. ఇక్కడే ఒక ప్రశ్న వస్తుంది. బడిపిల్లలు ఏం చదువుకోవాలో రాజకీయ పార్టీలు నిర్ణయిస్తాయా? ఎన్‌సీఇఆర్‌టీ విధానాలలో ప్రభుత్వానికి కీలక పాత్రే అయినా బీజేపీ వచ్చిన తరువాత ఏ చర్య తీసుకున్నా గగ్గోలు చేయడం రివాజుగా మారింది. ప్రతిపక్షాల వైఖరి మాత్రం బీజేపీ ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి వీలే లేదన్న రీతిలో ఉంది. మరి గతంలో ప్రభుత్వాలు ఆ పాఠ్య పుస్తకాలలో తీసుకువచ్చిన మార్పుల సంగతేమిటి? అప్పుడొక న్యాయం, ఇప్పుడొక న్యాయమా?**


చారిత్రక పాఠ్యాంశాల సంస్కరణలో భాగంగా మొగలాయి యుగాన్ని చరిత్ర పాఠ్యాంశాల నుంచి తొలగించింది. చరిత్ర బూజు పట్టకుండా, నిజాలు భూస్థాపితం కాకుండా, ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు చేయడం ప్రభుత్వం ఆ సంస్థకు ఇచ్చిన స్వాతంత్ర్యానికి నిదర్శనం. బాగోగుల పరిశీలనా క్రమంలో దేశానికి జరిగిన ఎగ్గు ఒగ్గుల నిగ్గు తేల్చడం అవసరం అని సంస్థ నిర్వాహకులు సామాజిక మాధ్యమాలకు వివరణ ఇచ్చారు కూడా. తప్పొప్పులు బేరీజు వేసి, చరిత్రను అంశాల వారీగా విద్యార్థులకు బోధించడం వల్ల వారి దృష్టికోణం సత్యాన్వేషణ వైపు మళ్లుతుంది. విద్యారంగంలో పాఠ్య, పఠనాల ద్వారా సాధించవలసిన పరమార్థం కన్నా కావలసింది ఏమిటి? ఎన్‌డీఏ తరఫున తొలిసారిగా ప్రధాని అయిన అటల్ బిహారీ వాజపేయి కాలంలో కూడా ఎన్‌సీఇఆర్‌టీ పుస్తకాలలో ముస్లిం అధ్యాయాలలో మార్పులు జరిగాయి. ఎన్ని పరిశోధనలు జరిగినా, ఎన్ని కొత్త అంశాలు వెలుగు చూస్తున్నా పాత విషయాలనే విద్యార్థుల చేత చదివించాలన్న అశాస్త్రీయ దృష్టి వామపక్ష, కాంగ్రెస్ రాజకీయ వేత్తలలో, మేధావులలో కనిపిస్తున్నది. వాజపేయి హయాంలో పాఠ్యపుస్తకాలలో సుల్తానులను, మొగల్ చక్రవర్తులను దురాక్రమణదారులు అన్నందుకు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు జరుగుతున్న గొడవ దానికి కొనసాగింపు. విదేశీ దురాక్రమణదారులకు స్థానిక పాలకులు అంటే హిందూ పాలకుల నుంచి వచ్చిన ప్రతిఘటనను చరిత్ర పుస్తకాలు ఏనాడూ పట్టించుకోలేదు. దాని గురించి ఇప్పుడు ఎక్కువ మంది ప్రశ్నిస్తున్నారు.

క్షమించరాని నేరం, ఘోరం జరిగిపోయిందని, యాగీ చేస్తున్న మేధావుల్లో, వామపక్ష, విపక్షాలకు చెందిన అసంతృప్తి నేతల గళాలు ఎక్కువగా హోరెత్తుతున్నాయి. రాజకీయ లబ్ధి కోసం మతప్రాతిపదికన మొగలాయి యుగాన్ని మినహాయించినట్టు అభియోగాలు గుప్పిస్తున్నారు. ఎక్కువ కాలం రాజ్యం ఏలిన కాంగ్రెసు ప్రభుత్వం, వామపక్షాలతో చేతులు కలిపి, చరిత్రను వక్రీకరించిన విషయం తెలియనిది కాదు. తమకు ఒక న్యాయం, ఇతరులకు మరొక న్యాయం కావాలనడం భావ్యమా?

గాంధీని హత్యచేసిన గాడ్సేకు ఆరెస్సెస్‌కు లంకె ఉన్నదని ఆనాడు నెహ్రూ బాహాటంగా ప్రకటించడమే కాకుండా, నిషేధాజ్ఞలు జారీ చేయించాడు. నాటి నుంచి నేటి వరకు అది చెరగని ముద్రగా సంఘీయులను వెంటాడుతూనే ఉన్నది. హత్య జరిగిన నాటికి ముందే గాడ్సే సంఘానికి దూరం అయ్యాడు. సర్దార్‌పటేల్ గృహమంత్రిత్వంలో హత్యకు ఆరెస్సెస్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలిన తరువాత నిషేధాజ్ఞలను ఎత్తివేశారు. తాజాగా తొలగించిన పాఠ్యాంశాలలో తీవ్ర జాతీయవాదులలో గాంధీజీ పట్ల ఉన్న వ్యతిరేకత, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మీద మూడు సార్లు నిషేధం గురించి కూడా తొలగించారు.

ఆరెస్సెస్, గాడ్సే, గాంధీజీ హత్యల గురించి ఇక్కడ కొన్ని విషయాలు చెప్పడం అసందర్భం కాదు. ఏ మూలలో మత కల్లోలాలకైనా సంఘ పరివారానిదే బాధ్యత అంటూ కాంగ్రెస్, వామపక్షాలు ప్రచారం చేయడం పరిపాటి. కానీ ఒక్క దర్యాప్తు సంఘం కూడా ఆరెస్సెస్ పాత్రను ఏనాడూ నిర్ధారించలేకపోయింది. ఇందుకు గాంధీజీ హత్య కూడా మినహాయింపు కాదు. అయినా మూడుసార్లు కాంగ్రెసు ప్రభుత్వం ఆరెస్సెస్‌ను నిషేధించి కక్ష సాధించింది. ఈ విషయాలను చరిత్రలో భద్రంగా దాచిపెట్టి పబ్బం గడుపుకున్నది. ఇదే ధోరణి ఎప్పటికీ కొనసాగాలని కాంగ్రెస్, వామపక్ష మేధావుల కోరిక. చరిత్ర సత్యాలను అన్వేషించి, తగిన న్యాయం చేయడమే చరిత్రను పునర్లిఖించుకోవడంలోని అంతర్యం. అదొక చారిత్రక అవసరం.

చరిత్ర రచనలో వివక్ష, అసమతౌల్యం చోటు చేసుకున్న వాస్తవం. ఒక సమగ్ర చరిత్ర ఇప్పటికీ మనకు అందలేదు. చరిత్ర మిగిల్చిపోయిన విషాదాలతోను, వాటికి మత, కుల రాజకీయాలు



గాంధీ

జోడించి పబ్బం గడుపుకుంటున్నవారు ఎవరు? ఇది ప్రజలకు ఏనాటికైనా తెలిసి తీరాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, తమ జీవితాలను ధారపోసిన ఉద్యమకారుల త్యాగాలు వెనుక బెంచికి పరిమితమైపోయాయి. స్వాతంత్ర్య సమరవీరులైన వినాయక్ దామోదర్ సావర్కర్ లాంటి నిష్కామకర్మయోగుల మీద బురద చల్లే ప్రయత్నాలు మొదలయ్యాయి. మత ప్రాతిపదికన భారతమాతను విభజించకూడదని గాంధీజీ మొరపెట్టుకున్నా, అధికార వ్యామోహంలో కాంగ్రెసు బ్రిటిషువారి మాయలోపడి విభజించి పాలించు అన్న సూత్రాన్ని స్వతంత్ర భారతం మెడకు కూడా తగిలించింది. నిన్నటిదాకా, హిందూ మెజారిటీ, ముస్లిం మైనారిటీని అణగదొక్కుతున్న దుష్ప్రచారం ప్రస్తుతం పరాకాష్టకు చేరింది. రాహుల్‌గాంధీ ఆయనతో పాటు ఎందరో మేధావులు భారతీయత గురించి పనికట్టుకు విదేశాలలో దుష్ప్రచారాలు చేస్తున్నారు. భారత

# ప కార్యమా?

స్వాతంత్ర్య సమరం లక్ష్యాలలో ఒకటైన ప్రజాస్వామ్యం చనిపోయిందని, మైనారిటీలను రక్షించమని, మోకాళ్ల మీద వంగి వీరంతా ప్రపంచ మీడియాను ప్రార్థిస్తున్నారు.

బీజేపీ వచ్చిన తరువాత ఎన్‌సీఇఆర్‌టీ తొలిసారి 2017లో మార్పులు చేసింది. కానీ ఆనాడు ఆ చర్యను సమీక్షగానే పేర్కొన్నది. పునశ్చరణ అని చెప్పలేదు. కొత్త ఆవిష్కరణలకు అనుగుణంగా చరిత్ర పాఠ్యాంశాలను ఆధునీకరించవలసిన అవసరం ఎంతటిదో సంస్థ చీఫ్ హృషీకేశ్ సేనాపతి



గాడ్సే

వివరించారు. ఇందుకు ఉదాహరణ జీఎస్‌టీ గురించి విద్యార్థులకు తెలియచేయాలి. అందుకు పాఠ్యాంశాలను ఆధునీకరించాలి. ఆ మరుసటి సంవత్సరమే నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రకాశ్ జవడేకర్ విన్నపంతో రెండో దఫా మార్పులకు ఉపక్రమించింది. ఈసారి మాత్రం పాఠ్యపుస్తకాల హేతుబద్ధీకరణ అన్న పేరుతో ఈ చర్యలు ప్రారంభించారు. దానిలో భాగంగా కొంత మేర పాఠ్య ప్రణాళికను తగ్గించారు. అది 20 శాతం వరకు ఉంది. కేవలం సామాజిక శాస్త్ర పాఠ్య పుస్తకాలలోనే కాదు, విజ్ఞానశాస్త్ర పాఠ్యాంశాలను కొంతమేరకు తగ్గించారు. విద్యార్థుల మీద పడుతున్న భారాన్ని దృష్టిలో ఉంచుకునే అప్పుడు మంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు తొలగించిన చరిత్ర పాఠాలు ఇవి. మొదటిది సామాజిక సంస్కరణోద్యమాల ద్వారా భారతీయుల వస్త్రధారణలో వచ్చిన మార్పుల గురించి చెప్పే పాఠం. రెండు, క్రికెట్ చరిత్ర. ఈ చరిత్ర కూడా కేవలం క్రీడ గురించి కాదు, రాజకీయాలు, కులం, ప్రాంతానికి సంబంధించి దాని ప్రభావం కూడా అందులో భాగం. తాజాగా చేసిన మార్పు కొవిడ్ తరువాత విద్యారంగంలో తీసుకున్న చర్యలలో భాగమే. దాని ప్రభావం నుంచి బయటపడిన విద్యార్థుల మీద భారం మోపరాదన్న ఉద్దేశంతోనే పాఠ్యప్రణాళికను కుదించారు. ఇదే పెద్ద రగడకు దారి తీసింది.

ఇప్పుడు తొలగించిన వాటిలో మొగలుల చరిత్రలోని కొన్ని భాగాలు, 2002 నాటి గుజరాత్ అల్లర్లు, కులాలకు, సామాజికోద్యమాలకు సంబంధించిన పాఠ్యాంశాలు ఉన్నాయి. నిజానికి బీజేపీకి ఆయువుపట్టు వంటి 1975 నాటి అత్యవసర పరిస్థితి ఘట్టాలను కూడా రాజనీతి శాస్త్రం నుంచి తొలగించారు. దీనిని గమనించాలి. ఇంకా నర్మదా బచావో ఆందోళన, దళిత పాంథర్స్ చరిత్ర, భారతీయ కిసాన్ యూనియన్ చరిత్రలను కూడా తొలగించారు.

ఏడో తరగతి పాఠ్య పుస్తకాలలో సుల్తానత్‌తో పాటు, మొగలు చరిత్రలో కొంత భాగం కూడా మినహాయించారు. బాబర్, హుమాయూన్, అక్బర్, జహంగీర్, షాజహాన్, ఔరంగజేబ్‌లు 'విజయాలు' చెప్పే రెండు పేజీలను కూడా తొలగించారు. ఎన్‌సీఇఆర్‌టీ కత్తిరింపుల సంగతి కొద్దిసేపు మరచిపోయినా మొగలులు, సుల్తానుల చరిత్రలో వివాదాస్పద అంశాలు ఒక వాస్తవం. వాటిని తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నం కూడా వాస్తవం. ముస్లిం పాలనా యుగానికి ఒక వర్గం చరిత్రకారులు చెబుతున్న భాష్యం అచారిత్రకమే. బెంగాల్‌ను మార్క్సిస్టులు పాలించిన సమయంలో ముస్లిం దండయాత్రలను మరుగు పరచాలనీ, ఆ విధంగా దేశంలో మత సామరస్యాన్ని కాపాడవచ్చునని అభిప్రాయం పడడం ఒక వాస్తవం. కానీ దేవాలయాల ఆనవాళ్లతో ఇప్పటికీ మన ముందే నిలబడి ఉన్న ఇతర మతాల వారి దురాక్రమణ చిహ్నాల మాటేమిటి? ఘజనీ, ఘోరీలు దేశసంపదను కొల్లగొట్టారు. మొగలాయి పాలన అసలు రూపాన్ని బయటపెట్టినవారు లేకపోలేదు. ఆ కాలంలో దేవాలయాలు, జాతీయతా భావాలు చిత్తయిపోయాయి.

భారతీయుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారు. స్వదేశీయుల మధ్య మిత్రభేదం కల్పించి, మత మార్పిళ్లు చేయించి, భరతమాత కడుపులో చిచ్చురగిలించారు. రాజ్యాలను కబళించారు. రాజకన్యలను అపహరించారు. ఆత్మగౌరవం కాపాడుకోవడానికి రాణి పద్మిని లాంటి మహిళలు ఆత్మాహుతికి పాల్పడ్డారు. అంభి అలెగ్జాండరును ఆహ్వానించి మాతృభూమికి, జయచంద్రుడు తురుష్కుడిని ఉసిగొలిపి పృథ్వీ రాజును చంపించి,

विद्यया ऽमृतमश्नुते

एन सी ई आर टी
NCERT

జాతి సంస్కృతికి, సంస్కారానికి తీరని అపకారం చేశారు. ఆ బాటలోనే మొగలాయిలూ నడిచి భారతజాతి చరిత్రను, నాగరికతకు అపచారం చేశారు.

దేశంలో బాబరుతో మొదలైన మొగలుల పాలన ఔరంగజేబుతో దేశంలో శతాబ్దాలు కొనసాగింది. ఆంగ్లేయ చరిత్రకారులు అలెగ్జాండరును, అక్బరును తమ పబ్బం గడుపుకోడానికి ఘనమైన చక్రవర్తులని పొగిడారు. నిజానికి, అలెగ్జాండరును మించిన రక్తపిపాసి, అక్బరును మించిన మతవాది చరిత్రలో కానరారు.

జలాలుద్దీన్ అక్బరు పాదుషా చదువు లేకపోయినా, తెలివిగా తోడర్‌మల్, బీర్బల్, రాజామాన్‌సింగ్ లాంటి ప్రతిభామూర్తులను చేరదీసి, రాజ్యం ఏలాడు. మతమౌఢ్యం గూడుకట్టినా, మత సామరస్యం అంటూ రాజపుత్రికలను వివాహ బంధంలో, రసపుత్రవీరులను మైత్రీబంధంలో, బందీ చేశాడు. ఆధిపత్యంతోపాటు పరపతి పెంచుకోడానికి చేపట్టిన చర్యలు తప్ప దేశాన్ని ఉద్ధరించాలని కాదు. ఒక సామంతుడిని చంపించి నూర్జహాన్‌ను చేపట్టాడు జహంగీర్. షాజహాన్ కన్నతండ్రిని జైలుపాలుచేసి, అన్నలను హతమార్చి గద్దెఎక్కాడు ఔరంగజేబు. టోపీలు తగిలించి, హిందువుల జుట్టు కత్తిరించి, పేదరికం నటించాడు. కాశీ, అయోధ్య, మథుర, తురుష్క దండయాత్రలకు సజీవ ప్రతీక. చరిత్ర పునరావృతం కాకుండా, ఉజ్వల భవిష్యత్తుకు దారిదీపమై కొత్త వెలుగు ప్రసాదించడానికి తగిన చర్యలు చేపట్టడం, దిద్దుబాటు చేయడం, సత్యాన్ని పరిశోధించడం కోసం మార్పులు చేర్పులు తప్పుకాదు, తప్పనిసరి.

ఇక్కడే ఒక వాస్తవం గుర్తు చేసుకోవాలి. 2012లో యూపీఏ ప్రభుత్వం కూడా ఇలాంటి మార్పులే చేసింది. ఆ మార్పులలో జవహర్‌లాల్ నెహ్రూ, బీఆర్ అంబేడ్కర్‌ల మీద వచ్చిన వ్యంగ్య చిత్రాలను తొలగింపు ఒకటి. దానిని ఆనాడు విద్యావేత్తలు నిరసించారు. ★




## తెలుసుకుందాం

# జగన్నాథస్వామి ఆలయం - ధర్పల్లి



ఈ ఆలయం నిజామాబాద్ జిల్లా ధర్పల్లి గ్రామంలో ఉంది. త్రేతాయుగంలో శ్రీకృష్ణుడు ఉత్తర భారతం నుంచి దక్షిణ భారత పర్యటనకు బయల్దేరి వెళ్లిన సమయంలో దారిమధ్యలో ఆగిన పల్లెనే దారిలోని పల్లెగా.. అది కాస్తా ధర్పల్లిగా ప్రసిద్ధిగాంచిందని ప్రతీతి. శ్రీకృష్ణుడు ఈ గ్రామాన్ని సందర్శించాడనడానికి నిదర్శనంగా చాలా కాలం కిందటనే ఇక్కడ గుడిని నిర్మించారు. ఇటీవల కాలంలో ఈ ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది.

## కథ | తెలివితక్కువ గ్రామాధికారి!



ఆ గ్రామాధికారి వట్టి మూఢుడు, తెలివితక్కువవాడు.

ఒకనాడు ఒక రైతు వచ్చి "అయ్యా, నా పొలంలో ఆంబోతు పడి మేస్తున్నది. దాన్ని ఎలాగయినా బయటికి తరమాలి" అన్నాడు.

"మనిషిని పంపి తరిమేయిస్తాను" అన్నాడు గ్రామాధికారి.

"ఆ మనిషి చేనంతా తొక్కేస్తాడేమో?" అన్నాడు రైతు.

"అయితే, వాణ్ణి చేను మధ్యకు మోసుకుపోవటానికి మరో ఇద్దర్ని ఏర్పాటు చేస్తాను" అన్నాడు గ్రామాధికారి.

ఊళ్లోవాళ్లు కొందరు కూడబలుక్కుని గ్రామాధికారి వద్దకు వచ్చి "అయ్యా, మన ఊరి బయట శివాలయాన్ని ఒక్క గజం వెనక్కి జరిపితే బాగుంటుంది" అన్నారు.

"మనుషులను పెట్టి తోయిద్దాం" అన్నాడు గ్రామాధికారి.

వెంటనే ఓ వందమంది మనుషులను పిలిచి "ఆలయాన్ని ఒక్క గజం వెనక్కి తొయ్యండి" అన్నాడు.

అధికారి మాటను కాదనలేకపోయిన కూలీలు తాను చెప్పినట్టే చేసేందుకు

## పద్యము

**నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు**
**తళుకు బెళుకు రాళ్లు తట్టడేలా?**
**చాటు పద్యమిలను చాలదా యొక్క**
**విశ్వదాభిరామ వినుర వేమ**

**భావం :** ఓ వేమనా! నిజమైన మంచి నీలమణి ఒక్కటైనా చాలును. అంతేగానీ ఊరికే మెరిసే గాజు రాళ్లు తట్టెడు ఉన్ననూ వ్యర్థమే. చాటు పద్యము ఒక్క దానిని విన్ననూ చాలును గదా! అనేక రసహీన పద్యములను విన్ననూ నిరుపయోగమే కదా! అని భావం.

## శ్లోకము

**'తస్మాత్ జాగ్రత జాగ్రత'**

**'సంపదః స్వప్న సంకాశః**
**యౌవనం కుసుమోపమం**
**విద్యుచ్ఛంచల మాయుష్యం**
**తస్మాత్ జాగ్రత జాగ్రత'**

**భావం :** సంపదలు కలల వంటివి, యౌవనం పుష్పం వంటిది (అల్ప కాలంలోనే వాడిపోతుంది). ఆయుష్షు మెరుపు తీగలాంటిది. అందుకే జాగ్రత్త వహించాలి. అంటే.. తాత్కాలికమైన వీటికన్నా జ్ఞానార్జన పట్ల దృష్టి సారించాలని మహనీయుల హితోక్తి.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| శ్రీలంక | కైరో |
| ఆస్ట్రేలియా | అంకారా |
| ఈజిప్ట్ | కొలంబో |
| పిలిప్పీన్స్ | కాన్‌బెర్రా |
| టర్కీ | మనీలా |


జవాబులు : 1.శ్రీలంక–కొలంబో 2.ఆస్ట్రేలియా–కాన్‌బెర్రా 3.ఈజిప్ట్–కైరో 4.పిలిప్పీన్స్–మనీలా 5.టర్కీ–అంకారా

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### భగవత్ ఝా ఆజాద్



ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడు. బిహార్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆజాద్ 28 నవంబర్ 1922న బిహార్ (ప్రస్తుతం జార్ఖండ్ రాష్ట్రం)లోని గోడ్డా జిల్లా మెహ్రామా సమీపంలోని కస్బా గ్రామంలో జన్మించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నప్పుడు 20 ఏళ్ల కళాశాల విద్యార్థి. ఆయన కాలికి బుల్లెట్ కూడా తగిలింది. ఇంకా అనేక ఉద్యమాల్లో పాల్గొని అరెస్ట్ అయ్యారు. 2011లో తుదిశ్వాస విడిచారు.



సిద్ధమయ్యారు.

ఆ పని తన సమక్షంలోనే జరగాలి గనక గ్రామాధికారి తన జరీ తలపాగా తీసి గుడి వెనక ఉంచి, ముందుకు వచ్చాడు.

మనుషులు కొంతసేపు తోసినాక ఏ మాత్రం జరిగిందో చూడటానికి గ్రామాధికారి గుడి వెనక్కి వెళ్లాడు.

ఆయన తలపాగా లేదు. దాన్ని ఎవరో కాజేశారు.

"ఇంక తొయ్యకండిరా! నా తలపాగా గుడి కింద ఉండిపోయింది. అనుకున్న దానికంటే ఓ అడుగు హెచ్చు తోశారు!" అన్నాడు గ్రామాధికారి.

అందరూ మనసులోనే నవ్వుకున్నారు. ★

## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన దేశం ఏది?
2. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
3. కెనడా దేశ ప్రధాని ఎవరు?

సమాధానాలు : 1. భారత్; 2. జూన్ 05; 3. జస్టిన్ ట్రూడో

## మెదడుకు మేత

కోస్తే తెగదు, కొడితే పగలదు. ఏమిటది?

జవాబు : నీడ


## మంచిమాట

నీ మీద వేసిన నింద నిజమైతే తప్పనిసరిగా దిద్దుకో. అబద్ధమైతే నవ్వేసి ఊరుకో.



# వారఫలాలు

01-07 మే 2023



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

విద్యార్థులు, నిరుద్యోగులు మరిన్ని అవకాశాలు సాధిస్తారు. సన్నిహితులు మరింత దగ్గరవుతారు. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతమౌతాయి. రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారులకు పెట్టుబడులు అందడమే కాకుండా తగినంత లాభాలు దక్కుతాయి. కళాకారులు, రాజకీయవేత్తలకు విజయాలు. 1,2 తేదీల్లో దూరప్రయాణాలు. శారీరక రుగ్మతలు. ఖర్చులు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. తండ్రి తరఫు వారితో వివాదాలు తీరతాయి. విద్యార్థులు మరిన్ని అవకాశాలు సాధిస్తారు. తరచూ ప్రయాణాలు ఉండవచ్చు. రావలసిన బాకీలు అందుతాయి. రుణాలు తీరతాయి. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు. రాజకీయ, పారిశ్రామికవేత్తలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. రచయితలు, కళాకారులు విశేష పేరుప్రతిష్ఠలు. 2,3 తేదీల్లో అనుకోని ఖర్చులు, స్నేహితులతో విభేదాలు. పంచాక్షరి పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

యత్నకార్యసిద్ధి. బంధువులనుంచి శుభవార్తలు అందుతాయి. విద్యార్థులకు విజయాలు వరిస్తాయి. బంధువులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. ఆత్మీయుల ఆదరణ పొందుతారు. రావలసిన సొమ్ము అందుతాయి. వ్యాపారాల విస్తరణలో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు. ఉద్యోగులు విధుల్లో ఉత్సాహంగా సాగుతారు. రచయితలు, పరిశోధకులకు మరింత గుర్తింపు లభిస్తుంది. 3,4 తేదీల్లో వృథా ఖర్చులు.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ముఖ్య కార్యక్రమాలు నెమ్మదిగా సాగుతాయి. ఆకస్మికప్రయాణాలు. విద్యార్థుల యత్నాలు నిరుత్సాహపరుస్తాయి. తీర్థయాత్రలు చేస్తారు. కుటుంబంలో ఒత్తిడులు పెరుగుతాయి. అవసరాలు పెరిగి కొత్తగా రుణాలు చేయాల్సివస్తుంది. వ్యాపారులకు కొద్దిపాటి లాభాలు. పారిశ్రామికవేత్తలకు అనుకోని విదేశీయానం. కళాకారులు, రచయితలకు కొంత నిరాశాజనకమే. 3,4తేదీలలో శుభకార్యాలకు హాజరు. ఆస్తి లాభం. నృసింహస్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ముఖ్య కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి కాగలవు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. శుభకార్యాలలో పాలుపంచుకుంటారు. దూరపు బంధువులతో ఉత్సాహంగా గడుపుతారు. ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. ఉద్యోగులకు విధుల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రచయితలు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 5,6 తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

కార్యక్రమాలు సాఫీగా కాగలవు. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. సన్నిహితుల నుంచి ఒక ముఖ్య సమాచారం అందుతుంది. ఆస్తి విషయాలలో బంధువులతో వివాదాల పరిష్కారం. దేవాలయాలు సందర్శిస్తారు. చిరకాల ప్రత్యర్థులు స్నేహితులుగా మారి సహకరిస్తారు. రావలసిన సొమ్ము అందుతుంది. ఉద్యోగులు విధినిర్వహణలో గుర్తింపు. 1,2 తేదీలలో శారీరకరుగ్మతలు. గణేశాష్టకం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కార్యక్రమాలలో అవరోధాలు తొలగుతాయి. సన్నిహితులు, స్నేహితులతో వివాదాల పరిష్కారమవుతాయి. ఆస్తి వివాదాల నుంచి గట్టెక్కుతారు. సమాజ సేవా కార్య క్రమాలలో పాల్గొంటారు. విద్యార్థులు సత్తా చాటుకుని ముందుకు సాగుతారు. ఆర్థికంగా బలం. ఉద్యోగులకు పనిభారం తగ్గడమే కాకుండా పదోన్నతి అవకాశాలు లభిస్తాయి. 6,7తేదీల్లో అనుకోని ప్రయాణాలు. శివాష్టకం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఆశ్చర్యం కలిగించే సంఘటనలు ఎదురవుతాయి. కష్టానికి తగిన ఫలితం కనిపిస్తుంది. మీ ఆశయాల సాధనలో బంధువులు సహకారం. భూములు, భవనాలు కొంటారు. దేవాలయాల సందర్శనం. ఉద్యోగులకు విధుల్లో ప్రతి బంధకాలు తొలగుతాయి. పైస్థాయినుంచి ప్రశంసలు. వ్యాపారులు లాభాల బాటలో పయనిస్తారు. 5,6 తేదీలలో దూర ప్రయాణాలు. ఆదిత్యహృదయం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. ఒక ఆహ్వానం సంతోషం కలిగిస్తుంది. ఆకస్మిక ధనలాభాలు కలిగే సూచనలు. వ్యాపారులు కొత్త పెట్టుబడులతో ఉత్సాహంగా గడుపుతారు. రచయితలు, పరిశోధకులకు అవకాశాలు దగ్గరకు వస్తాయి. 1,2 తేదీల్లో వృథా ఖర్చులు. లక్ష్మీగణపతి స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఇంతకాలం పడిన కష్టం ఫలించే సమయం. శ్రేయోభిలాషులు మీపట్ల మరింత ప్రేమాభిమానాలు చూపుతారు. ప్రత్యర్థులు సైతం స్నేహితులుగా మారతారు. కొత్త కాంట్రాక్టులు పొందుతారు. పాత బాకీలు వసూలు. ఖర్చులుపెరిగినా తట్టుకుని ముందుకు సాగుతారు. రచయితలు, క్రీడాకారులు సత్తా చాటుకుని పేరుప్రతిష్ఠలు పొందుతారు. 2,3 తేదీల్లో దూరప్రయాణాలు. శ్రీరామరక్షా స్తోత్రం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ముఖ్య కార్యక్రమాలలో విజయం. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. దీర్ఘకాలిక రుణబాధలు తొలగుతాయి. వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టేందుకు తగిన సమయం. ఉద్యోగులకు ఊహించని రీతిలో పదోన్నతులు లభిస్తాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. 4,5 తేదీల్లో కుటుంబంలో చికాకులు. శ్రీకృష్ణస్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఊహించని వ్యక్తులతో పరిచయాలు. సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. గతంలో నిలిచిపోయిన కార్యక్రమాలు సైతం పూర్తి చేస్తారు. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులకు అనుకున్న లాభాలు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. పరిశోధకులు, క్రీడాకారులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. 6,7 తేదీల్లో మానసిక ఆందోళన. కుటుంబసభ్యులతో తగాదాలు. ఆంజనేయ దండకం పఠించండి. ★

# పదరసం-413

## ఆధారాలు

### అడ్డం

1. అడ్డు, ఆటంకం (4)
4. కవికుల గురువుగా ప్రసిద్ధుడు (4)
8. అగ్నిపర్వతం చిమ్మేది (2)
9. గుడి ముందు ఉండేది దీనికీ ప్రదక్షిణం చేస్తారు (4)
11. సమావేశం (2)
13. ధనము (2)
14. చీకటి (3)
17. అటుగా పురోగతి, అభివృద్ధి (3)
18. పనికత్తె, బానిస స్త్రీ (2)
19..... మాతరం! (2)
22. ఇది లేనిదే పొగ రాదంటారు (2)
23. మంగళసూత్రం (2)
24. ముందు అతిగా వున్న స్త్రీ (3)
26. కొండ (2)
29. మేలుకోరువాడు, మంచిని చెప్పువాడు (4)
30. చిత్రాన్నము (4)

### నిలువు

2. వమనము (2)
3. మొల్ల, ముద్దుపళనిల వలె ఓ కవయిత్రి (4)
5. తిరగబడిన ఒక భాష అడుగు నుండే ఇంకు పెన్ను రాతకు అవసరం (2)
6. ఈజీ (4)
7. హిరణ్యకశిపుని భార్య (4)
10. వేశ్య (5)
12. లేడి, జింక (4)
15. హద్దు (2)
16. మెడ (2)
20. గుడి (4)
21. అమ్మమ్మయే! (4)
25. ప్రణయము (3)
27. సారము, నిగ్గు (2)
28. ఓహో! వలె ఓ ఆశ్చర్య ప్రశంసా పదము! (2)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | 2 | | 3 | ✠ | 4 | 5 | | 6 |
| 7 | ✠ | | ✠ | | ✠ | ✠ | | ✠ | |
| 8 | | ✠ | 9 | | | 10 | ✠ | 11 | |
| | ✠ | 12 | ✠ | | ✠ | 13 | | ✠ | ము |
| 14 | 15 | | ✠ | ✠ | ✠ | | ✠ | 16 | ✠ |
| ✠ | 17 | | | ✠ | 18 | | ✠ | 19 | 20 |
| 21 | ✠ | | ✠ | ✠ | ✠ | 22 | | ✠ | |
| 23 | | ✠ | 24 | | 25 | ✠ | ✠ | 26 | |
| | ✠ | 27 | ✠ | ✠ | | ✠ | 28 | ✠ | |
| 29 | | | | ✠ | 30 | | | | ✠ |

**పదరసం - 413**

పేరు : ..................................................................................

చిరునామా:..................................................................................

..................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 మే 23 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 409 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 సీ | 2 తా | దే | 3 వి | ✠ | 4 రా | 5 మా | ల | 6 యం |
| 7 వ | ✠ | ర | ✠ | య | ✠ | ✠ | ల | ✠ | త్రి |
| 8 న | త్త | ✠ | 9 అ | త్త | గా | 10 రు | ✠ | 11 ఆ | శ |
| వా | ✠ | 12 ఆ | ✠ | లం | ✠ | 13 చి | క్కు | ✠ | క్తి |
| 14 పం | 15 దే | శం | ✠ | ✠ | ✠ | క | ✠ | 16 ఈ | ✠ |
| ✠ | 17 హం | స | లు | 18 ✠ | మ | ర | ✠ | 19 నె | 20 ల |
| 21 క | ✠ | స | ✠ | ✠ | ✠ | 22 ము | ని | ✠ | క్షు |
| 23 ను | డి | ✠ | 24 త | ల | 25 పా | గ | ✠ | 26 రే | ఖ |
| గ | ✠ | 27 గం | ✠ | ✠ | య | ✠ | 28 క | ✠ | డు |
| 29 వ | డ | ప | ప్పు | ✠ | 30 పం | ఘ | టి | తం | ✠ |

**విజేతలు:** ఆర్.అంజనీదేవి, డా. బి.ధన్వంతరి, తిప్పావఝుల సుబ్రహ్మణ్యం, వి.అరుంధతి, పులికంటి రాజేశ్వరరావు, నాగుల రాజేందర్‌గౌడ్, ఎన్.రాజ్యలక్ష్మి, జి.వి.మురళీమోహన్, కె.సాయి కిరణ్, డా. గన్నోజుశ్రీనివాసచారి, బి.జయప్రద, రాధకిషన్, యం.అనిత, మత్స్యరాజ విజయలక్ష్మి, జి.వి.వసుధ, గాజుల పావని, డా. ప్రణతి, జి.వెంకటేశ్వరమ్మ, జి.యశోదా ప్రీతి, కె.సత్యనారాయణ, కె.వి.ఎస్.ఎన్. గణేశ్‌కుమార్, తిప్పావఝుల జ్యోతి, కె.సుమలత, కె.వి.ఎస్.ఎన్.మూర్తి,కొండుపర్తి కాంతామణి, ఏ.ఆర్.ఏమ్.ప్రసాద్, సిహెచ్.జ్యోతి.

**ఈ వారం విజేత :**

**శ్రీపాదచేతన, మలకపేట, హైదరాబాద్**

ప్రముఖ నటుడు చిరంజీవి మేనల్లుడు సాయిధరమ్ తేజ్ రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. కనిపించని గాయాలతో చావు అంచుల వరకూ వెళ్లి బయటపడ్డాడు. హాస్పిటల్ నుంచి బయటకు వచ్చిన కొద్ది రోజులకే అతను నటించిన 'రిప్లబిక్' మూవీ 2021 అక్టోబర్ 1న విడుదలైంది. ప్రమాదం నుంచి అప్పుడప్పుడే కోలుకుం టుండటంతో సినిమా ప్రమోషన్స్‌కు కాస్త దూరంగా ఉన్నాడు. ప్రజాప్రతినిధుల రాజకీయాలు, ప్రజాసేవకుల పోరాట వైఖరి నేపథ్యంలో వచ్చిన 'రిపబ్లిక్' గౌరవప్రదమైన విజయాన్ని అందు కుంది. అయితే, ప్రమాదం నుంచి పూర్తి స్థాయిలో కోలుకున్న తర్వాత సాయిధరమ్ తేజ్ నటించిన చిత్రం 'విరూపాక్ష'. సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మించిన ఈ మూవీకి ప్రముఖ దర్శకుడు సుకుమార్ కథను అందించడంతో పాటు చిత్ర నిర్మాణంలోనూ భాగస్వామిగా ఉన్నాడు. సుకుమార్ శిష్యుడు కార్తీక్ దండు ఈ మూవీతో దర్శకుడిగా పరిచయమయ్యాడు.



# భయపెట్టడమే ధ్యేయంగా

## విరూపాక్ష

కథగా చెప్పుకోవాలంటే... ఇదో హరర్, సస్పెన్స్, థ్రిల్లర్ మూవీ. నలభై సంవత్సరాల క్రితం నాటి కథ. రుద్రవనం అనే గ్రామంలో చేతబడి చేస్తున్నాడనే అనుమానంతో వెంకటాచలంను, అతని భార్యను గ్రామస్థులు సజీవ దహనం చేస్తారు. వారి కొడుకు భైరవను ఊరి నుండి పంపేస్తారు. చనిపోయే ముందు వెంకటాచలం భార్య 'పుష్కర కాలం తర్వాత ఈ గ్రామం శ్మశానంగా మారుతుంది'ని శపిస్తుంది. అక్కడ నుండి కథ పన్నెండేళ్ల ముందుకు జరుగు తుంది. తమకు రుద్రవనంలో ఉన్న స్థలాన్ని పాఠశాల భవనం కోసం విరాళంగా ఇవ్వడానికి చాలా యేళ్ల తర్వాత సూర్య (సాయిధరమ్ తేజ్) గ్రామానికి వస్తాడు. ఊరి సర్పంచ్ కూతురు నందిని (సంయుక్త మీనన్)ని తొలిచూపులోనే ఇష్టపడతాడు. సూర్య రాక తర్వాత ఊరిలోని ఒక్కొక్కరు చనిపోతుంటారు. వెంకటాచలం భార్య శాపమే దీనికి కారణమని కొందరు సందేహం వ్యక్తం చేస్తే... వారి కుమారుడైన భైరవ ఏదైనా తాంత్రిక విద్యలతో ఊరిని వల్లకాడుగా మారుస్తున్నాడేమోనని ఇంకొందరు సందేహిస్తారు. దాంతో భైరవను వెతికి పట్టుకునే పనిలో పడతాడు సూర్య. మరి సూర్య ప్రయత్నం ఫలించిందా? భైరవ దొరికాడా? భైరవ వెనుక ఉండి ఈ తతంగం మొత్తాన్ని నడిపింది ఎవరు? అనేది మిగతా కథ.

నాలుగు దశాబ్దాల క్రితం తెలంగాణలోని పల్లెటూళ్లలో మంత్రగాళ్లు అనే నెపంతో సజీవ దహనాలకు పాల్పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పుడూ అడపాదడపా ఇలాంటివి జరుగుతున్నాయి. తమ ప్రాణం మీదకు వస్తుందను కున్నప్పుడు జనాలు ఎంతటి దారుణాలకు ఒడిగడతారో ఇందులో దర్శకుడు చూపించాడు. ప్రతినాయకుడు ఎవరు? అనే విషయంలో సుకుమార్ స్క్రీన్ ప్లే ప్రేక్షకులను కట్టి పడేసింది. క్లయిమాక్స్ వరకూ ఆ సస్పెన్స్‌ను మెయిన్‌టైన్ చేసి, ప్రేక్షకులను రకరకాల భ్రమలకు గురిచేసి, చివరకు ఓ షాకింగ్ ఎలిమెంట్‌లా విలన్‌ను తెర మీద ప్రజెంట్ చేశారు. ఇదే ఈ సినిమాకు ఆయువుపట్టు. ఆ మధ్య కాలంలో హరర్ మూవీస్ కంటే... హరర్ కామెడీ చిత్రాలే ఎక్కువగా వచ్చాయి. దాంతో ప్రేక్షకులు మొనాటనీ ఫీల్ అయ్యారు. దాన్ని బ్రేక్ చేస్తూ ప్రేక్షకులను భయపెట్టేలా ఆ మధ్య వచ్చిన సినిమా 'మసూద'! ఆ తర్వాత అదే జానర్‌లో వచ్చిన మరో సినిమా 'విరూపాక్ష'.

ప్రథమార్థం సాదాసీదాగా సాగి పోయినా... ఇంటర్వెల్ సీన్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. ఇక ద్వితీయార్థం అంతా భైరవను వెతికి పట్టుకోవడంతోనే సరిపోయింది. ప్రీ క్లయిమాక్స్ కాస్తంత సాగదీసి నట్టుగా ఉంది. మొత్తం మీద సినిమా నిడివి కొద్దిగా ఎక్కువే. దాన్ని ట్రిమ్ చేసి ఉంటే బాగుండేది. ఇదో రొటీన్ రివేంజ్ డ్రామానే అయినా, ఎంచుకున్న నేపథ్యం, దాన్ని తెరకెక్కించిన విధానం బాగుండ టంతో ప్రేక్షకులు ఎక్కడా బోర్ అనేది ఫీల్ కాదు. అయితే... క్యారెక్టరైజేషన్‌లో చాలానే లూప్ హోల్స్ ఉన్నాయి. కథను ఊహించని మలుపులు తిప్పడంపై దృష్టి పెట్టిన దర్శకుడు చాలా సందర్భాలలో మినిమం లాజిక్స్‌ను కూడా మిస్ చేశాడు. ఇలాంటి హరర్, థ్రిల్లర్స్‌లో లాజిక్‌ల జోలికి వెళ్లడం సబబు కాదు కాబట్టి వదిలేయాల్సిందే!

సాయిధరమ్ తేజ్‌కు ఈ సినిమా అగ్నిపరీక్ష లాంటిది. ఎందుకంటే మానసికంగా, శారీర కంగానూ అతను ఈ పాత్రకోసం కష్టపడాల్సి వచ్చింది. దాన్ని సమర్థవంతంగా చేశారు. ఒకటి రెండు సన్నివేశాలలో మాత్రం కాస్తంత ఇబ్బంది పడినట్టు తెలిసిపోతోంది. మలయాళ నటి సంయుక్తా మీనన్ తెలుగులో అంగీకరించిన మొదటి సినిమా నిజానికి ఇదే! అయితే దీని తర్వాత మొదలైన 'భీమ్లా నాయక్, బింబిసారా, సార్' చిత్రాలు ముందే విడుదలైపోయాయి. ఆ సినిమాలతో ఏర్పడిన ఇమేజ్‌కు పూర్తి భిన్నమైన పాత్రను ఇందులో సంయుక్త సమర్థవంతంగా పోషించింది. ఇతర ప్రధాన పాత్రలను రాజీవ్ కనకాల, సునీల్, అభినవ్ గోమతం, సాయిచంద్, బ్రహ్మాజీ, అజయ్, కమల్ కామరాజు, సాయి కామాక్షి, శ్యామల, సోనియా సింగ్, రవికృష్ణ తదితరులు పోషించారు.

సాంకేతిక నిపుణులలో ప్రధానంగా చెప్పుకో వాల్సింది శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీ, అజనీశ్ లోకనాథ్ సంగీతం. పాటలకు ఇందులో పెద్దంత స్కోప్ లేదు. మొదట్లో వచ్చే మెలొడీ మాత్రం బాగుంది. అయితే నేపథ్య సంగీతంతో అజనీశ్ మూవీని నిలబెట్టాడు. అలానే ప్రొడక్షన్ వాల్యూస్ కూడా బాగున్నాయి. బీవీయస్ఎన్ ప్రసాద్ ఎక్కడా ఆ విషయంలో రాజీ పడలేదు. అదే ఈ సినిమాను ఇవాళ ప్రేక్షకులు ఆదరించేలా చేస్తోంది. నిజానికి దీన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని తొలుత భావించినా, ఆ తర్వాత ఆ ఆలోచన విరమించుకున్నారు. ఇప్పుడీ సినిమాకు మంచి ఆదరణ లభిస్తుండటంతో ఇతర భాషల్లోనూ దీనికి తగిన ప్రాధాన్యం లభిస్తుంది. సాయి ధరమ్ తేజ్‌కు యాక్సిడెంట్ తర్వాత చేసిన ఈ మూవీ మంచి విజయాన్ని అందించిందనే చెప్పాలి. దర్శకుడు కార్తీక్ దండుకు ఇది మొదటి సినిమా కాదు.. రెండోది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 28

